ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

5-2-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 5 పేజీలు: 8+16 వెల: 6.50



ఉమ్మడి పౌరస్మృతి అమలుకు ఉత్తరాఖండ్ చొరవ 5లో

నిజాం షుగర్స్‌పై నివేదిక ఇవ్వండి: సిఎం రేవంత్ 6లో




## దేశ చరిత్ర, సంస్కృతిని విస్మరించిన కాంగ్రెస్

### నిశిత విమర్శలు చేసిన ప్రధాని మోడీ

**గువాహటి,ఫిబ్రవరి 4:** రాజకీయ ప్రయోజనాలకోసం భారత దేశ చరిత్రను గత పాలకులు నిర్లక్ష్యంచేసారని, స్వాతంత్ర్యానంతరం అధికారంలో ఉన్న వారుప్రార్థనా స్థలాల ప్రాముఖ్యతనుఅర్థంచేసుకోలేకపోయారని తమ సంస్కృతిని గతాన్ని చూసి సిగ్గుతో తలదించుకునే ధోరణి నెలకొల్పారని అన్నారు. ఆదివారం గువాహటిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మోడీ అనంతరం జరిగినసభలో మాట్లాడుతూ రాజకీయ సొంతప్రయోజనాలకోసం తమ స్వంత సంస్కృతి, చరిత్రగురించి సిగ్గుపడే ధోరణినిప్రారంభించారని,ఏ దేశం కూడా దాని చరిత్రను నిర్లక్ష్యం చేయడంద్వారా అభివృద్ధికి నోచుకోదని ప్రధాని అన్నారు. గత పదేళ్లలోపరిస్థితి మారిపోయిందని, బిజెపి డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి వారసత్వ పరిరక్షణకు కృషిచేస్తున్నదని అన్నారు. అయోధ్య రామమందిరప్రారంభోత్సవానికి సోనియా, రాహుల్, ఆధిర్‌రంజన్‌చౌదరి, రాహుల్ గాంధీలు వెళ్లకపోవడం అది ఒక మతపరమైన కార్యక్రమంగా అభివర్ణించిన తీరుపై మోడీ పరోక్ష విమర్శలుచేసారు. గత జ్ఞాపకాలను తుడిచేసిన ఈ దేశం కూడా పురోగతి సాధించలేదని, అవి కేవలం పర్యాటకప్రదేశాలు మాత్రమే కాదని, వేల ఏళ్లనాటి భారత నాగరికతకు చిహ్నాలని సంక్షోభాలను ఎదుర్కొని దేశం స్థిరంగా ఎలా నిలబడిందో చెప్పే గుర్తులని అన్నారు. గతపదేళ్లలో ఈ పరిస్థితిలో ఎంతో మార్పువచ్చిందన్నారు. ఆదివారం అస్సాం రాష్ట్రంలో 11,599 కోట్ల విలువైన అభివృద్ధిపనులు, ప్రాజెక్టులకుప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల్లో మోడీ పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణంతో అసోం, ఈశాన్యరాష్ట్రాలకు మిగిలినప్రపంచంతో మెరుగైన అనుసంధానం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టులు పర్యాటక రంగంలో ఉద్యోగావకాశాలను పెంచుతాయని వెల్లడించారు. మా కామఖ్య యాక్సెస్‌కారిడార్ పూరనతయితే ఈశాన్యప్రాంత టూరిజానికి ముఖద్వారంగా మారుతుందనిప్రధాని అన్నారు.

# 'తెలంగాణ తల్లి' రూపంలో మార్పు!

## విగ్రహంలో మార్పులు చేయాలని కేబినెట్ నిర్ణయం

### 8 నుంచే అసెంబ్లీ సమావేశాలు

### 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ. 500 కే గ్యాస్ పథకాలకు ఆమోదం

### వాహనాల రిజిస్ట్రేషన్‌లో టిఎస్ ఇక టిజిగా మార్పు

### రాష్ట్ర అధికారిక గీతంగా 'జయ జయహే తెలంగాణ'

**కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి**



సచివాలయంలో ఆదివారం మీడియాతో మాట్లాడుతున్న సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి4:** ఈనెల 8 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరపాలని రాష్ట్ర కేబినెట్ తీర్మానం చేసింది. సచివాలయంలో ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సమావేశం అనంతరం కేబినెట్ తీర్మానాలను సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అసెంబ్లీ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు మీడియాకు వివరించారు. అసెంబ్లీ సమావేశాల్లో మొదటి రోజు గవర్నర్ ప్రసంగం ఉంటుందని, గవర్నర్ ప్రసంగాన్ని కేబినెట్ ఆమోదించినట్లు తెలిపారు. అభయ హస్తం ఆరు గ్యారెంటీల్లో అమల్లో భాగంగా ప్రభుత్వం వచ్చిన 36 గంటల్లో రెండు పథకాలు అమలు చేశామని, 14 కోట్ల 25లక్షల మంది జీరో టిక్కెట్‌తో మహిళలుబస్సుల్లో ప్రయాణించారన్నారు. తమ ప్రభుత్వ హామీలపై అవాకులు,చెవాకులు

>>2

## మేడిగడ్డను తవ్వేకొద్దీ తప్పుల కుప్పలు

### కాంట్రాక్టర్ లబ్ధికోసం రూ. 1350 కోట్ల వ్యయం పెంపు

### ఏకపక్షంగా వ్యయాలు పెంచిన 43 మంది అధికారుల గుర్తింపు

### విజిలెన్స్ పరిశీలనకు ఇవ్వని క్వాలిటీ కంట్రోల్ తనిఖీ, థర్డ్‌పార్టీ తనిఖీ రికార్డులు

### నీటిపారుదల, కాంట్రాక్టు ఇంజినీర్లు ఉమ్మడి తనిఖీలు చేయకుండానే బిల్లులు



**హైదరాబాద్, ఫిబ్రవరి4,ప్రభాతవార్త:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అక్రమాలను విజిలెన్స్ అధికారులు తవ్వినకొద్దీ జనం ఆశ్చర్యపోయే సంఘటనలు అనేకం వెలుగులోకి వస్తున్నాయి. మేడిగడ్డ బ్యారేజి నిర్మాణం పనులు పూర్తి అయిన తరువాత కూడా వ్యయాలను పెంచి అత్యధిక వందల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్‌కు పప్పుబెల్లాలా పంచినట్లు విజిలెన్స్ అధికారుల పరిశీలనలో వెల్లడవుతోంది. మేడిగడ్డ అంచనా వ్యయాలను ఇబ్బడి ముబ్బడిగా పెంచి ప్రభుత్వ ఖాజనాకు కన్నం వేసిన 43 అధికారులను

>>2



ఆదివారం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో జార్ఖండ్ వెళ్తున్న ఎమ్మెల్యేలు

## క్యాంపు రాజకీయాలకు వేదిక హైదరాబాద్!

### జార్ఖండ్ ఎమ్మెల్యేలు వెళ్లారు.. బీహార్ నుంచి వచ్చారు..

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి4:** క్యాంప్ రాజకీయాలకు హైదరాబాద్ అడ్డగా మారింది. జార్కండ్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభానికి సోమవారంతో తెరపడనుంది. గత శుక్రవారం సిఎంగా ప్రమాణం చేసిన చంపాయి సోరెన్ విశ్వాస పరీక్షను ఎదుర్కోబోతున్నారు. మూడు రోజుల పాటు హైదరాబాద్‌లోని ఓ రిసార్టులో ఉన్న జెఎంఎం సారథ్యంలోని అధికార కూటమికి చెందిన 40 మంది ఎమ్మెల్యేలు ఆదివారం మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో రాంచికి బయలుదేరారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు విమానాశ్రయానికి వెళ్లి వీడ్కోలు పలికారు. వీరిని ప్రత్యేక హోటల్‌కు తరలించి సోమవారం జార్కండ్ అసెంబ్లీలో జరిగే బలపరీక్షకు హాజరై చంపాయి సోరెన్‌కు మద్దతు ప్రకటించనున్నారు. జార్కండ్ ఎమ్మెల్యేలు ఇలా హైదరాబాద్ నుంచి జార్కండ్ బయలుదేరి వెళ్లగానే బీహార్ నుంచి ఎమెల్యేలు ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు విచ్చేశారు. దీంతో జార్కండ్ అవుట్, బిహార్ ఇన్‌గా మారింది. ఈనెల 12న బిహార్‌లో ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ బలనిరూపణ చేసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆయన కూడా క్యాంప్ రాజకీయాలు చేయక తప్పలేదు. ఆయన మద్దతు పలికే ఎమ్మెల్యేంతా హైదరాబాద్‌కు వచ్చేసి ఒక హోటల్‌లో బస చేశారు.


10 మంది ఐఎఎస్‌ల బదలీ 7లో


## జలదోపిడి కనపడదా?

### ఉమ్మడి రాష్ట్రంలో కంటే కెసిఆర్ హయాంలోనే ఎక్కువ నష్టం

### కృష్ణానది నుంచి రోజుకు 13 టిఎంసిల నీటి దోపిడి

### కెసిఆర్‌తో జగన్ చీకటి ఒప్పందం

### కేబినెట్ సమావేశం అనంతరం మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4,ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత అరువై ఏళ్ళ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలన కంటే అత్యధిక నష్టం గత పదేళ్ళలోబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం బిఆర్‌అంబెద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ మంత్రివర్గ సహచరులైన నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండ సురేఖతో కలిసి విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ఎస్ హాయంలో జరిగిన నీటిపారుదల శాఖ లోపాలను ముఖ్యమంత్రి ఒక్కొక్కటి ఆధారాలతో సహా వివరించారు. 2004లో టిఆర్ఎస్ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పోతిరెడ్డిపాడు నుంచి రోజుకు 4టిఎంసిల కృష్ణానీటిని తరలించుకుపోతే, కెసిఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి అయిన తరువాత వైఎస్ జగన్ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా రోజుకు 8 టిఎంసిల నీటిని తరలించుకుపోతున్నారని అన్నారు. ఇది కాకుండా చంద్రబాబు 2015 లో ముచ్చుమర్రి వద్ద నుంచి నీటిని తరలిస్తుంటే కెసిఆర్ మౌనంగా ఉన్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.మచ్చుమర్రినుంచి 800 అడగుల వద్ద కూడా నీటిని తరలించే ఏర్పాటు చంద్రబాబు చేసుకున్నా పదవులకు కమీషన్లకు లొంగి జలదోపిడికి కెసిఆర్ సహకరించడాని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్‌పై వేయాలని చూస్తున్నారని సిఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కృష్ణాగోదావరి మీద ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి స్వాధీనం చేయాలని రాష్ట్ర విభజన చట్టంలోనే ఉందని గుర్తుచేశారు. రెండు నదులపై నిర్మించే కొత్త ప్రాజెక్టుల నిర్వహణ కోసం విధివిధానాలు విభజన చట్టంలోనే ఉన్నాయని తెలిపారు.యుపిఎ ప్రభుత్వం ఆనాటి విభజన చట్టం తనను అడిగే రూపొందించిందని విభజన చట్టం కథ, కథనంలో ప్రతీది తాను రాసిన అంశం అనికెసిఆర్ గతంలో చెప్పేవారని అంటే విభజన చట్టంలో ఈ అంశంపెట్టిన మీరు బాధ్యులు కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర విభజన జరిగినప్పుడు మీకు తెలియకుండా ఈ అంశం అందులో చేర్చితే లోక్‌సభలో మీరు రాజ్యసభలో మీ నాయకుడు కేశవరావు ఎందుకు అభ్యంతరం తెలుపలేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణకు రావాల్సిన నీటివాటపై స్పష్టత వచ్చేవరకు తమ ప్రాజెక్టులు అప్పగించేది లేదని కెంద్రప్రభుత్వంకు కృష్ణానది నిర్వహణ బోర్డుకు తేల్చిచెప్పామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ పరిధిలో ఉన్న ప్రాజెక్టులనే కాదు కృష్ణా నది పుట్టిన మహారాష్ట్రానుంచి కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులన్నీ కేంద్రం తన పరిధిలోకి

>>2



ఆదివారం మీడియాతో సిఎం రేవంత్. చిత్రంలో మంత్రి ఉత్తమ్

## తేల్చుకుందాం.. రా!

### ప్రాజెక్టులపై 48 గంటలైనా చర్చిద్దాం

### రెండు రోజులు కొనసాగిద్దాం

### బట్టలుపట్టుకొని సభకు రావొచ్చు

**మాజీ సిఎం కెసిఆర్‌కు సవాల్ విసిరిన సిఎం రేవంత్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి4:** తెలుగు రాష్ట్రాల్లో నీటి పంపకాలపై వివాదం గత కొన్నేళ్లుగా నడుస్తోంది. గత కొన్ని రోజుల క్రితం కృష్ణా బోర్డు అధికారులతో ప్రభుత్వ ప్రతినిధులు సమావేశం అయ్యారు. అయితే నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ విమర్శలు చేస్తుండటంతో సిఎం రేవంత్‌రెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు.ఈ సంర్భంగా బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఆదివారం తెలంగాణ

>>7

## మళ్లీ బిజెపి గెలిస్తే విపత్తే..

### 16న జాతీయ సమ్మెకు పూర్తి మద్దతు

### సీట్లపై ఇండియా కూటమితో చర్చిస్తున్నాం


### సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా



ఆదివారం హైదరాబాద్‌లో మీడియాతో సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా. చిత్రంలో నారాయణ తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి బీజేపీ గెలుపొందితే దేశానికి పెద్ద విపత్తేనని.. ఈ విపత్తు నుంచి దేశాన్ని కాపాడుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) జాతీయ కార్యదర్శి డి రాజా అన్నారు. సీపీఐ దేశంలో కొన్ని ఎంపీ స్థానాలకు పోటీ చేయడానికి ఇండియా కూటమితో చర్చలు జరుపుతుందన్నారు.కేంద్ర కార్మిక, కిసాన్ సంఘాలు సంయుక్తమోర్చా అధ్వర్యంలో ఈ నెల 16న చేపట్టనున్న సమ్మెకు తమ సంపూర్ణ మద్ధతు ఉంటుందని రాజా స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో మూడు రోజులపాటు జరిగిన సీపీఐ జాతీయ సమితి సమావేశాలు ముగిసిన అనంతరం జాతీయ కార్యదర్శులు డాక్టర్ కె నారాయణ, సయ్యద్ అజీజ్ పాష, లోక్‌సభపక్ష నేత బినయ్ విశ్వం, తెలంగణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో కలిసి డి రాజా ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికలు అత్యంత కీలకమని, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు సాధ్యమైనంత త్వరగా సీట్ల సర్దుబాటు ప్రక్రియను

>>2



ఆదివారం హైదరాబాద్‌లో పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు రూ.25 లక్షల చెక్కును అందజేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో వెంకయ్య, చిరంజీవి తదితరులు

## 'పద్మశ్రీ' విజేతలకు నజరానా 25 లక్షలు

### నెలకు రూ. 25 వేలు పెన్షన్: సిఎం రేవంత్

### 'పద్మవిభూషణు'లు వెంకయ్యనాయుడు, చిరంజీవి సహా విజేతలకు ఘన సత్కారం

### బూతులు మాట్లాడే వారికి పోలింగ్ బూత్‌లోనే సమాధానం చెప్పాలి: వెంకయ్య

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి4 ప్రభాతవార్త:** చప్పట్లు, దుప్పట్లతోనే కాదు... పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు 25లక్షల నగదు బహుమతిని అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్రం తాజాగా ప్రకటించిన పద్మశ్రీ అవార్డు గ్రహీతలు తెలుగు వారికి 25లక్షల నగదుతో పాటు నెలకు 25వేల పెన్షన్ సైతం అందిస్తామని ప్రకటించారు. పద్మవిభూషన్, పద్మశ్రీ ఆవార్డులు అందుకున్న తెలుగు వారిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆదివారం సన్మానించారు. శిల్పాకళావేదికలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పద్మవిభూషన్ అందుకున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, నటుడు చిరంజీవి,

>>2



జార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో ఆదివారం భారత్ జోడో న్యాయ్ యాత్రలో రాహుల్

# మేడిగడ్డను తవ్వేకొద్దీ తప్పుల కుప్పలు

>> విజిలెన్స్ అధికారులు గుర్తించారు. నీటి పారుదల శాఖకు చెందిన 43 మంది అధికారులను బాధ్యులుగా చేసి చర్యలు తీసుకోవడానికి విజిలెన్స్ అధికారులు ప్రభుత్వంకు సిఫార్సు చేయబోతున్నారు. నీటిపారుదలశాఖ నాణ్యత్రా ప్రమాణా తనిఖీ సంస్థ, కాంట్రాక్టు ఏజెన్సీలు జాయింట్‌గా తనిఖీలు చేయకపోవడంతో కాళేశ్వరం కట్టిన నాలుగేళ్ళలోనే పేకమేడలా కూలిపోయే పరిస్థితి దాపురించడంతో అనాటి అక్రమాలు ఒక్కొక్కటి విచారణ బృందం తనిఖీలతో ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. ఎల్ అండ్ టి సంస్థ ప్రయోజనం కోసమే ఏలాంటి ఆధారాలు లేకుండానే పరిపాలన ఆమోదం పొందిన వ్యయంను మించి పలు దఫాలు వ్యయాలను సవరించి పెంచుతూ కాంట్రాక్టరుకు కట్టబెట్టారు. మేడిగడ్డ బ్యారేజి నిర్మాణం పని పూర్తి చేసిన తరువాత ఏకబిగిగా 41.5శాతం వ్యయాలను పెంచి ఇవ్వడం జరిగింది. ఎల్అండ్ టి సంస్థకు మేడిగడ్డ బ్యారేజి నిర్మాణం పూర్తి అయిన తరువాత 1,353కోట్ల రూపాయలు ఎందుకు ఎక్కువ చెల్లించారని విజిలెన్స్ అధికారులు ఆరా తీస్తున్న నీటిపారుదలశాఖ అధికారులు కానీ, కాళేశ్వరం లిఫ్ట్ఇరిగేషన్ కార్పొరేషన్ అధికారులు కానీ నోరు మెదపడంలేదు. మేడిగడ్డ బ్యారేజి రేడియల్ గేట్లతో పాటు ఇరువైపుల గైడ్‌బండ్ కట్టడానికి 2016 మార్చి1న, రూ.2591 కోట్లతో పరిపాలనపరమైన ఆమోదం లభించింది. 2018 మే19న దానిని వ్యయం 3260 కోట్లరూపాయలకు పెంచారు. 2020 ఫిబ్రవరి 22న, అదే సవంవత్సరం నవంబర్ 7న ఇఎన్‌సి రెండు లేఖలు రాసి 4613కోట్ల రూపాయలకు వ్యయం సవరించింది. తెలంగాణ మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నాయకత్వంలో డి.శ్రీధర్‌బాబు, కొమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి బృందం డిసెంబర్ 29న మేడిగడ్డ వాస్తవాలు తెలుసుకోవడానికి మేడిగడ్డకు వెళ్ళినప్పుడు కూడా ఇఎన్‌సి మురళీధర్‌రావు రూ.3626 కోట్లు మాత్రమే ఖర్చుచేశామని చూపారు. ఈ పెంచిన మొత్తం గోప్యంగానే ఉంచారు. మేడిగడ్డ బ్యారేజి నిర్మాణ వ్యయంను రూ,.3260కోట్ల నుంచి ఏకబిగిన రూ.4613 కోట్లకు పెంచడంతో రాష్ట్రప్రభుత్వంపై రూ.1353కోట్ల అదనపు భారం పడింది. పని పూర్తి చేసిన తరువాత పలు దఫాలు రికార్డులు మార్చి నిర్మాణ వ్యయాలను పెంచడం విజిలెన్స్ అధికారులను దిగ్భ్రాంత్రికి గురిచేసింది. జనవరి నెలలో హైదరాబాద్, కరీంనగర్, రామగుండం, మహాదేవపూర్, భూపాపల్లి, తో పాటు 12 ప్రాంతాల్లోని ఇంజనీరింగ్ కార్యాయలాల్లో దాడిచేసి సోదాలు నిర్వహించి సీజ్‌చేసిన డాక్యుమెంట్లను పరిశీలిస్తున్నప్పుడు నీటిపారుదల అధికారులు ఆచరించిన అనేక కొత్తకొత్త అక్రమపద్ధతలు వెల్లడి అవుతున్నాయి. తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు వచ్చినప్పుడు ఎల్ అండ్ టి చైర్మన్ 15ఏప్రిల్ 2020 పూర్తి చేస్తామని హామి ఇచ్చారు. బ్యారేజి 21జూన్ 2019లో ప్రారంభించబడింది. అయితే మేడిగడ్డ బ్యారేజి పూర్తి అయిన తేదిలు మాత్రం 10సెప్టెంబర్ 2019, 29ఫిబ్రవరి 2020,15 మార్చి 2021గా పలు తేదిలతో పని ముగిసిన తేదిలతో సర్టిఫికెట్లు జారీచేశారు. కాంట్రాక్టర్‌కు ఉద్ధేశ్యపూర్వకంగా వ్యయాలు పెంచి 13535కోట్ల రూపాలయలు కట్టబెట్టడానికి ఇలా చేశారేమో అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. మేడిగడ్డ బ్యారేజి ఇపిసి కాంట్రాక్టు సిస్టమ్ కాదు. ఇంజనీర్ ప్రొక్యూర్‌మెంట్ అండ్ కన్‌స్ట్రక్షన్ విధానంలో మూడోవ్యక్తితో నాణ్యతా ప్రమాణాలు తనిఖీచేసే అవకాశం ఉండదు. అయితే కాళేశ్వరం లిఫ్ట్ఇరిగేషన్ స్కీమ్ అభివృద్ధి పనులు మూడోసంస్థతో తనిఖీ చేయించాల్సి ఉండాల్సింది అంతే కాదు శాఖపరమైన నాణ్యనతా ప్రమాణాల సంస్థతో కూడా తనిఖీ చేయాల్సి వుండాల్సి వున్నా అలా చేయలేదు. కోటి రెండు కోట్ల పని కూడా ఇలాంటి జాగ్రత్తలు ప్రభుత్వం తీసుకుంటుంది కానీ ఇక్కడ అలా చేయలేదు. ప్రాజెక్టు అప్పగింత తేదిలు మార్పుతో ఐదేళ్ళ మెయింటెన్స్ పీరియడ్ లెక్కించడం కూడా ఇప్పుడుకష్టంగా మారింది.

## వారం - వర్జ్యం

తేది : 05-02-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, బహుళపక్షం
దశమి సా.5.26, అనూరాధ ఉ.7.53,
వ.మ.1.25-3.00, దు.మ.12.52-1.38,
2) మ.3.09-3.55, శ్రావణ కార్తె
శుభసమయం ఉ.9.20-10.10
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** దురభ్యాసాలవైపు మనస్సు మళ్ళకుండా జాగ్రత్తలు తీసుకోండి. కీళ్ల నొప్పులు బాధిస్తాయి

**వృషభం :** ఆహార, ఆరోగ్య నియమాలు పాటించడం చెప్పదగినది. వాహనయోగం.

**మిథునం :** వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలలో జాగ్రత్తలు అవసరం.

**కర్కాటకం :** రాజీ యత్నాలతో కొంతమంది మీ మనస్సును మార్చే ప్రయత్నాలను చేస్తారు.

**సింహం :** కోర్టు కేసులు ఎంతకీ తెగకుండా ఉన్న వివాదాలపైన దృష్టిని కేంద్రీకరిస్తారు.

**కన్య :** సంతానం యొక్క పురోభివృద్ధి మీకు మనోధైర్యాన్నిస్తుంది. చర్చలు, ప్రయాణాలు ఉపకరిస్తాయి.

**తుల :** అవసరాలకు తగినటువంటి ధనాన్ని కలిగి ఉంటారు. ఇంట్లో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**వృశ్చికం :** వృత్తి,ఉద్యోగ వ్యాపారాల పరంగా సాధారణ ఫలితాలు సాధిస్తారు. ఇష్ట దైవాన్ని దర్శిస్తారు.

**ధనుస్సు :** బంధువర్గం మీ పరిధులలో లేని పనులను చేసి పెట్టమని మీపై వత్తిడి తెస్తారు.

**మకరం :** శుభకార్యాలలో పాల్గొంటారు. రహస్య పద్దులు వెలుగు చూస్తాయి.

**కుంభం :** అధిక వడ్డీలకు ఋణాలు తీసుకునే సూచనలు, వృత్తి, ఉద్యోగాల పరంగా అనుకూలం.

**మీనం :** క్రయవిక్రయాలలో నిదానం అవసరం. రాజకీయంగా మీ పలుకుబడి పెరుగుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:04/02/24

DAY - SINGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 513663
2nd Prize Rs.7000/- 11821
3rd Prize Rs.3500/-
03902 06680 08586 42944 46435
49422 51963 88615 92253 94601
4th Prize Rs.200/-
1834 2121 2216 3324 3493 3782 7384
7601 8019 9848
5th Prize Rs.100/-
0424 1019 1792 2020 3579 4045 4272
4471 9551 9748
6th Prize Rs.50/-
0149 1847 3019 4714 6355 7836 9153
0439 1920 3030 4752 6393 7899 9226
0500 1964 3194 5210 6540 7936 9311
0534 1968 3225 5291 6556 8034 9387
0626 2045 3269 5296 6809 8144 9436
0632 2115 3280 5351 6816 8214 9481
0804 2130 3358 5404 6960 8323 9508
0806 2367 3390 5422 7114 8405 9639
0983 2371 3415 5454 7120 8428 9719
1084 2391 3571 5697 7195 8560 9925
1356 2640 3622 6007 7520 8574
1466 2667 3826 6053 7573 8900
1536 2731 3864 6064 7635 8996
1549 2766 3920 6112 7659 9084
1712 2799 4502 6250 7762 9106

DAY - KUIL SERIES Dr No:224
1st Prize Rs.100000/- 137892
2nd Prize Rs.7000/- 27231
3rd Prize Rs.3500/-
17538 36497 43030 45406 64149
83788 85585 87434 92383 96033
4th Prize Rs.200/-
3260 4529 4639 5179 5624 5919 6155
7002 7507 9970
5th Prize Rs.100/-
0745 1251 1297 3910 6980 7760 8090
8640 8931 9889
6th Prize Rs.50/-
0028 1010 2847 4255 5645 7375 9066
0047 1166 2953 4412 5942 7464 9110
0320 1232 3009 4503 6101 7857 9193
0417 1244 3026 4579 6129 7971 9320
0499 1473 3185 4643 6275 8071 9358
0549 1541 3222 4906 6279 8074 9372
0586 1576 3267 4951 6341 8123 9401
0597 1825 3364 5046 6478 8337 9496
0634 2024 3383 5054 6536 8457 9500
0664 2262 3393 5132 6613 8470 9646
0667 2268 3394 5162 6639 8569
0709 2397 3399 5296 6646 8581
0803 2520 3502 5297 6789 8653
0851 2712 3612 5530 6882 8740
0959 2808 3692 5583 6955 8918

### ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:04/02/24

DAY - ROSA SERIES Dr No:224
1st Prize Rs.100000/- 349531
2nd Prize Rs.7000/- 29398
3rd Prize Rs.3500/-
03047 23486 36351 68627 75489
78556 79528 83776 85645 94965
4th Prize Rs.200/-
0884 1145 3911 3948 4266 6185 8558
8642 9533 9658
5th Prize Rs.100/-
0082 0613 1684 3143 6206 7027 7085
7381 7767 8604
6th Prize Rs.50/-
0037 1406 2374 4203 5174 7729 9268
0087 1518 2515 4276 5292 7805 9337
0125 1529 2686 4317 5344 7819 9387
0147 1554 2986 4531 5500 7835 9394
0284 1577 2989 4534 5511 7923 9413
0362 1617 2994 4536 5526 7947 9464
0537 1663 3214 4682 5572 7992 9615
0564 1948 3258 4747 5837 8070 9823
0622 2006 3259 4760 6261 8126 9898
0778 2052 3500 4795 6440 8185 9929
0913 2131 3681 4884 6786 8216
0990 2175 3832 5071 7039 8919
1034 2257 3854 5103 7115 9000
1209 2272 3897 5120 7297 9125
1258 2288 4090 5154 7495 9153

DAY - DEAR SERIES Dr No:224
1st Prize Rs.100000/- 254107
2nd Prize Rs.7000/- 03916
3rd Prize Rs.3500/-
03787 05706 06962 11118 18374
18450 31772 72238 85298 91743
4th Prize Rs.200/-
0665 3473 5295 5468 6725 7482 8069
8360 8872 8915
5th Prize Rs.100/-
1404 1675 3348 4411 4596 4838 5097
5203 6781 7884
6th Prize Rs.50/-
0121 1863 2882 4177 6004 7242 9166
0154 1884 2932 4205 6036 7307 9476
0486 1924 3001 4273 6122 7389 9496
0724 1969 3049 4443 6336 7426 9551
0984 1970 3100 4508 6357 7573 9661
1082 2018 3265 4515 6412 7593 9740
1172 2043 3267 4526 6488 7616 9840
1262 2061 3531 4678 6516 7746 9854
1383 2183 3558 4735 6696 8013 9872
1506 2240 3645 4749 6702 8044 9938
1520 2394 3652 4829 6729 8313
1555 2504 3691 4866 6766 8701
1577 2608 3709 5263 6984 8794
1710 2834 4046 5702 7127 8877
1734 2879 4091 5987 7237 9034

### THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:04/02/24

DAY - THANGAM SERIES Dr No:224
1st Prize Rs.100000/- 444224
2nd Prize Rs.7000/- 15960
3rd Prize Rs.3500/-
19567 22111 22239 30197 34665
48572 65600 73089 87201 87576
4th Prize Rs.200/-
0436 0531 2880 3288 5578 6457 6835
7189 7559 9907
5th Prize Rs.100/-
1137 1494 2481 2707 4844 5040 5803
5940 6637 6717
6th Prize Rs.50/-
0132 2353 4022 4909 6524 7711 9030
0418 2480 4083 4943 6614 7734 9456
0489 2506 4151 5151 6684 7759 9537
0528 2528 4206 5209 6747 7911 9603
0566 2621 4283 5212 6783 7987 9605
0699 2681 4358 5219 6859 8067 9648
0757 2719 4463 5452 6898 8313 9759
1007 2852 4480 5497 6939 8375 9821
1164 2878 4535 5540 6961 8568 9871
1266 2896 4664 5596 6996 8749 9985
1358 2964 4714 5636 7249 8789
1753 3180 4742 5701 7265 8799
1846 3325 4744 6005 7288 8957
1862 3706 4836 6052 7529 8962
2306 4008 4842 6408 7628 9018

DAY - VAIRAM SERIES Dr No:83
1st Prize Rs.50000/- 836425
2nd Prize Rs.7000/- 92361
3rd Prize Rs.3500/-
11932 20763 34372 35580 41372
46462 51135 59630 61867 71820
4th Prize Rs.200/-
0731 0741 0929 1850 2768 3995 5513
6204 8509 8987
5th Prize Rs.100/-
0144 0206 0770 1116 1838 3378 3562
6741 6753 8623
6th Prize Rs.50/-
0121 2092 2987 4778 6281 7887 9397
0169 2122 3039 4794 6366 7903 9439
0288 2141 3045 4901 6440 8035 9519
0844 2162 3053 5113 6540 8275 9552
1219 2196 3368 5236 6545 8400 9556
1337 2203 3584 5293 6661 8757 9626
1356 2239 3619 5559 6681 8912 9753
1361 2267 3740 5630 6729 8924 9825
1399 2352 3880 5716 6907 9076 9915
1627 2423 3927 5820 6919 9106 9944
1635 2425 3958 6005 6958 9139
1793 2476 4264 6073 7125 9140
1897 2500 4271 6169 7242 9175
1922 2857 4705 6173 7369 9212
1936 2897 4767 6271 7638 9247

### NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:04/02/24

DAY - NALLANERAM SERIES Dr No:224
1st Prize Rs.50000/- 995790
2nd Prize Rs.7000/- 83620
3rd Prize Rs.3500/-
11011 19046 25746 26926 51412
53308 65374 83306 88723 94365
4th Prize Rs.200/-
0493 2020 2310 2723 3001 5065 5567
6368 6969 8454
5th Prize Rs.100/-
0087 0558 0604 0782 1355 2326 4629
4635 7229 9743
6th Prize Rs.50/-
0404 1886 3712 4830 6382 7564 8972
0419 2027 3749 4935 6440 7580 9065
0525 2046 3757 5003 6470 7689 9182
0599 2052 3790 5126 6806 7825 9189
0920 2132 3813 5412 6942 8009 9361
1079 2283 3864 5508 6948 8063 9481
1276 2519 3873 5532 7024 8068 9608
1277 2555 3944 5635 7054 8419 9731
1322 2729 4029 5828 7073 8463 9873
1448 3042 4059 5906 7143 8542 9946
1486 3047 4182 5985 7232 8544
1547 3174 4222 6023 7234 8623
1747 3389 4642 6057 7283 8757
1771 3575 4783 6201 7307 8765
1776 3681 4786 6359 7542 8919

DAY - MANI SERIES Dr No:83
1st Prize Rs.50000/- 782735
2nd Prize Rs.7000/- 80120
3rd Prize Rs.3500/-
10379 13564 22705 51925 62334
70384 81355 89136 96197 99013
4th Prize Rs.200/-
0037 0778 0963 2383 3677 3951 6233
7020 8288 9921
5th Prize Rs.100/-
0264 1287 4999 5103 5485 6401 6798
7313 7445 8557
6th Prize Rs.50/-
0255 2154 3349 4990 6662 8116 9442
0420 2195 3461 4998 6685 8252 9495
0465 2221 3467 5083 6716 8523 9520
0651 2260 3738 5242 6831 8543 9537
0723 2437 3909 5402 7380 8564 9568
0984 2628 4047 5586 7381 8584 9654
1270 2713 4330 5684 7472 8802 9798
1293 2729 4406 5687 7475 8862 9813
1413 3017 4408 5723 7496 9035 9822
1536 3070 4438 5839 7525 9090 9890
1681 3101 4537 5950 7542 9145
1758 3150 4610 6535 7570 9197
1971 3163 4702 6561 7927 9264
2054 3174 4707 6656 8058 9277
2125 3207 4826 6657 8079 9354

### KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:04/02/24

DAY - KUMARAN SERIES Dr No:224
1st Prize Rs.50000/- 624349
2nd Prize Rs.7000/- 63958
3rd Prize Rs.3500/-
08056 08295 17873 18761 30102
32043 46211 54799 84306 87119
4th Prize Rs.200/-
0517 3329 3378 4021 5231 5848 6607
6663 6722 6805
5th Prize Rs.100/-
1361 2523 2978 3443 4471 4731 4915
5874 7289 8541
6th Prize Rs.50/-
0185 1764 3519 5161 6763 8118 9312
0444 1905 3568 5549 6847 8140 9492
0494 1966 3851 5797 7140 8238 9531
0560 2010 3919 5906 7330 8283 9540
0573 2200 3967 5918 7332 8355 9576
0660 2373 4186 5961 7350 8373 9733
0694 2502 4318 5971 7371 8457 9754
0841 2504 4324 6125 7491 8525 9817
0977 2813 4511 6131 7514 8645 9885
1016 2862 4610 6134 7539 8764 9920
1054 3036 4642 6156 7643 8952
1269 3046 4722 6201 7715 9023
1335 3188 4837 6371 7806 9028
1362 3377 4987 6649 7952 9125
1719 3481 5019 6698 8077 9239

DAY - VISHNU SERIES Dr No:224
1st Prize Rs.50000/- 138307
2nd Prize Rs.7000/- 56935
3rd Prize Rs.3500/-
46680 57340 58166 60156 61561
67663 69985 83515 86291 88169
4th Prize Rs.200/-
2361 3232 4356 5461 6292 6877 7477
9194 9226 9235
5th Prize Rs.100/-
0305 0893 3894 4283 5034 5237 5435
5590 5878 8092
6th Prize Rs.50/-
0019 1959 3642 5437 6899 8563 9204
0115 2042 3970 5528 7221 8591 9304
0133 2059 4012 5530 7278 8611 9376
0162 2224 4324 5619 7285 8671 9416
0242 2234 4423 5630 7671 8704 9468
0348 2424 4449 5663 7716 8729 9552
0404 2435 4480 5866 7721 8836 9753
0773 2455 4658 5985 7775 8873 9785
0821 2501 4689 6064 7801 8891 9840
0850 2530 4799 6072 7975 8950 9976
1269 3103 4840 6123 8347 8953
1278 3145 4898 6214 8350 8998
1536 3323 4936 6269 8391 9038
1605 3482 4991 6587 8436 9040
1804 3546 5365 6632 8483 9127

### SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:04/02/24

SWARNALAXMI SERIES Dr No:224
1st Prize Rs.50000/- 859712
2nd Prize Rs.7000/- 72254
3rd Prize Rs.3500/-
15911 26483 37472 37866 48558
59205 61352 83152 94560 94809
4th Prize Rs.200/-
0776 1428 1978 3557 4782 5672 6427
6884 8607 9699
5th Prize Rs.100/-
0831 1918 2171 2206 2786 3014 3883
5161 5717 9479
6th Prize Rs.50/-
0020 1481 3052 4276 6179 7401 8797
0141 1600 3187 4394 6328 7405 8842
0156 1610 3485 4398 6394 7639 8979
0262 1871 3491 4426 6422 7661 9027
0415 1942 3507 4469 6434 7681 9029
0433 1992 3584 4746 6542 7995 9122
0453 2174 3767 4757 6571 8022 9215
0586 2302 3971 4799 6594 8023 9744
0609 2343 4006 5185 6633 8033 9819
0816 2509 4118 5321 6803 8041 9887
0909 2568 4182 5604 6955 8099
1008 2626 4208 5794 7305 8209
1192 2775 4245 5827 7333 8273
1200 2963 4269 6010 7346 8323
1412 3020 4270 6153 7358 8662

DAY - LION SERIES Dr No:83
1st Prize Rs.50000/- 214347
2nd Prize Rs.7000/- 58293
3rd Prize Rs.3500/-
14591 25333 36438 47348 58864
69515 71390 71764 82751 93839
4th Prize Rs.200/-
0369 0453 0691 1119 2283 3522 4094
6822 7541 7588
5th Prize Rs.100/-
3594 3792 4640 5202 5240 6022 6974
7083 7282 9331
6th Prize Rs.50/-
0063 1415 2596 3913 5556 7297 9292
0226 1480 2628 4007 5623 7368 9433
0259 1642 2696 4012 5696 7387 9454
0282 1687 2722 4041 5793 7401 9501
0353 1753 2803 4063 5987 7437 9566
0558 1776 2899 4248 6001 7455 9598
0615 1891 2920 4384 6046 7497 9656
0671 2078 2955 4617 6261 7563 9778
0736 2095 3065 4655 6265 7687 9890
0822 2096 3191 4790 6282 7789 9993
0827 2127 3311 4860 6333 7810
0910 2379 3459 5246 6489 7873
1049 2400 3609 5284 6509 8608
1171 2420 3734 5300 6990 8719
1244 2530 3783 5482 7117 9224

# జలదోపిడి కనపడదా?

>> తీసుకోవాలని రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ బయటికి వచ్చి మొఖం చూపించలేక డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. ఎన్నికలు జరిగే రోజున పొద్దున్నే జగన్ సాగర్ డ్యాంపైకి పోలీసులు పంపితే కెసిఆర్ నోరు మెదపలేదని రండగాడు జగన్‌మోహన్ రెడ్డితో చేసుకున్న చీకటి ఒప్పొందం మేరకు లొంగిపోయాడని అందుకే ఆయన ప్రాజెక్టు ఆక్రమించాడని విమర్శించారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు ప్రాజెక్టుల జోలికి రాగలడా? దమ్ముంటే రావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి రేవంత్‌రెడ్డి సవాల్ చేశారు. కెసిఆర్ ధనదాహం వల్లే కృష్ణా నది జలాలు తరలిపోయాయి అని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రతి రోజు 14 టిఎంసిలు నీళ్లను తెలంగాణకు రాకుండా దోచుకెళ్ళారని మండిపడ్డారు. కృష్ణానది నుంచి రోజుకు 13, 14 టిఎంసిలు ఇతర బేసిన్‌లకు తరలుతున్నా నోరు పెదమని కెసిఆర్ కెసిఆర్ పాలనలో 2014నుంచి చంద్రబాబు హయాం లో మచ్చుమర్రి, జగన్‌హయంలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం తో కృష్ణానది పారే దారిలోనే జలదోపిడికి తెగబడ్డారని అయినా కెసిఆర్ మౌనంగా ఉన్నారని దుయ్యబట్టారు. నాయిని నర్సింహారెడ్డి కడప ఇంచార్జీ మినిస్టర్‌గా ఉన్న రోజుల్లోనే కదా పోతిరెడ్డిపాడు పొక్కను 11వేల క్యూసెక్‌ల నుంచి 44వేల క్యూసెక్కులకు పెంచింది అని ఆయన గుర్తుచేశారు. ఆనాడు కేంద్రంలో మంత్రిగా ఉన్న కెసిఆర్, నరేంద్ర, రాష్ట్రంలో మంత్రులుగా ఉన్న కెప్టెన్, నాయిని, హరీష్‌రావు మరో ఇద్దరు మంత్రుల పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపించారు. దివంగత ముఖ్యమంత్రి తెలంగాణకు అన్యాయం చేస్తున్నాడని ఆనాడు కొట్లాడింది మా కాంగ్రెస్ నాయకులు జనార్థన్‌రెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డిలు మాత్రమే అని ఆయన చెప్పారు. రాయలసీమలిఫ్ట్ ఇరిగేసన్ స్కీమ్‌తోనైనే మనకు బరుద నీళ్ళుకూడా ఇక శ్రీశైలం నుంచి మనకు దక్కవు అని ఆయన అన్నారు. 14 జనవరి 2020 నాడు జగన్‌కెసిఆర్ ఇంటికి వచ్చి మంతనాలు జరిపాక రాయలసీమకు నీళ్ళుతరలించుకొనిపోవడానికి కెసిఆర్ జగన్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ఆరోపించారు. కెసిఆర్ సహజన్యాయ సూత్రాలకు భిన్నంగా 68శాతం పారకంఉన్న తెలంగాణకు కష్ణా నదిలో 34శాతం నీటి వాటాను తీసుకొని మహబూబ్‌నగర్ నల్లగొండ జిల్లా రైతాంగంకు ద్రోహం చేశారని దుయ్యబట్టారు. కృష్ణా ట్రిబ్యునల్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 811 టిఎంసిల నీటిని కేటాయించిందని అందులో కనీసం 50శాతం వాటా నీటిని కూడా అడుగాలని అనాడు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భావించలేదని ముఖ్యమంత్రి అన్నారు. ఏపికి 512, తెలంగాణకు 299 టిఎంసిల పంచుతూ చేసిన తీర్మాణంపై కెసిఆర్ ఒప్పుకొని సంతకాలు చేశారని రేవంత్ విమర్శించారు. 18 జూన్ 2015లోనే కెఆర్ఎంబి సమావేశంలో ఆనాటి నీటిపారుదలశాఖ మంత్రిహరీష్‌రావు, ముఖ్యమంత్రి కెసిఆర్ లు సంతకం పెట్టారని ఆయన అన్నారు. 2023 మే 19న జరిగిన సమావేశంలో 15 ప్రాజెక్టులను కెఆర్ఎంబికి అప్పగించడానికి కెసిఆర్ నీటిపాదరుదల శాఖ మంత్రిగా ముఖ్యమంత్రిగా ఒప్పుకొన్నారని ముఖ్యమంత్రి రేవంత్ ఆపాదించారు. 2023 బడ్జెట్‌లో కూడా కృష్ణాబోర్డుకు 200 కోట్లు, గోదావరి అథారిటికి 200 కోట్లు కేంద్రం నిర్వహణకు రాష్ట్రంతరుపున నిధులుఇస్తున్నట్లు పేర్కొన్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం మేం 50శాతం వాటాను అడుగుతున్నామని తెలిపారు. జలదోపిడికి ప్రధాన కారకుడు కెసిఆర్ మాత్రమే అని అన్నారు. కమిషన్ల కక్కుర్తి కోసం రాయసీమ ఎత్తిపోతల పథకంను కెసిఆర్ అడ్డుకోలేదని టెండర్ ప్రక్రియకు ముందు వారం కెఆర్ఎంబి సమావేశం జరిగితే మాకు వీలు కాదని మాజీ ముఖ్యమంత్రి టెండర్ ప్రక్రియ తరువాత డేట్ ఇచ్చాడని టెండర్ కంటే ముందు సమావేవం జరిగితే రాయలసీమ ఎత్తి పోతల పథకం అడ్డుపడే అవకాశంఉండేదని అన్నారు. 5మే 2020లో ప్రాజెక్టుకు జీవో చ్చారని శ్రీశైలంనీళ్ళనే కాదు బురదను కూడా ఆయన ఎత్తుకొని వెళ్ళేప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. రాయలసీమా లిఫ్ట్ ద్వారా ఎనిమిది టిఎంసిలు రోజుకు డ్రా చేసుకోవచ్చని అన్నారు. తెలంగాణ వచ్చినా ఎస్‌ఎల్‌బిసి ప్రాజెక్టును పూర్తిచేయలేదు. కాంగ్రెస్ 30కిలోమీటర్ల టన్నెల్ తవ్వించిందని ఇక 10 కిమి టన్నెల్ తవ్వితే నల్లగొండ జిల్లాలోని మూడున్నర లక్షల ఎకరాలకు నీరు గ్రావిటీ ద్వారా అందేందని ఆయన అన్నారు. గ్రావిటీ ద్వారా రోజుకు 8 టిఎంసిలు తరలించే అవకాశం ఉన్న టన్నెల్‌ను పక్కనబెట్టిపాలమూరు రంగారెడ్డి లిఫ్ట్‌తో రెండు టిఎంసిల నీటిని పొందేందుకు లక్షా 27వేల కోట్లు ఖర్చుచేయాలని కెసిఆర్ తుగ్లక్ విధానాలు ఆచరించాడని ఆవేదనచెందారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంపై కూడా కెసిఆర్ నిర్లక్ష్యం చేశారనిఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ళలో పూర్తి చేయగలిగే ప్రాజెక్టులను పదేళ్ళుగా నిర్లక్ష్యంచేశారని ఆయన ఆరోపించారు.

# 'తెలంగాణ తల్లి' రూపంలో మార్పు!

>> పేల్చారో వారి నోటికీ ప్లాస్టర్ వేసేలా మరో రెండు (ఉచిత విద్యుత్ 200 యూనిట్లు, రూ.500 గ్యాస్ సిలిండర్) పథకాలను అమలు చేస్తామన్నారు. కేబినెట్ సమావేశంలో ఆరు గ్యారంటీల అమలుపై సుదీర్ఘ చర్చ జరిగిందని, మరో రెండు గ్యారంటీల అమలుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. బీసీల జీవిత కాల వాంఛ అయిన కులగణన చేపట్టేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మేమెంతో మాకంత అన్న నినాదాన్ని నిజం చేయడంలో కుల గణన తొలి అడుగు అని పేర్కొన్నారు. తొలి అడుగుకు శ్రీకారం చుట్టిన సిఎం రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్కకు తెలంగాణ కేబినెట్ మంత్రులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల ఆకాంక్షలు నెరవేరాలంటే జనాభా లెక్కలు తేలాలన్నారు. అందుకే కులగణనకు కేబినెట్ ఆమోదముద్ర వేసిందన్నారు. బీసీలు అంటే వెనుకబడ్డ కులాలు కాదు, రాష్ట్రానికి దేశానికి వెన్నెముక వర్గాలు అని అన్నారు. వారి సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందడానికి కేబినెట్ తీసుకున్న నిర్ణయమే సాక్ష్యమన్నారు. సంక్షేమమే మా అజెండా, సామాజిక న్యాయమమే మా జెండా అని తెలిపారు. అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గేయంగా మార్చాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ అధికారిక చిహ్నాని మార్చాలని తీర్మానించామని, ఇదే సమయంలో తెలంగాణ తల్లి విగ్రహ రూపంలో మార్పులు చేయాలని కేబినెట్ న్ణియించినట్లు తెలిపారు. తెలంగాణ తల్లి ప్రతి రూపాన్ని పోరాటాలకు, త్యాగాల చిహ్నంగా రూపుదిద్దాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. దీని కోసం కళాకారుల నుంచి ప్రతిపాదనలు తీసుకుంటామని, ప్రజల్లో చర్చ జరిగాకే ఆమోదిస్తామని పేర్కొన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్ల నెంబర్లలో తెలంగాణ పేరును సూచించే టిఎస్ అక్షరాలను ఇకపై టీజీగా మార్చేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్ర మోటారు వాహనాల రిజిస్ట్రేషన్ల చట్టంలో అందుకు అవసరమైన సవరణలు చేయాలని తీర్మానించింది. హైకోర్టుకు వంద ఎకరాల భూమిని కేటాయించేందుకు మంత్రి మండలి అమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డే పురస్కరించుకుని ఖైదీలకు క్షమాభిక్ష అమలు చేయాల్సిన విషయం కేబినెట్‌లో చర్చ జరిగిందని తెలిపారు. క్షమాభిక్షపై ఖైదీల విడుదలకు అవసరమైన న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ఉన్న అన్ని 65 ప్రభుత్వ ఐటీఐ కాలేజీలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. యువకు ఉన్నత ఉపాధి అవకాశాలందించే నైపుణ్య అభివృద్ధి కోర్సులను నిర్వహిస్తారని పేర్కొన్నారు. 2లక్షల ఉద్యోగాల భర్తీకి ఇవాళ్లి నుంచి ప్రక్రియ మొదలైందని తెలిపారు. గత పాలనలో రాచరిక పోకడలే తప్ప... తెలంగాణలో ప్రజాస్వామ్యం కనిపించలేదన్నారు.



ఆదివారం అజ్మీర్‌లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆర్ఎస్ఎస్ కరసేవకులు

## బిజెపి గెలిస్తే విపత్తే..

>> పూర్తిచేసుకొని, బీజేపీని ఓడించేందుకు సన్నద్ధం కావాలని రాజా సూచించారు. తమిళనాడులో డీఎంకెతో సీపీఐ సంప్రదింపులు మొదలుపెట్టిందని, దేశవ్యాప్తంగా సీపీఐ సముచిత స్థానాల్లో పోటీ చేస్తుందని రాజా వెల్లడించారు. మోడీ, బీజేపీలకు ప్రతిపక్షమే ఉండకూడదని భావిస్తోందని ఇటువంటి నియంతృత్వ ఫాసిస్టు బీజేపీని లోక్‌సభ ఎన్నికల్లో గద్దె దించాలని పిలుపునిచ్చారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మణిపూర్ టు మహారాష్ట్ర, తమిళనాడు, బీహార్ స్థానిక నాయకత్వానికి సీట్ల సర్దుబాటు ప్రక్రియను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించినట్టు తెలిపారు. ఇండియా కూటమి కామన్ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందిస్తామని, అదే సమయంలో తమ పార్టీ తరపున మేనిఫెస్టోను రూపొందించేందుకు మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేసినట్టు డి రాజా చెప్పారు. దేశంలో నిరుద్యోగం, ధరలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తీవ్ర అసంతృప్తికి గురి చేసిందన్నారు. అయోధ్యలో రామాలయ అంశాన్ని బీజేపీ దూకుడుగా ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. బాబ్రీ మసీదు కూల్చివేతలో నేరస్తునిగా ఉన్న అద్వానీకి భారతరత్న ఇచ్చారని ఎద్దేవా చేశారు. కేంద్ర కార్మిక, కిసాన్ సంఘాల సంయుక్త మోర్చా అధ్వర్యంలో ఈ నెల 16న చేపట్టనున్న సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్ధతు ప్రకటిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇవ్వాలని, ప్రైవేటు విశ్వవిద్యాలయాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని జాతీయ సమితి సమావేశాల్లో తీర్మానం చేసినట్టు డి రాజా వివరించారు. ఇటీవల జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికలు ఇండియా కూటమికి ఒక గుణపాఠమన్నారు. త్వరగా సీట్ల సర్దుబాటు చేసుకోవల్సిన అవసరాన్ని తెలియజేస్తుందన్నారు. ఇండియా కూటమిని మోసం చేసిన నితిష్ కుమార్‌కి ఆ రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా స్పష్టం చేశారు.

# 'పద్మశ్రీ' విజేతలకు నజరానా 25 లక్షలు

>> రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి క్రిష్ణారావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పద్మవిభూషన్ గ్రహీతలు వెంకయ్య నాయుడు, చిరంజీవి, పద్మశ్రీ గ్రహీతలు వేలు ఆనందచారి, బుర్రవీణ వాద్యకారుడు దాసరి కొండప్ప, హరికథ కళాకారిణి ఉమామహేశ్వరీ, యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య, కేతావత్ సోమ్‌లాల్, కూరెళ్ల విఠలాచార్యలను రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ నిలువెత్తు తెలుగు తనానికి ప్రతీకగా నిలిచే వెంకయ్యనాయుడును సన్మానించుకోవడం తెలుగు ప్రజలంతా మనల్ని మనమే సన్మానించుకోవడమని అన్నారు. పున్నమినాగు సినిమాలో ఏ విధమైన కమిట్‌మెంట్ ఉందో ఉయ్యాలవాడ సినిమాలో సైతం అదే కమిట్‌మెంట్‌తో పనిచేస్తూ ఇండస్ట్రీలో యువతకు ఆదర్శంగా మెగాస్టార్ చిరంజీవి నిలుస్తున్నారని తెలిపారు. పద్మ అవార్డుగ్రహీతలను సన్మానించుకోవడం రాజకీయాలకు అతీతమైన కార్యక్రమమని, మంచి సాంప్రదాయాన్ని నెలకొల్పేందుకు తమ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నమని అన్నారు. తెలుగు వారు ఎక్కడ ఉన్నా మనవారేనని, దేశంలో హింది భాష తరువాత అత్యధిక మంది మాట్లాడుకునే భాష తెలుగు భాష అని అన్నారు. వివిధ రంగాల్లో రాణించిన ప్రముఖులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి తగిన గౌరవం ఇవ్వడం సంతోషకరమన్నారు. మట్టిలో మాణిక్యాలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మా అవార్డులను ప్రకటించిందని, పద్మశ్రీ అవార్డు గ్రహీతలను ఆర్థికంగా ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున 25లక్షల నగదు బహుమతితో పాటు నెలనెల 25వేల రూపాయల పెన్షన్ అందజేయనున్నట్లు తెలిపారు. మన భాష, మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సి వచ్చినప్పుడు అందరం ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. వెంకయ్యనాయుడు భవిష్యత్తులో రాష్ట్రపతి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

**బూతులు మాట్లాడే వారికి పోలింగ్ బూతులోనే సమాధానం చెప్పాలి: వెంకయ్య**

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ తాను అవార్డులకు దూరంగా ఉంటానని, కానీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పద్మవిభూషన్ అవార్డును ఇస్తున్నామని చెప్పడంతో కాదనలేదన్నారు. ప్రతిభ ఉన్న మట్టిలో మాణిక్యాలను గుర్తించి పద్మ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తే, అవార్డులు అందుకున్న తెలుగువారిని రాష్ట్ర ప్రభుత్వం సన్మానించుకోవడం అభినందనీయమన్నారు. తెలుగు కళామాతల్లికి రెండు కళ్లు ఎన్‌టిఆర్, ఎఎన్‌ఆర్‌లు అయితే మూడవ కన్ను చిరంజీవి అని అన్నారు. చిరంజీవి నటనలో ఉత్తమ ప్రమాణాలు పాటించి, ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. ప్రజాజీవితంలో ఉన్నవారు మన సంస్కృతి, వారసత్వాన్ని కాపాడుకోవాలన్నారు. పట్టుదల, కృషి ఉంటే జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని పద్మశ్రీ అవార్డులు సాధించిన వారిని చూసి నేటి యువతరం తెలుసుకోవచ్చన్నారు. ఇష్టపతి చేసే పనిని కష్టపడి చేస్తే నష్టపడేది లేదన్నారు. ప్రజాజీవితంలో ఉన్న వారు కొన్ని విలువలు పాటించాలని, ఈ మధ్య కాలంలో అసెంబ్లీ, పార్లమెంటుల్లో జరుగుతున్న గలాటాలు ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ప్రజాప్రతినిధుల ప్రవర్తనను జనం గమనిస్తుంటారని అన్నారు. నేటి రాజకీయాల్లో ప్రమాణాలు తగ్గిపోతున్నాయని, బూతులు మాట్లాడే వారికి పోలింగ్ బూతులోనే సమాధానం చెప్పాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో నీతి, నిజాయితీ లేని వారికి ప్రజలు గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కులం, మతం, వర్గం, ప్రాంతాల పేరుతో విభజించే వారిని ప్రోత్సహించవద్దని, క్యారెక్టర్, క్యాలిబర్, కాండక్ట్, కెపాసిటీ ఉన్న వారినే ఎన్నుకోవాలని అన్నారు.

**నంది అవార్డులను గద్దర్ అవార్డులుగా మార్చడం సమూచితం: చిరంజీవి**

ఎక్కడ కళాకారులు గౌరవించబడుతారో అక్కడి రాజ్యం సుబిక్షంగా ఉంటుందని మెగాస్టార్ చిరంజీవి అన్నారు. పద్మవిభూషన్ అవార్డును ప్రకటించినందుకు ఎంతో ఆనందించానన్నారు. అవార్డులను ప్రకటించిన వెంటనే వారికి ప్రభుత్వం తరపున సన్మానించాలని నిర్ణయించడం అభినందనీయమన్నారు. నంది అవార్డులను గతకొన్ని రోజులుగా ప్రకటించకపోవడం నిరాశకు గురిచేసిందన్నారు. అవార్డులు కళాకారుల శ్రమకు తగిన గుర్తింపును, మరింతగా కష్టపడేందుకు ప్రోత్సాహాన్ని అందజేస్తాయని అన్నారు. నంది అవార్డులను ప్రజా గాయకుడు గద్దర్ పేరుతో గద్దర్ అవార్డులుగా మార్చడం సముచిత నిర్ణయమని చిరంజీవి అన్నారు. త్వరలోనే అవార్డులను ప్రకటిస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమన్నారు. రాజకీయాల్లో వెంకయ్యనాయుడు ఆదర్శంగా నిలుస్తారని, నేటి రాజకీయాల్లో దుర్భాషలు ఎక్కువయ్యాయన్నారు. నోరుజారి వ్యక్తిగత విమర్శలు చేసేవారికి బుద్ధిచెప్పే శక్తి ప్రజలకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ శాంతికుమారీతో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్‌శాఖను సర్వనాశనం చేసిన కెసిఆర్

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ ఇరిగేషన్ వ్యవస్థను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సర్వనాశనం చేశారని నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. రెండు టిఎంసిల కోసం కెసిఆర్ కాళేశ్వరం కట్టారని ఆరోపించార. 95వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టు కూలిపోయే ప్రమాదంలో ఉందని విమర్శించారు. వేల కోట్లు ఖర్చు చేసినా ఎకరంకు కూడా నీరు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డికి సహకరించడానికి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కోసమే కెసిఆర్ హైలెవల్ మీటింగ్‌కు హాజరు కాకుండా ఉన్నాడని దీనితో రోజుకు 8టిఎంసిలు కృష్ణానదిలో మనం వాటా కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. కెఆర్ఎంబి బోర్డుకు ఎట్టి పరిస్థితుల్లో ప్రాజెక్టులను అప్పగించమని అయితే ఈ నిర్ణయంలో మా ప్రమేయం లేదని ఆయన స్పష్టంచేశారు. జగన్ నీళ్ళుఎత్తుకొని పోతుంటే ఏకాంత చర్చలో కెసిఆర్ మునిగిపోయారని విమర్శించారు. నీళ్ళ విషయంలో తెలంగాణకు కెసిఆర్ అన్యాయం చేస్తూనే ఉన్నాడని ఆరోపించారు. సీతారామప్రాజెక్టు అంచనావ్యయాలుపెంచి డిజైన్ మార్పుచేసి 7500కోట్లు ఖర్చుచేసినా ఒక్క ఎకరంకు నీరు పారకం జరగడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రావిటి ద్వారా నీటిని అందించేది ఎత్తిపోసేలా చేశారని ఆరోపించారు.

## శివబాలకృష్ణ ఐదోరోజు కస్టడీ పూర్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఆదాయానికి మించి ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్ఎండిఎ మాజీ అధికారి శివబాలకృష్ణ ఐదవ రోజు ఎసిబి కస్టడీ ఆ దివారం సాయంత్రం ముగిసింది. గత బుధవారం నుంచి శివబాలకృష్ణను ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైలు నుంచి తమ కస్టడీలోకి తీసుకుని ఆరు నుంచి ఏడు గం టల పాటు విచారించిన తరువాత తిరిగి జైలుకు తరలిస్తుండడం తెలిసిందే. ఇదే విధంగా ఆదివారం ఉదయం పది గంటల సమయంలో ఎసిబి అధికారులు చంచల్‌గూడ జైలుకు వెళ్లి శివబాలకృష్ణను తమ కస్టడీలోకి తీసుకుని అనంతరం ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించిన మీదట నేరుగా బంజారాహిల్స్‌లోని ఎసిబి ప్ర ధాన కార్యాలయానికి తరలించారు. సాయంత్రం ఐదు గంటల తరువాత అతన్ని తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు. కాగా శివబాలకృష్ణను అతని న్యాయవాది స మక్షంలో విచారిస్తున్న ఎసిబి అధికారులు ఐదవ రోజు అనేక అంశాలపై ప్రశ్నించినట్లు తెలిసింది. శివబాలకృష్ణకు బినామీలుగా వున్న వారి వివరాలను ఎసిబి అధికారు లు అతని వద్ద నుంచి సేకరించినట్లు తెలిసింది. ఇదే సమయంలో హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో శివబాలకృష్ణకు వున్న ఆస్తుల వివరాలను సైతం ఎసిబి అధికారులు అతని వద్ద నుంచి తెలుసుకున్నట్లు సమాచారం. ఇప్పటికే నాలుగు రోజుల విచారణలో శివబాలకృష్ణ నుంచి ఎసిబి అధికారులు భిన్న కోణాల్లో వి చారించి అనేక ప్రశ్నలకు సమాధానం రాబట్టినట్లు తెలిసింది. ఇక ఇతని ఎసిబి కస్టడి మరో మూడు రోజుల పాటే వుండడంతో నిందితుడిని అడగాల్సిన ప్రశ్నలపై ఎసిబి అధికారులు కసరత్తులు చేయసాగారు. కోర్టు ఆదేశాల ప్రకారం వచ్చే బుధవారం శివబాలకృష్ణ ఎసిబి కస్టడీ ముగియనుంది.

## పని ఒత్తిడి నుంచి ఉపశమనానికి క్రీడలు దోహదం చేస్తాయి

### ట్రెసా అధ్యక్ష కార్యదర్శులు వంగా, గౌతమ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ట్రెసా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, కె.గౌతమ్‌కుమార్ అన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రెవెన్యూ స్పోర్ట్స్ మీట్ క్రీడోత్సవాలు ఆదివారం ముగిశాయి. రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్ జిల్లాల నుంచి రెవెన్యూ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని క్రీడల్లో తమ ప్రావీణ్యాన్ని కనబరిచారు. ఈ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు రవీందర్ రెడ్డి, గౌతమ్ కుమార్ ట్రోఫీలను అందజేశారు.

## ఇళ్ల నిర్మాణాలకు అధికారుల ధ్రువీకరణ తప్పనిసరి

### హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** టిఎస్ బి - పాస్ చట్టం కింద ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోగా అధికారులు అనుమతి ధృవీకరణ పత్రాలు ఇస్తారని, ఆ తర్వాతే ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని హైకోర్టు సూచించింది. అంతేగాక 75 చదరపు గజాల ఇంటి స్థలంలో నిర్మాణానికి ప్రభుత్వ రాయితీ ఫీజు రూ. 1 చెల్లించి అనుమతులు తీసుకోవాలని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ టి వినోద్‌కుమార్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. మల్కాజిగిరిలోని వినాయక్‌నగర్‌కు చెందిన ఎం దినేష్‌కుమార్ జైన్ మరో ఇద్దరు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి జస్టిస్ వినోద్‌కుమార్ విచారించి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. దినేష్‌కుమార్ తదితరులు తమకు ఉన్న 75 గజాల ప్లాటును 40 గజాలచొప్పున పంచుకొని ఇంటి నిర్మాణం అనుమతికై బి-పాస్ కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేశారు. ఇంటి నిర్మాణాన్ని కూడా ప్రారంభించారు. ధృవీకరణ పత్రం జారీ చేయకముందే నిర్మాణం ప్రారంభించినందుకు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ (జిహెచ్ఎంసి ) నోటీసులు జారీ చేసింది. జిహెచ్ఎంసి నోటీసులు సవాల్ చేస్తూ దినేష్‌కుమార్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా పిటిషనర్ న్యాయవాది వాదనలు ఇలా ఉన్నాయి. ఇంటి నిర్మాణం కోసం ధృవీకరణ కోసం మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసిన ఇంటి నిర్మాణం ప్రారంభించారని, తీరా.., చుట్టుపక్కల వాళ్ల ఫిర్యాదు చేస్తే ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేస్తూ నోటీసులు జారీ చేశారని కోర్టుకు నివేదించారు. ఈ తర్వాత జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ వాదిస్తూ .., ధృవికరణ పత్రం మంజూరు చేయకముందే ఇంటి నిర్మాణం మొదలు పెట్టారని అందుకే నోటీసులు జారీ అయ్యాయని విన్నవించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసిని ఆదేశిస్తూ పిటిషన్‌ను పరిష్కరించారు.

## బియ్యం ఎగుమతులపై నిషేధం సరికాదు

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** వరి ఎగుమతులపై కేంద్రం నిషేధం విధించడం సరికాదని, అది ధరలపై తీవ్ర ప్రభావం చూపుతుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇందువల్ల తెలంగాణతో పాటు, ఇతర రాష్ట్రాల రైతులు ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. బియ్యం ఎగుమతులపై బ్యాన్ ఎత్తి వేసి, దేశంలో వాటి రేట్లు పెరగకుండా చూడాలని చెప్పారు. ఈ నెల 4 నుండి 6 వరకూ హైదరాబాద్‌లో జరుగుతున్న గ్లోబల్ రైస్ సమ్మిట్ సందర్భంగా బ్రోచర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఉపయోగపడేలా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల విధానాన్ని మార్చాల్సి ఉందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన కిలో 29 రూపాయలు అనేది హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు. రేషన్ ద్వారా ఉచితంగా వస్తున్న బియ్యాన్ని భారత రైస్ పేరుతో 29 రూపాయలకు ఇస్తే ఎలా అని ప్రశ్నించారు. పంపిణీ చేసే బియ్యం రాష్ట్ర అవసరాలకు సరిపడా ఉండాలని, లేకుంటే ఈ పథకం నిరర్థకం అవుతుందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం గిట్టుబాటు ధరలు అందించేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో పంటల బీమాపై ఆలోచన చేస్తున్నామన్నారు. పంటల సాగులో వైవిద్యానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు. పంటల మార్పిడితో రైతులకు అధిక ఆదాయం వచ్చే వాటిని ప్రోత్సహిస్తూ సమతుల్యతను పాటిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమాడిటి సంస్థ ప్రెసిడెంట్ జెరిమీ, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరిలో కాంగ్రెస్‌ను మడతపెట్టి కొట్టుడే..

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

### మల్లాపూర్‌లో పండుగలా విజయోత్సవ సభ



మల్లాపూర్‌లో విజయోత్సవ సభలో ప్రసంగిస్తున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ చిత్రంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్, కార్పొరేటర్లు

**హైదరాబాద్ (నాచారం), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ చార్‌సౌ బీస్ హామీలను చూసి ప్రజలు మోసపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. మల్లాపూర్‌లోని వీఎన్ఆర్ గార్డెన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజక వర్గ విజయోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ బండారి లక్ష్మా రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించిన ఉప్పల్ నియోజక వర్గం ప్రజలకు కృతజ్ఞతలన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడు కుంటామన్నారు. ఉప్పల్ జోష్ చూస్తుంటే అధికారంలో మనం ఉన్నామా కాంగ్రెస్‌వారు ఉన్నారా అర్థం కావడంలేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి ఎన్నికల్లో గెలుపు మనదే అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో మల్కాజిగిరిలో కాంగ్రెస్‌ను మడతపెట్టి కొట్టుడే అన్నారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వంమే కాని చేతల ప్రభుత్వం కాదని ప్రజలు గ్రహించారని చెప్పారు. వంద రోజుల హామిలను నెరవేర్చకుంటే కాంగ్రెస్‌ను బొందపెట్టుడే అన్నారు. రేవంత్ రెడ్డి మాటలను చూసి జనం అసహించుకుంటున్నారని చెప్పారు. చిన్నా పెద్దా లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి లాగా తాము తిట్టగలుగు తామన్నారు. లంకె బిందల కోసం దొంగలు తిరుగుతున్నారని ఆరోపించారు. చీకటి ఉంటేనే వెలుగు విలువ తెలుస్తుందని దుష్ట కాంగ్రెస్ పాలన ఎలా ఉంటుందో జనానికి తెలుస్తుందన్నారు. అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తనను భారీ మెజార్టీతో గెలిపించిన ఉప్పల్ ప్రజలు ఎల్లప్పుడికి రుణపడి ఉంటానన్నారు. తాను ఇచ్చిన హామిలనన్నింటిని తీరుస్తానిని హామినిచ్చారు. గెలుపుకోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలందరికి కృతజ్ఞలన్నారు.

మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ వద్ద

**తెలంగాణతల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన కెటిఆర్**

ప్రొఫెసర్ జయశంకర్ సేవాసమితి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే బీఎల్ఆర్‌తో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సోమశేఖర్ రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడురి శ్రీనివాస్, కార్పోరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయిజన్ శేఖర్, ప్రభుదాస్, బన్నాల గీత ప్రవీన్ ముదిరాజ్, మాజీ కార్పోరేటర్లు, నియోజక వర్గం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఒకేచోట సమాధి చేయండి

### సూసైడ్ నోట్‌లో కోరిన ఇద్దరు టెన్త్ విద్యార్థినులు

### భువనగిరిలో అలముకున్న విషాదం

### వసతిగృహం వద్ద బైఠాయించిన మృతురాళ్ల కుటుంబసభ్యులు

**వలిగొండ/ భువనగిరి, ప్రభాతవార్త :** భువనగిరి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు విద్యార్థినులు గదిలో ఉరేసుకున్న ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం .. హైద్రాబాద్‌లోని హబ్సిగూడకు చెందిన భవ్య (15), వైష్ణవి (15) అను ఇద్దరు విద్యార్ధినిలు ఎస్సీ బాలికల హాస్టల్‌లో ఉంటూ భువనగిరి పట్టణంలోని బీచ్ మహల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నారు. వీరు ఇరువురు 7వ తరగతి విద్యార్థులను వేధింపులకు గురి చేసారంటూ నలుగురు 7వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు పాఠశాల పీఈటీకి ఫిర్యాదు చేశారు. ఆమె హాస్టల్ వార్డెన్ శైలజకు సమాచారం ఇవ్వడంతో ఆమె భవ్య, వైష్ణవిలను మందలించడంతో పాటు హాస్టల్‌లో జూనియర్, సీనియర్ విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. అంతేకాకుండా ఈ విషయాన్ని భవ్య, వైష్ణవిల తల్లిదండ్రులకు చరవాణి ద్వారా సమాచారం చేరవేశారు.

విషయం బయటకు తెలియడంతో భయాందోళనకు గురైన భవ్య, వైష్ణవిలు శనివారం సాయంత్రం వీరి గదిలో ఉండే విద్యార్థినిలు ట్యూషన్‌కు వెళ్ళగా మేము కొంచెం ఆలస్యం వస్తామని చెప్పి గదిలోనే ఉండిపోయారు. అయితే వారిని తీసుకురావాలని ట్యూషన్ టీచర్ తోటి విద్యార్థులను గదికి పంపించారు. గదికి వెళ్ళిన విద్యార్థినిలు తలుపులు తెరుచుకోకపోవడంతో కిటికి నుండి చూడగా భవ్య, వైష్ణవిలు ఫ్యాన్‌కు యూనిఫాం చున్నీలతో ఉరి వేసుకుని కన్పించారు. వారు వెంటనే ట్యూషన్ టీచర్‌కు విషయం చెప్పారు. వార్డెన్, ఇతర సిబ్బంది తలుపులు బలవంతంగా తీసి ఇద్దరిని జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే వారు మరణించారని వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకు తరలించి, అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న భువనగిరి పట్టణ సీఐ సురేష్‌కుమార్ తెలిపారు.

**ఒకే దగ్గర మమ్మల్ని సమాధి చేయాలని సూసైడ్ నోట్**

కాగా మృతురాళ్ళ గదిలో తోటి విద్యార్థినులకు దొరికిన సూసైడ్ నోట్‌ను పోలీసులకు అప్పగించారు. ఆ సూసైడ్ నోట్‌లో ఈ విధంగా ఉంది ... "మేము వెళ్ళిపోతు న్నందుకు అందరూ మమ్మల్ని క్షమించండి. మేము చేయని తప్పుకు అందరూ మమ్మల్ని అంటుంటే ఆ మాటలు తీసుకోలేకపోతున్నాం. మా శైలజ మేడం తప్ప ఎవ్వరూ మమ్మల్ని నమ్మలేదు. మా బాధ ఎవరికి చెప్పుకోలేక వెళ్ళిపోతున్నాం. మా శైలజ మేడం నీ ఎవరు ఏమీ అనడానికి లేదు. మా అమ్మ వాళ్ల కంటే మమ్మలన్ని ఎక్కువగా చూసుకున్నారు, సోరీ మేడం .. మా ఇద్దరినీ ఒకే చోట సమాధి చేయండి. మా ఆఖరి కోరిక ఇది.. కానీ మా మేడంని ఒక్క మాట కూడా అనకండి" అంటూ భవ్య, వైష్ణవి నోట్ రాశారు. ఇదిలా ఉండగా మృతురాళ్ల తల్లిదండ్రులు మృతదేహాలతో బైఠాయించి ధర్నా నిర్వహించారు. విద్యార్థినిల మృతికి వార్డెన్, ఆయా, ఆటో డ్రైవర్‌లే కారణమని ఆరోపించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని మృతురాళ్ల తల్లిదండ్రులను ఓదార్చారు. తక్షణ సహాయం కింద చెరి రూ.50వేల మొత్తం రూ.1లక్షను ఆర్థిక సహాయంగా అందజేశారు.

## లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ

### ఇండియా, ఎన్‌డిఎ కూటమిలో చేరేది లేదు

### బిఎస్‌పి సెంట్రల్ కో-ఆర్డినేటర్ రాంజీ గౌతమ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్‌పీ ఒంటరిగానే పోటీ చేస్తుందని.. ఎవరితోనూ పొత్తులేదని బీఎస్‌పీ జాతీయ సమన్వయ కర్త, రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ తెలిపారు. ఇండియా కూటమిలో గానీ, ఎన్‌డీఏ కూటమిలోగానీ చేరేది లేదని స్పష్టం చేశారు. బీఎస్‌పీ రాష్ట్రస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించగా రాంజీ గౌతమ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో ఉపాధ్యక్షులు దాగిళ్ల దయానంద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కందికంటి విజయ్, బి ఈశ్వర్, విజయ్ ఆర్య, శీలం అనితా రెడ్డి పాల్గొన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలోలన అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో చర్చించారు. బీజేపీ రామ మందిరం పేరుతో ఓట్లు అడిగితే కాంగ్రెస్ పార్టీ భయాందోళనకు గురై అనివార్య పరిస్థితుల్లో రామ మందిర్ జపం చేయాల్సి వస్తుందని విమర్శించారు. ఇండియా, ఎన్‌డీఏ కూటమితో పొత్తు పెట్టుకోవడం తమ పార్టీకి లాభం లేదని రాంజీ అన్నారు. గతంలో ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్లు పడలేదన్నారు. తమ పార్టీ మరో కూటమితో పొత్తు పెట్టుకొని పోరాడినప్పుడల్లా ఓట్లు కూటమికీ బదలీ కావడం వల్ల పార్టీకి లాభం జరగడం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతుందని తెలిపారు. మతతత్వ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అణగారిన వర్గాలను అణచివేసేందుకు కుట్రలు చేస్తున్నాయని విమర్శించారు. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలతో తలపడుతున్న ఏకైక పార్టీ బీఎస్పీయేనని అన్నారు. బహుజన మహనీయుల స్ఫూర్తితో బహుజనులందరూ కుల మతాలకు అతీతంగా రాజకీయంగా ఒక్కటై బీఎస్‌పీని గెలిపించాలని రాంజీ గౌతమ్ పిలుపునిచ్చారు. పార్టీ అధినేత్రి కుమారి మాయావతి తన ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్న ప్రజల కోసం పోరాడుతున్నారని తెలిపారు. మనువాద ఆధిపత్య పార్టీలకు బీసీ, ఎస్సీ, ఎస్టీల ప్రయోజనాలు పట్టవన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానం.. కాన్షీరాం పని విధానంతోనే బహుజనులకు విముక్తి రాజ్యాధికారం దక్కుతుందని రాంజీ గౌతమ్ స్పష్టం చేశారు.



## డిప్యూటీ సిఎంతో మా' అసోసియేషన్ అధ్యక్షుడు భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** డిప్యూటీ సీఎం మల్లుభట్టి విక్రమార్కతో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచు విష్ణువర్ధన్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో మంత్రి నివాసంలో ఆదివారం కలిశారు. ఇందులో తెలుగు చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన వివిధ సమస్యలను గురించి చర్చించారు. ఈ భేటీలో విష్ణుతో పాటు, నటులు రఘుబాబు, శివబాలజీ కూడా ఉన్నారు.

## ప్రజలకు న్యాయం అందించడమే లక్ష్యం కావాలి

### సిజెఐ చంద్రచూడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఇతర వ్యవస్థలలో న్యాయం అందకపోతే చివరి ప్రయత్నంగా న్యాయవ్యవస్థను ప్రజలు ఆశ్రయిస్తారని, ప్రజల ఆకాంక్షలు ప్రతిఫలించే విధంగా న్యాయం అందించేందుకు కృషి చేయాలని న్యాయాధికారులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజెఐ) జస్టిస్ డివై చంద్రచూడ్ పిలుపునిచ్చారు. న్యూఢిల్లీలో ఆదివారం జరిగిన కామన్‌వెల్త్ న్యాయవాదులు, సొలిసిటర్ , అటార్నీ జనరల్స్ కాన్ఫరెన్స్ సదస్సులో సిజేఐ మాట్లాడారు. కోర్టులతో పాటు బయట కూడా న్యాయవాదులు న్యాయవాద వృత్తి పవిత్రతను కాపాడేందుకు ప్రయత్నించాలని కోరారు. అటార్నీ జనరల్ ప్రతిభ అనేది కేసులు గెలవడంలో ఉండదు..,ప్రజలకు న్యాయం చేయడంలోనే ఉంటుంది...అని 1989 లో భారత దేశపు అత్యున్నత న్యాయాధికారిగా నియమితులైన సోలీ సోరాబ్జీకి రాసిన లేఖలో ప్రఖ్యాత న్యాయనిపుణులు నానీ పాల్కీవాలా ప్రస్తావించారని చంద్రచూడ్ గుర్తు చేశారు. ఈ సదస్సులో ఆసియా - పసిఫిక్ , ఆఫ్రికా తదితర ప్రాంతాలకు చెందిన కామన్ వెల్ దేశాలకు చెందిన అటార్నీ జనరల్స్, సొలిసిటర్స్, న్యాయాధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ వ్యవస్థ పునర్నిర్మాణం అభినందనీయం

### టివిఆర్ఓ జెఎసి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** గ్రామ రవెన్యూ వ్యవస్థను పునర్నిర్మాణం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామని టీవీఆర్వో జేఏసి ప్రకటించింది. అక్రమాలకు మారుపేరుగా నిలచిన ధరణి వెబ్‌సైట్‌ను రద్దు చేయాలని నిర్ణయించడంతో పాటు గ్రామ స్థాయిలో రెవెన్యూ ఉద్యోగిని నియమించాలని నిర్ణయించడం పట్ల హర్షం వ్యక్తం చేసింది. ఈమేరకు ఆదివారం వీఆర్వోల జేఏసి చైర్మన్ గోల్కొండ సతీష్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డితో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కోదండరెడ్డి మాట్లాడుతూ వీఆర్వోలు కోల్పోయిన ఆత్మగౌరవాన్ని నిలబెట్టే విధంగా వారి హక్కులను కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇందులో భాగంగా ఇతర శాఖలలోకి బదిలీ అయిన ఎన్నో ఏళ్లుగా సేవలు అందించిన రెవెన్యూ ఉద్యోగులను తిరిగి ప్రజలు ప్రభుత్వానికి వారధిగా నియమించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దిశగా ఆలోచనలు ఉండే విధంగా కేవలం రెవెన్యూ శాఖ ద్వారానే అమలవుతుందని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం దురుద్దేశంతో ప్రభుత్వ భూముల పరిరక్షణలో నిమగ్నమైన గ్రామ రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేసి ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కావడానికి కారణమైందన్నారు. వీఆర్వోల సర్వీసు కామన్ సీనియారిటీ పదోన్నతుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా ఉందనీ, వారి సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. జేఏసీ చైర్మన్ సతీష్ మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ వ్యవస్థను తిరిగి తీసుకొస్తామని ఎక్కడ వెళ్లినా వీఆర్వోల సమస్యలే వినపడుతున్నాయనీ, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఇచ్చిన హామీ ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపిందని ఈ సందర్భంగా సతీష్ పేర్కొన్నారు.

## యాసంగిలో 90 శాతం సాగు

### అత్యధికంగా 36.52 లక్షల ఎకరాల్లో వరి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** తెలంగాణలో ప్రస్తుత యాసంగి సీజనులో ఇప్పటి వరకూ 90 శాతం మేర వివిధ పంటలు సాగయ్యాయి. రాష్ట్రంలో సాధారణ విస్తీర్ణం 54,93,444 ఎకరాలు కాగా, ఇందులో అన్ని పంటలూ కలిపి 49,33,734 ఎకరాల్లో వేశారు. గత ఏడాది ఇదే సమయానికి 57,00,492 ఎకరాల్లో పంటలు సాగు చేశారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి తాజాగా నివేదిక అందచేసింది.

## రూ.18 వేల కోట్లు దుర్వినియోగం

### రాష్ట్రాల్లో ప్రారంభమైన స్పెషల్ డ్రైవ్

### పిఎం కిసాన్‌లో 2.40 కోట్ల మంది అనర్హులు

### ఎరువుల సబ్సిడీలో రూ.6.800 కోట్లు స్వాహా

### వ్యవసాయ అక్రమాలపై కేంద్రం నజర్

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల అమలుపై కేంద్రం నజర్ పెట్టింది. నకిలీలు, అనర్హుల కారణంగా దేశ వ్యాప్తంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో దాదాపు 18 వేల కోట్ల రూపాయల మేర సంక్షేమ పథకాల సొమ్ము పక్కదారి పడుతున్నట్లు కేంద్రం అంచనా వేసింది. ఇటువంటి వారిని ఏరివేసేందుకు చర్యలు చేపట్టింది. పలు సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి లబ్దిదారుల వెరిఫికేషన్ నిమిత్తం ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. ఇందుకు రాష్ట్రాల సహకారాన్ని తీసుకుంటోంది. ఈ డ్రైవ్ సందర్భంగా నకిలీ లబ్దిదారుల పేర్లను బ్లాక్ చేయాలని నిర్ణయించింది. ఇందులో ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద లబ్దిపొందుతున్న వారిలో అనర్హుల ఏరివేత కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం ఒక్కో రైతుకు ఏడాదికి మూడు విడతలుగా మొత్తం 6 వేల రూపాయల మేర ఆర్థిక సహాయం చేస్తోంది. దేశ వ్యాప్తంగా 2021-22 సంవత్సరంలో 10.4 కోట్ల మంది రైతులు ఈ పథకంలో 67,031 కోట్ల రూపాయల మేర లబ్దిపొందారు. అప్పటి నుండి దాదాపు ఇదే విధంగా ఇప్పటి వరకూ నిధులు ఖర్చు చేస్తూ వస్తోంది. అయితే రెండేళ్లలో దాదాపు 2.40 కోట్ల మంది అనర్హులు తప్పుడు సమాచారం అందించి ఈ పథకం ప్రయోజనాన్ని పొందినట్లు గుర్తించింది. వీరందరినీ గుర్తించి పక్కన పెట్టే కార్యక్రమం ప్రస్తుతం జరుగుతున్నటున వ్యవసాయ శాఖ అధికారవర్గాల సమాచారం. అనర్హుల ఏరివేత కారణంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ పథకంలో దాదాపు 7 వేల కోట్ల రూపాయలకు పైగా ఆదా అవుతుందని అంచనా. అదేవిధంగా ఖరీఫ్, రబీ పంటల నిమిత్తం రైతులకు సబ్సిడీపై ఎరువులను సరఫరా చేస్తోంది. కేంద్రం ప్రభుత్వం 45 కిలోల యూరియా బస్తాను 266 రూపాయలకు అందిస్తోంది. దీనిపై కేంద్రం ఒక్కో బస్తాకు 2,500 రూపాయలు చొప్పున సబ్సిడీ భారాన్ని భరిస్తోంది. అయితే ఈ సబ్సిడీ ఎరువుల విషయంలోనూ నకిలీలు, అనర్హుల కారణంగా కోట్లాది రూపాయలు మళ్లిపోతున్నాయని కనుగొంది. పంటల సాగుకు వినియోగించాల్సిన సబ్సిడీ ఎరువులను పారిశ్రామిక అవసరాలకు మళ్లిస్తున్నారు. అంతేకాకుండా కొందరు స్వార్థ పరులు సబ్సిడీ ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలించి అధిక ధరలకు అమ్మి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. వీటిని అరికట్టేందుకు కేంద్రం ప్రత్యేకించి ఫర్టిలైజర్ స్క్వాడ్‌ను ఇటీవల ఏర్పాటు చేసింది. ఈ బృందం ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో 80 వేల వ్యవసాయ రసాయన బ్యాగ్‌లను స్వాధీనం చేసుకుంది. 30 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటోంది. మరోపక్క ముమ్మరంగా డ్రైవ్ నిర్వహిస్తోంది. ఈ డ్రైవ్ ద్వారా మొత్తంగా సబ్సిడీ ఎరువుల్లో అనర్హులు, బ్లాక్ మార్కెటీర్లను నియంత్రించడం ద్వారా పక్కదారి పడుతున్న దాదాపు 6,800 కోట్ల రూపాయల వరకూ ఆదా చేయవచ్చని అంచనా. మరోపక్క మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 33 లక్షల నకిలీ జాబ్ కార్డ్‌లు ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. దీని వల్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దుర్వినియోగం అవుతున్న సుమారు 4 వేల కోట్ల రూపాయల వరకూ అడ్డుకట్ట వేయవచ్చని అంచనా కేంద్రం వేస్తోంది.

వార్త

గొప్పవారి గొప్పతనం వారు తమకంటే తక్కువ వారితో వ్యవహరించే తీరును బట్టి తెలుస్తుంది.

-కార్లయల్

# సంస్కరణలకు విపక్షమే అడ్డంకి!

ప్రపంచదేశాల్లో కొన్ని ఉగ్రవాదం, మిలిటెన్సీల పోరుతో సతమతమవుతుంటే మరికొన్ని దేశాలు అంతర్గత అనిశ్చితికి లోనవుతున్నాయి. వీటిలో మరికొన్ని దేశాలు ఆర్థికస్థిరత్వంలేక ఇతర దేశాలపై ఆధారపడుతున్నాయి. ఇటీవలి కాలంలో మాల్దీవుల పరిస్థితిని మనం క్షుణ్ణంగా అధ్యయనంచేస్తే ఇదే బోధపడుతుంది. భారత్‌ను కాదని చైనాతో దోస్తీచేయడం అంతర్గత భద్రతను సైతం పట్టించుకోకుండా చైనా యుద్ధనౌక లంగరువేసేందుకు అనుమతించడం, భారతీయ సైనికదళాలను వెళ్లిపోవాలని అల్టిమేటమ్ జారీచేయడం, అత్యవసర వైద్యసేవలకు ఇకపై శ్రీలంకతో ఒప్పందం చేసుకోవడం వంటి పరిణామాలు శరవేగంగా జరిగిపోయాయి. ఇన్ని జరిగినా కూడా దౌత్యబంధంతోను, ఆర్థిక నిధుల సాయంలోను భారత్ వెనకడుగు వేయకుండా తన హుందా తనం కాపాడుకుంటూ వచ్చింది. మాల్దీవుల పరిస్థితి ఇలాఉంటే మరో చిన్న దేశం అయిన అర్జెంటీనా కూడా ఆర్థిక స్థిరత్వంకోసం ఆపసోపాలు పడుతోంది. ఆర్థిక పరిపుష్టి, ఆర్థికవృద్ధికోసం పదేపదే సంస్కరణలు తెస్తున్న పాలక ప్రభుత్వం వీటి అమలు సాధ్యాసాధ్యాలు, ప్రజలపై వీటిప్రభావం వంటివాటిని పట్టించుకున్నట్లు లేదనిపిస్తోంది. దేశ అధ్యక్షుడు జేవియర్ మిలీ దిగువ సభలో తమ సంస్కరణల బిల్లుకు ఆమోదం లభించేందుకుగాను అన్ని పార్టీలతో చేరువ కావాలని వ్యూహాత్మక వైఖరిని అవలంభిస్తున్నారు. దిగువసభలోఅంతంత మాత్రంగానే ఉన్న మెజార్టీ వల్లప్రతిపక్షం ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. దేశ ఆర్థికపరిస్థితి ప్రస్తుతం అధ్వాన్నంగా మారింది. ద్రవ్యోల్బణం రోజురోజుకూ పెరిగిపోతోంది. ప్రస్తుతం 200శాతం ఎగువకు చేరింది. దేశవిదేశీ కరెన్సీ ఖజానా పూర్తిగా అడుగంటిపోయింది. వీటన్నింటికితోడుగా ఇప్పుడు ఆదేశం తీసుకున్న విదేశీ రుణాల చెల్లింపుల గడువు సమీపిస్తోంది. అసలు చెల్లించే పరిస్థితి లేని అర్జెంటీనా మిలీప్రభుత్వానికి వడ్డీచెల్లింపులు కూడా కష్టమన్న తీరులో నడుస్తోంది. ఏదేశానికయినా యుద్ధవాతావరణం, అతివాద భావజాలంతో ఎక్కువ నిరసనలు ర్యాలీలు ఆందోళనలతో అట్టుడికితే ఆదేశ అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉంటుంది. పరిశ్రమల స్థాపనకు వెనుకంజ వేస్తున్నారు. నిత్యం ఏదోఒక అశాంతి ఉంటే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని, తద్వారా దివాలాదశకు కూడా చేరుకోవాల్సి ఉంటుందని మిలీ తన ప్రతిపక్షాలను బుజ్జగించే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుత వివాదాస్పద సంస్కరణల ప్యాకేజికి 144 ఓట్లు సానుకూలంగాను 109 ఓట్లు వ్యతిరేకంగాను వచ్చాయి. సెనేట్‌లో ఆమోదం పొందిన ఈబిల్లు ఇప్పుడు ప్రతినిధుల సభకు వస్తున్నది. వ్యయాలను తగ్గించడం, దిగుమతులను క్రమబద్ధీకరించుకోవడం, దౌత్యబంధం పటిష్టంచేసుకోవడం, ఆర్థిక ఒప్పందాలను వేగం చేయడంతోపాటు నష్టాల్లోఉన్న ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణ, కార్మికులపరంగా అశాంతికి తావులేకుండా ప్రత్యేక చట్టం వంటివి ఈ సంస్కరణల్లో కీలకం. ఈనెల 6వ తేదీ ఈ బిల్లు ఆమోదంపొందితే మిలీ ఇక దేశంలో సంస్కరణలపై వేగంగా ముందుకుకదిలే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని కార్మిక నిబంధనలపై ఆదేశ కోర్టు మిలీకి ఝలక్ ఇచ్చింది. దీనివల్ల ఇప్పుడు చేపట్టే సంస్కరణల ఆలోచనలకు సైతం గండిపడే ప్రమాదం లేకపోలేదు. మొత్తం జనాభాను చూసుకున్నా ఐదుకోట్లమందికి మించి లేరు. దేశ జిడిపి 1.239లక్షలకోట్ల డాలర్లు అని అంచనా. తలసరి ఆదాయం కూడా13,297డాలర్లుగా ఉంది. విదేశీ కరెన్సీ విలువల్లో దేశకరెన్సీ పెసో మరింత క్షీణిస్తున్నది. దక్షిణ అమెరికా దేశంగా భావిస్తున్న అర్జెంటీనా చిలీ, బొలీవియా, పరాగ్వే, బ్రెజిల్‌దేశాల సరిహద్దులతో ఉంది. ఆర్థిక స్థిరత్వం కోసమో ఏమోకానీ ఇప్పుడు మిలీ హఠాత్తుగా సంస్కరణలు తీసుకువస్తున్నారు. విప్లవాత్మక సంస్కరణలు తెస్తేకానీ అర్జెంటీనాను కాపాడుకోలేమని మిలీ పదేపదే చెపుతూవస్తున్నారు. దేశంలోని 40శాతానికిపైగా ప్రజలు పేదరికంలోనే ఉంటున్నారు. ఈ సంస్కరణలబిల్లులో సుమారు 650వరకూ చట్టాలున్నాయి. పన్నువ్యవస్థను సంస్కరించాలని, పింఛన్‌ల వ్యవస్థనుప్రక్షాళన చేయాలని కూడా ఈ బిల్లులోఉంది. అనేక ప్రభుత్వరంగ కంపెనీలను ప్రైవేటీకరణచేసేందుకు కూడా అనుమతిస్తోంది. చమురు దిగ్గజం వైపిఎఫ్‌కు సైతం ఈపరిస్థితి ఎదురవుతోంది. బిల్లు ఆమోదం పొందలేకపోయినా అధ్యక్షుడు మిలీ తనకున్న ప్రత్యేక అత్యవసర అధికారాలను ఉపయోగించి నిర్ణయాలు తీసుకోవచ్చు. ప్రతినిధుల సభను సంప్రదించకుండానే సంస్కరణలు అమలుకు తీసుకురావచ్చు. ఆర్థికవ్యవస్థ, భద్రతలపరంగా అర్జెంటీనాలో అధ్యక్షుడికి విశేషాధికారాలు ఉన్నాయి. ఈ బిల్లు అమలుకు వస్తే ప్రజాస్వామ్యం కుప్పకూలుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తుంటే ఏళ్లతరబడి ఆర్థిక సంక్షోభంలో కూరుకుని కొట్టుమిట్టాడుతున్న దేశానికి ఈ బిల్లు అత్యవసరమని మిలీ అధికారపార్టీ వాదిస్తోంది. దీనికితోడు ఇటీవలే మిలీచేపట్టిన కార్మిక సంస్కరణల బిల్లును న్యాయస్థానం స్తంభింపచేసింది. రాజ్యాంగ వ్యతిరేకమని స్పష్టంచేసింది. డిక్రీద్వారా బిల్లులు అమలుకు తీసుకురావాలన్న మిలీ నిర్ణయాలు అప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకమని చెపుతూ కొట్టివేసింది. ప్రతినిధుల సభ ఆమోదం లేకుండా అధ్యక్షుడు సంస్కరణలు అమలుకు తెచ్చారని ప్రతిపక్షం తీవ్రంగా విమర్శిస్తోంది. ప్రతినిధుల సభలో ఆమోదంపొందితే పరిశీలనకు వెళుతుంది. చివరిగా సెనేట్‌లో మళ్లీ ఆమోదం పొందాల్సి ఉంటుంది. అంతర్గత సంక్షోభం, ఆర్థిక అసమానతలు, ద్రవ్యోల్బణ సమస్యలు వెంటాడుతున్నా వీటన్నింటికంటే తమ రాజకీయాధిపత్యమే ముఖ్యమని భావించే దేశాల జాబితాలో ఇప్పుడు అర్జెంటీనా కూడా చేరిందని నిస్సందేహంగా చెప్పవచ్చు.

అందరిలోనూ శక్తి సామర్థ్యాలు ఎంతో కొంత ఉంటాయి. వాటిని వినియోగించుకోవడంలోనే అసలు సమస్య ఉంటుంది.



రామకృష్ణ పరమహంస

నీ బాధకు ఏదైనా కారణం కావచ్చు. కానీ ఆ కారణంతో ఇతరులకు మాత్రం హాని చేయకు.



బుద్ధుడు

# సమ్మిళిత సమగ్రాభివృద్ధికి దిక్సూచి కేంద్ర బడ్జెట్

*దీర్ఘకాలిక దృష్టితో రూపొందించిన బడ్జెట్ భారత్‌ను 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగి అన్నిరంగాలలో గణనీయమైన అభివృద్ధి సంక్షేమం సాధించి ప్రపంచంలో తృతీయ ఆర్థిక శక్తిగా ఆవిర్భవించే స్థాయికి చేరుకొని సామాజిక న్యాయాన్ని నినాదంగా కాకుండా ఒక విధానంగా అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధి పాటించి భారత్‌ను విశ్వగురు స్థాయికి చేర్చడానికి కృషి చేస్తుందని ఆశిద్దాం.*

**నేదునూరి కనకయ్య**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి మధ్యంతర బడ్జెట్‌ను వరుసగా 6వసారి లోక్‌సభకు సమర్పించారు. గతంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు భిన్నంగా 2047 నాటికి వికసిత్ భారత్ సాధనే లక్ష్యంగా ఆర్థిక వ్యవస్థలో సామాజిక న్యాయం 'సమీకృత సమ్మిళితం'సమగ్రాభివృద్ధి దిశగా ప్రవేశపెట్టిన బడ్జెట్ భారత ఆర్థిక వ్యవస్థను ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో అగ్రశ్రేణి స్థాయికి చేర్చడానికి సమ్మిళిత సమగ్రాభివృద్ధిపై బడ్జెట్ దృష్టిపెట్టింది. సమాజంలో ప్రధానంగా నాలుగువర్గాల సంక్షేమంపై బడ్జెట్ దృష్టి పెట్టింది. పేదలు 'మహిళలు' అన్నదాతలు యువత, వీరు పురోగమిస్తే దేశంపురోగమిస్తోంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 10వ స్థానంలో ఉన్న ఆర్థికవ్యవస్థను 10యేళ్ల కాలంలో 5వ స్థానానికి చేరుకునేందుకు కృషి జరిగిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సామాజిక స్థితితో సంబంధం లేకుండా అందరికీ సమాన అవకాశాలు వనరులు అందాయని వనరుల కేటాయింపుకంటే ఎక్కువగా ఫలితాలు సాధనపై దృష్టి పెట్టడంవల్ల గత పదేళ్లలో 25కోట్ల మందికి పేదరికం నుండి విముక్తి లభించింది. 2014తో పోలిస్తే తలసరి ఆదాయం రెట్టింపుఅయింది. ప్రస్తుతం రూ. 1.74 లక్షలకు చేరింది అని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. సాంకేతిక విజ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే బడ్జెట్ లక్ష్యమని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధనకు ప్రజాభాగస్వామ్యం (జన్‌భాగిదారి)సబ్‌కా సాత్ సబ్‌కాప్రయాస్ (అందరితో కలిసిన అందరి కృషి)సబ్‌కా వికాస్( అందరి వికాసం)అవసరాన్ని గుర్తించారు. పౌరులకు విస్తృత అవకాశాలు కల్పించడం మెరుగైన ఉపాధి అవకాశాలు వృద్ధి రేటు పెరుగుదల స్థిరమైన సూక్ష్మ ఆర్థికవ్యవస్థ బలోపేతం ద్వారా బడ్జెట్ లక్ష్యాల సాధనకు కేటాయింపులు చేశారు. మధ్యంతర బడ్జెట్లో ఏడుప్రాధాన్యల ఆధారంగా రూపొందించారు. సమ్మిళిత అభివృద్ధి, చివరివ్యక్తికి లబ్ధిచేకూర్చడం, మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ప్రబలశక్తిని వినియోగించడం, గ్రీన్ గ్రోత్, యువశక్తి, ఆర్థికరంగం బడ్జెట్‌లో జనరంజక నిర్ణయాలు పథకాలు ప్రకటించలేదు. ద్రవ్యలోటు తగ్గింపునకు ప్రాధాన్యమిచ్చారు. మౌలిక వసతుల కల్పనకు రూ.11.11లక్షల కోట్లు కేటాయించి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశారు. సమ్మిళిత వృద్ధే లక్ష్యంగా ఉద్యోగాల సృష్టికి ప్రాధాన్యత ఇచ్చారు. గృహనిర్మాణం పర్యాటకం పునరుత్పాదక ఇంధన వనరుల ప్రోత్సాహకాలు ప్రకటించారు. దేశంలో ఆస్పత్రులకు మౌలిక సదుపాయాల కల్పన వైద్య కళాశాలల ఏర్పాటుకు ప్రత్యేక కమిటీఏర్పాటు హర్షణీయం. 9 నుండి 14 సంవత్సరాల మధ్య వయసు గల బాలికలకు గర్భాశయ కేన్సర్ నిరోధక టీకాలు ఇచ్చే పథకంవల్ల ప్రతి యేటా దేశంలో 80వేలమంది ఈరకం కేన్సర్ నుండి విముక్తి లభిస్తుంది. మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడే చర్య55 కోట్ల మందికి ఈ పథకం వర్తిస్తుంది. గతంలో ఎన్నడూ లేనట్లు పాఠశాల విద్య అక్షరాస్యత విభాగానికి కేంద్ర ప్రభుత్వంరూ.73498 కోట్లు కేటాయించింది. పిఎం శ్రీపథకానికి బడ్జెట్లోరూ.6050 కోట్లు సమగ్ర శిక్షాఅభి యాన్ కేంద్రీయ విద్య సంస్థలకు నవోదయాలకు అధిక నిధులు ఇవ్వడంవల్ల విద్యారంగం అభివృద్ధి జరుగుతుంది. ఉన్నతవిద్యకు బడ్జెట్లో రూ. కోట్ల మేరకు కోత విధించింది. నూతన ఆవిష్కరణల వల్ల సృజన నైపుణ్యం పెరిగిన మానవ వనరుల అభివృద్ధికి దోహదపడే చర్యలుగా పేర్కొనవచ్చు. వ్యవసాయరంగం సహకార రంగానికి ప్రాధాన్యత వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి కొరకు వ్యవసాయ అనుబంధ రంగాలకు గత యేడాదితోపోలిస్తే కేటాయింపులు పెరిగాయి. చేపలఉత్పత్తి పాల ఉత్పాదకత, ఆహార శుద్ధి పరిశ్రమలు, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు ప్రైవేట్ పబ్లిక్ పెట్టుబడుల ఆహ్వానం నూనెగింజల ఉత్పత్తి ఉత్పాదకత పెంచడం వంట నూనెల్లో ఆత్మనిర్భరత సాధనకువ్యూహాల రూపకల్పన వేరు



శనగ, నువ్వులు, ఆవాలు సోయా, సన్‌ఫ్లవర్ పంటల ప్రోత్సాహం, అధిక దిగుబడులు ఇచ్చే ఆధునిక సాగు పద్ధతుల వినియోగం మార్కెట్ అనుసంధానం పంటల బీమా మౌలిక సదుపాయాల అభివృద్ధినిధులు వంటిపథకాలతో పాడి రైతులను ఆదుకునే చర్యలు రైతులకు లాభం చేకూరుస్తాయి. 11.8 కోట్ల మందికి పిఎం సమ్మాన్ యోజన కింద ఆర్థిక సాయం 38లక్షల మంది రైతులు లబ్ధిపొందుతారు. వ్యవసాయరంగంలో స్టార్టప్‌ల ప్రోత్సాహం గ్రామీణ ప్రాంతాలలో ఔత్సాహిక యువతను వ్యవసాయ స్టార్టప్‌ల ఏర్పాటుకు సహకార వ్యవసాయాభివృద్ధి నిధిఏర్పాటు గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. ప్రకృతి వ్యవసాయం రైతులకు సహకార పరపతి అందించడం నూతన సాంకేతిక నైపుణ్యంతో కూడిన సేంద్రీయవ్యవసాయం విధానాన్ని అమలు చేయడం, వ్యవసాయాధారిత పరిశ్రమలు ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపన కిసాన్ డ్రోన్స్ ఏర్పాటు రైతులకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో డిజిటల్ హైటెక్ సేవలను అందించడం సస్యరక్షణ పిచికారిసేవలు భూదస్త్రాల డిజిటలీకరణ, గ్రామీణ వ్యవసాయ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి దిక్సూచిగా నిలిచే చర్యలుగా పేర్కొనవచ్చు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకానికి రూ. 86వేల కోట్ల కేటాయింపు. గత బడ్జెట్‌తోపోలిస్తే 43 శాతం ఎక్కువ నిధులు కేటాయించారు. జాతీయ జీవనోపాధి మిషన్‌కు రూ. 15047 కోట్లు కేటాయించారు. అలాగే మహిళలను లక్షలాదికారులను చేసే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టిన లఖ్‌పతి దీదీ పథకం లక్ష్యాన్ని మూడు కోట్లకు పెంచారు. యువతలో ఉన్న సామర్థ్యాన్ని వెలికితీయడం, ప్రపంచస్థాయిలో ప్రతిభాపాటవాల వికాసానికి బడ్జెట్ చేయూతనిస్తుంది. ఆదాయపు పన్ను ప్రస్తుతం ఉన్న ఆరు ఆదాయపు పన్ను స్లాబులను ఐదు స్లాబులకు తగ్గించారు. ఆదాయపు పన్ను పరిమితి ఆరు లక్షల నుండి 9 లక్షల వరకు పెంచారు. గతంలో పది శాతం పన్ను చెల్లించేది దాన్ని బడ్జెట్లో ఎత్తివేశారు. వ్యక్తిగత ఆదాయపన్ను కార్పొరేట్ పన్నులో మార్పులేదు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి 75 వేల కోట్ల రూపాయలు, రైల్వేల అభివృద్ధికి 2.4 లక్షల కోట్ల కొత్త రైల్వేల నిర్మాణానికి మౌలిక వసతుల అభివృద్ధి, కేటాయింపు రైల్వేలో మూడు కొత్త నడవాల ఏర్పాటు, దీనివల్ల సరుకు ప్రయాణికుల రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయి. మెట్రో నమా భారత్ రైళ్లను పెద్ద నగరాలకు విస్తరించడం. ప్రస్తుత రైల్వే నెట్‌వర్క్‌ను మూడు కారిడార్లుగా విభజన, రైల్వే బడ్జెట్ రూ.25,5,393 కోట్లు ప్రకటించారు. 40వేల సాధారణ రైలు భోగీలను వందే భారత్ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయడం వల్ల ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయి. ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటుచేసుకున్న వారికి నెలకు 300యూనిట్ల వరకు ఉచితంగా వినియోగించే అవకాశం కల్పించారు. దీనివల్ల యేడాదికి రూ.15వేల నుండి 18వేలు ఆదా చేసుకోవచ్చు. ఏర్ కనెక్టివిటీ కొత్త ఏర్‌పోర్టులు ఏర్పాటు, దేశంలో విమానాశ్రయాలు 149ఉన్నాయని, పౌర విమానయాన రంగానికి బడ్జెట్‌లో రూ.2,300 కోట్లు కేటాయించారు. 22విమానాశ్రయాల పునరుద్ధరణ 124 వాయు మార్గాల ప్రారంభం ఈశాన్య ప్రాంతాలతో అనుసంధానం చేస్తారు. రాష్ట్రాలకు వడ్డీలేని రుణాలపథకంలో 13.7 లక్షల కోట్లు పిఎం ఆవాస్ యోజనకు 79వేల కోట్లు కేటాయించడం వల్ల ఆర్థికవ్యవస్థలో ఉత్పాదక ఆస్తుల కల్పనలు ఊతం ఇస్తుంది. బడ్జెట్ సుస్థిరసమ్మిళిత అభివృద్ధికై స్థిరమైన స్థూల ఆర్థిక వాతావరణం సృష్టించి శీఘ్రతర ఆర్థికాభివృద్ధితోఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి ఉత్పాదకత ఉపాధి, ఆదాయ సృష్టికి దోహదపడుతుంది. మేకిన్ ఇండియా దేశంలో 14 రంగాలకు ఉత్పాదకత పెరుగుతుంది. పెట్రోల్, డీజిల్ వల్ల వెలువడే కాలుష్య కట్టడియే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తు చోదక శక్తి విద్యుత్తుగా ఎన్నుకుంది. ఎలక్ట్రానిక్ వాహనాల తయారీని విస్తృతపరిచింది. బడ్జెట్ వైద్య, విద్య రంగాలలో నెలకొన్న సమస్యలను పారదోలడం లక్ష్యంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. అన్నదాత సంరక్షణ యోజన రైతు ఉత్పత్తి సంఘాలకు వడ్డీ రాయితీలను నిధులు భారీగా పెంచారు. పరిశోధనలకు రూ.లక్ష కోట్లతో కార్పస్‌ఫండ్ ఏర్పాటు వల్ల స్టార్టప్ పరిశోధనలు ఆవిష్కరణలు పెంచేందుకు వీలుగా పబ్లిక్ ప్రైవేట్‌రంగాన్ని ప్రోత్సహించాలనిబడ్జెట్లోనిర్ణయం తీసుకొని 50యేళ్లపాటు వడ్డీలేని రుణాలు అందించేందుకు రూ.లక్ష కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయడంవల్ల పరిశోధన అభివృద్ధివేగవంతమైన ఆర్థికాభివృద్ధి జరుగుతుంది. దీర్ఘకాలిక దృష్టితో రూపొందించిన బడ్జెట్ భారత్‌ను 2047 నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా ఎదిగి అన్నిరంగాలలో గణనీయమైన అభివృద్ధి సంక్షేమంసాధించి ప్రపంచంలో తృతీయ ఆర్థికశక్తిగా ఆవిర్భవించేస్థాయికి చేరుకొని సామాజికన్యాయాన్ని నినాదంగాకాకుండా ఒక విధానంగా అమలు చేయడంలో కేంద్రప్రభుత్వం చిత్తశుద్ధి పాటించి భారత్‌ను విశ్వగురు స్థాయికి చేర్చడానికి కృషి చేస్తుందని ఆశిద్దాం. ●

# స్పీకర్ నిర్ణయమే అంతిమమనే నిబంధన రాజ్యాంగ విరుద్ధం!

**అన్నవరపు బ్రహ్మయ్య**

శాసన సభాపతికి ఒక శాసన సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేసే అధికారం వుంది. అయితే ఇదే సమయంలో సభ్యత్వం కోల్పోయిన శాసన సభ్యుడికి కోర్టును ఆశ్రయించే హక్కు కూడా వుంది. నిజానికి పార్టీ మార్పిడి నిరోధక బిల్లు అమల్లో వచ్చినప్పుడు ఆ బిల్లులో ప్రిసైడింగ్ అధికారి నిర్ణయమే అంతిమమని, ఏ న్యాయస్థానంలోనూ ప్రశ్నించకూడదనే నిబంధన చట్టంలో ప్రస్తావించారు. కానీ 1992లో సుప్రీం కోర్టులో జరిగిన కిహోటో హోలోహన్‌కేసులో ఈనిబంధననురాజ్యాంగ విరుద్ధమని న్యాయమూర్తులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తన వివరణ కోరకుండానే స్పీకర్ తన శాసనసభ్యత్వం రద్దుపై తెలుగు దేశం శాసన సభ్యుడు గంటా శ్రీనివాస్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో సవాల్ చేయడంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాజ్యాంగంలోని10వ షెడ్యూల్‌లో పొందుపర్చినపార్టీ మార్పిడి నిరోధక బిల్లులో స్పీకర్/ప్రిసైడింగ్ అధికారి ట్రిబ్యునల్‌గా పని చేయాలని కోర్టుపేర్కొంది. అందువల్ల, స్పీకర్ నిర్ణయం (ఇతర ట్రిబ్యునల్ మాదిరిగానే)దుర్మార్గాలు, వక్రబుద్ధి మొదలైన అంశాల ఆధారంగా న్యాయ సమీక్షకు లోబడి ఉంటుందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ బిల్లులో మొత్తం 8 పేరాలు వున్నాయి. ఇందులో నాలుగు పేరాలు పార్టీల విలీనం, పార్టీల విభజన వంటిఅంశాలు వున్నాయి. ఈ మినహాయింపుల నేపథ్యంలోనే ఈ చట్టం బలహీనంగా మారింది. అయితే ప్రిసైడింగ్ అధికారి సభ్యుని సభ్యత్వం రద్దుచేస్తూ ఉత్తర్వులు ఇచ్చేవరకు న్యాయపరమైన జోక్యంఉండదని పేర్కొంది. అంతేకాకుండా ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఒకసభ్యుడిపై ఫిర్యాదు వచ్చిన తర్వాత ఎప్పటిలోగా చర్యను స్పీకర్ ఎంత సమయంలోగా తీసుకోవాలనే అంశపై ఎటువంటి ఆంక్షలు లేవు. నిబంధనలు ఉల్లంఘించిన తమపార్టీ శాసనసభ్యులపై చర్యలు తీసుకోవడంలో స్పీకర్ కాలయాపన చేస్తున్నారంటూ 2015వ సంవత్సరంలో ఒక రాజకీయ పార్టీ తెలంగాణ హైకోర్టుకు వెళ్లగా హైదరాబాద్ హైకోర్టు స్పీకర్ నిర్ణయం విషయంలో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. అందువల్ల కాలయాపనపై కోర్టులో ప్రశ్నించే అవకాశంలేదు. అయితే ఒకసారి తీర్పుచెప్పిన తర్వాత ఆ తీర్పుపై న్యాయ సమీక్ష కోరవచ్చునని సుప్రీం కోర్టు కిహోటో హోలోహన్ కేసులో స్పష్టంచేసింది. ఈ చట్టంలో చర్చించాల్సిన మరో అంశం పార్టీ విభజనకు ఆమోదం తెలపడం. ఒక రాజకీయపార్టీకి చెందిన మొత్తంపార్టీ సభ్యులలో మూడోవంతుమంది బయటకు వచ్చి తమపార్టీలో చీలిక తీసుకువచ్చి ప్రత్యేకపార్టీ లేదా వర్గంగా ఏర్పడినట్టు ప్రకటించే పక్షంలో ఆ సభ్యులకు పార్టీ మార్పిడి నిరోధక చట్టం అమలు కాదు. ఒక మాటలో చెప్పాలంటే రాజకీయ పార్టీలకు చెందిన సభ్యులు విభజన పేరిట పార్టీ మారినప్పటికీ అలాంటి సభ్యులకు మినహాయింపు ఇవ్వడం ద్వారా సామూహిక ఫిరాయింపులను చట్టబద్ధం చేసినట్లవుతుంది. ఉదాహరణకి 1990లో జనతాదళ్ పార్టీ నుంచి 61మంది ఇతర పార్లమెంటేరియన్లు ఏకకాలంలో పార్టీ బయటకువచ్చి కాంగ్రెస్ పార్టీ సభ్యుల సహకారంతో చంద్రశేఖర్ జనతాదళ్ (సోషలిస్టు) పార్టీ పేరుతో ప్రధాన మంత్రి అయ్యారు. ఆనాడు జనతాదళ్ పార్టీలో మిగిలిన 8 మంది పార్లమెంటు సభ్యులకు నాటి లోక్‌సభ స్పీకర్ రబిరే మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడమే కాకుండా విశ్వాసతీర్మానంలో సానుకూలంగా ఓటు చేయలేదని వారిపై అనర్హత వేటు వేసి పదవుల నుంచి తొలగించారు. రాజీవ్‌గాంధీ మరణం అనంతరం ప్రధాన మంత్రి బాధ్యతలు స్వీకరించిన పి.వి.నరసింహారావుకు మద్దతుగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఆనంద గజపతి రాజు, కొలుసు పెద రెడ్డయ్యతోపాటు మొత్తం ఐదుగురు లోక్‌సభ సభ్యులు పార్టీనుంచి బటయకు వచ్చారు. అయినా వారిపై ఎటువంటి చర్యతీసుకోలేకపోయారు. ఇటువంటి సమయంలో స్పీకర్ నిర్ణయం నుండి హక్కుల రక్షణ పొందేందుకు చట్టబద్ధమైన పరిష్కారం అవసరమని పలువురు న్యాయ ప్రముఖులు సూచించారు. ఫిరాయింపుల ఆధారంగా అనర్హతకు సంబంధించిన స్పీకర్‌నిర్ణయమే అంతిమంగా ఉండకూడదని వారు ప్రతిపాదించారు. అటువంటి కేసులను డీల్ చేయడానికి జ్యుడీషియల్ ట్రిబ్యునల్‌కు అధికారం ఇవ్వడం ద్వారా సభ్యులకు న్యాయ సమీక్ష ప్రక్రియను అందుబాటులో ఉంచాలని వారు సిఫార్సుచేశారు. స్పీకర్ నిర్ణయం తీసుకోవడంలో ఎటువంటి కాలపరిమితి లేకపోవడం, సభలో స్పీకర్‌కు తిరుగులేని అధికారాలు వుండటం వంటి అంశాల కారణంగా ఎంతో గొప్పగా చేసిన పార్టీమార్పిడి నిరోధక చట్టం ఆచరణలో నిరుపయోగంగా మారింది. చట్టంలోని ఈ తరహా లొసుగులను రాజకీయపార్టీలు, కొంతమంది సభ్యులు ఉపయోగించుకున్నారు. దీనికితోడు స్పీకర్‌గా నియమితులయ్యేవారు అధికార పార్టీ నుంచి ఎన్నికైనవారు కావడమే కాకుండా, మరల వచ్చే ఎన్నికల్లో కూడా అదే పార్టీ నుంచి పోటీ చేయాల్సి వున్నందున స్పీకర్ నిక్కచ్చిగా వ్యవహరిస్తారని అనుకోవడం నేతి బీరకాయలో నెయ్యిని వెదికినట్లవుతుంది. ●

# ప్రజావాక్కు



## చర్యలు తీసుకోవాలి

**రైతులు,** కార్మికులు తదితర వర్గాలను వడ్డీ వ్యాపారుల, దళారుల కబంధహస్తాల నుండికాపాడి, అవసరం మేరకు ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలనే పవిత్ర ఆశయంతో ఏనాడో ప్రారంభించిన సహకార వ్యవస్థ ఈనాడు రానురాను పతనావస్థకు చేరుకుంటుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సహకార సంఘాలు నష్టాల ఊబిలో మునిగితేలుతున్నాయి. కొన్ని మూతపడ్డాయి. మితిమీరిన రాజకీయ జోక్యంతో రైతులకు, కార్మికులకు, ఇతర వర్గాలకు కల్పతరవుగాఉన్న సహకారరంగంలో క్షీణదశ ప్రారంభమయింది. పవిత్రఆశయంతో ప్రారంభించిన ఈ వ్యవస్థ బలోపేతంకోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## ఆన్‌లైన్ గేమ్స్‌తో నష్టాలు

**ప్రస్తుతం** ఇండియ ఆన్‌లైన్ గేమర్స్‌లో అక్షరాల 43 కోట్లతో రెండవ స్థానంలో ఉంది. ఆన్‌లైన్ ఆటలు ఆడుతున్న యువత ఆఫ్‌లైన్ ఆటలకు దూరమైంది. ఇటీవల కాలంలో ఫ్రీఫైర్, పబ్జీ లాంటి ఆటలను ఆడి మానసిక రోగిగా మారిన వ్యక్తిగురించి, అధికంగా ఆన్‌లైన్ ఆటలు ఆడితే మనుషులు ఇలానేఅవుతారు. మరి ఆటలుఅంటే మనసుకు ఉల్లాసాన్ని, శరీరానికి ఉత్తేజాన్ని ఇవ్వాలి. అంతేగాని ప్రత్యేకమైన ఒత్తిడికి గురి చేయకూడదు. ఈ ఆన్‌లైన్ ఆటలు ఆడి కళ్లు పోగొట్టుకున్నవారు, మానసికస్పృహ పూర్తిగా పోగొట్టుకున్న వారు అనేకం. ఈ ఆటలు ఆడుతూ కుటుంబాలకు దూరమైన వారు ఉన్నారు. ఈ సాంకేతిక యుగంలో పిల్లలు విడియోగేమ్స్ వల్ల ఆనందంగా ఉంటున్నారు అన్నది నిజమే కాని వారు దానికంటే ఎక్కువగా నష్టపోతున్నారు.

- వెంకట నాగేంద్ర మాగంటి, జంగారెడ్డిగూడెం, ప.గోజిల్లా

## ఆక్వాజోన్‌ను అభివృద్ధి చేయాలి.

**భారత** ఆర్థిక వ్యవస్థ నిజంగానే ఉపాధి రహిత వృద్ధివైపు పయనం చేస్తున్నదా నిజంగానే మన వృద్ధిరేట్ ప్రొఫెసర్ రాజ్‌కృష్ణ ప్రతిపాదించిన 3.5 శాతం దాటడం లేదా అనే అనుమానం కలుగుతున్నది. గత యేడాది సప్తర్షి ఇప్పుడేమో వికసిత్ భారత్ ఈ ప్రభుత్వానికి నిజంగా ఉపాధి కల్పించడంపైన అంత ప్రేమఉంటే నిన్నబడ్జెట్‌లో ప్రకటించినఅయిదు ఆక్వాపార్కులను ఉపాధి హామీకి అనుసంధానం చేస్తూ ఆక్వా జోన్‌గా అభివృద్ధి చేయాలి.

-భారత అవినాష్, జనగామ

## ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయండి..

**ఒకప్పుడు** అంటే 1960-70లో ఉద్యోగాలు, విద్యావకాశాల్లో పోటీ ఉండేదికాదు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రైవేట్ కార్యాలయాల్లో, బ్యాంకుల్లో సులభంగా ఉద్యోగాలు లభించేవి. ఆ రోజుల్లో పిలిచి మరీ ఉద్యోగాలు ఇచ్చేవారు. స్కూళ్లు, కాలేజీల్లో అడ్మిషన్ల కోసం కూడా అంతగా కష్టపడవలసి వచ్చేది కాదు. అలానే అప్పట్లో పార్టీలుఎక్కువగా లేకపోవడంతో రాజకీయాల్లోను పోటీ ఉండేది కాదు. నెహ్రూ, ఇందిరాగాంధీలు దేశాన్ని దశాబ్దాల పాటు పాలించారంటే వారితో పోటీపడగల నాయకులు, వారికితగ్గ సమఉజ్జీలు, సమర్థులు లేకపోవడమే కారణం. ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ కూడా ఇలాంటి కారణాలతోనే రాజకీయాలలో నెగ్గుకువస్తున్నారు. తన పార్టీకి ఏకపక్ష విజయాలను అందించగలుగుతున్నారు. అయితే ఇలాజరిగేది కొంత కాలమే. తెలంగాణ శాసన సభ ఎన్నికలలో కెసిఆర్ ఆట కట్టింది. లోక్‌సభ ఎన్నికలలో మోడీ ఆట కడుతుంది. ఎవరి ఆటలైనా సాగేది కొంత కాలమే.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## జాతీయ జెండాలు భద్రపరచాలి

**భారతదేశానికి** స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న అద్భుత సందర్భమైన 2022 ఆగస్టులో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం రూపొందించింది. అందులో భాగంగా భారతీయుల్లో జాతీయవాద భావన మేల్కొల్పాలనే ముఖ్య ఉద్దేశంతో దేశవ్యాప్తంగా జెండాలు పంపిణీ చేసింది. ఆజాదీ కా అమృత్‌మహోత్సవ్ పేరిట దేశమంతా త్రివర్ణ పతాకం రెపరెపలాడేలా ప్రత్యేక చర్యలు తీసుకుంది. జాతీయ జెండాను ఎగురవేయాలన్నా, వేరే ఏ విధంగానైనా త్రివర్ణ పతాకం వాడుకోవాలన్నా కొన్ని నియమాలు కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఆ నియమాల్లో త్రివర్ణ పతాకానికి సరిసమానంగా దానికన్నా ఎంతులో మరే ఇతర జెండాలు ఉండకూడదు. నేల మీద అగౌరవప్రదంగా పడేయరాదు.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## ఒత్తిడి లేని చదువులు కావాలి

చాలా రోజుల నుండి మనకి తెలుగు రాష్ట్రాలలో ఇంటర్ విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడటం, మనందరం చూస్తూనే ఉన్నాం. విద్య కార్పొరేట్ స్థాయిలో పొందుతున్న విద్యార్థులే ఎక్కువగా బలవన్మరణానికి పాల్పడటం జరగటం గమనార్హం. చదువులు ప్రాక్టికల్‌గా ఉండాలి.

-కె.రామారావు, హైదరాబాద్

# పిల్లల్లో పెరుగుతోన్న పోషకాహార లోపం

**ఇస్కా రాజేష్ బాబు**

ఆధునిక ప్రపంచం వివిధ రంగాల్లో శరవేగంగా ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ఒకవైపు అంతరిక్ష ప్రయోగాలు విజయవంతంగా సాగుతున్నా, మరోవైపు ఆకలి కేకలు వినిపిస్తూనే ఉన్నాయి. జనాభాలో చాలామంది తగిన పోషకాహారానికి నోచుకోలేకపోతున్నారు. కొందరు అర్ధాకలితో అలమటిస్తున్నారు. ఇప్పటికీ అక్కడక్కడా ఆకలిచావులు నమోదవుతూనే ఉన్నాయి. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం రోజుకు 1.25 డాలర్లు(సుమారు రూ.89) లేదా అంతకంటే తక్కువ మొత్తం సంపాదన ఉన్నవారిని పేదలుగా పరిగణిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచ జనాభా దాదాపు750కోట్లకు పైగాఉంటే, సుమారు 140కోట్ల మంది రోజుకు కనీసం రూ.89 సంపాదనైనా లేని పేదరికంలో మగ్గుతున్నారని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. ఆహారధాన్యాలను భవిష్యత్అవసరాల కోసం నిల్వ చేసుకునేందుకు తగిన సౌకర్యాలు లేకపోవడం వల్ల చాలా దేశాల్లో దాదాపు 40శాతం మేరకు తిండి గింజలు వినియోగానికి పనికిరాకుండా నాశనమైపోతున్నాయి. ఈ పరిస్థితి ఆకలి సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. యుద్ధపరిస్థితులు, సంఘర్షణలతో అతలాకుతలమవుతున్న దేశాల్లోనూ జనం ఆకలితో అలమటిస్తున్నారు. మరోవైపు మార్కెట్లలో అస్థిరతల వల్ల ఆహార ధాన్యాలు, ప్రధానమైన పంటల ధరలు ఒక్కోసారి విపరీతంగా పెరగడంవల్ల కూడా తాత్కాలికంగా చాలామంది ఆకలితో అలమటించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దేశవ్యాప్తంగా పిల్లల్లో పోషకాహార లోపం పెరుగుతోందని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. నీతిఅయోగ్ విడుదల చేసిన మల్టీ డైమన్షియల్‌పార్టీ ఇండెక్స్ ప్రకారం గుజరాత్‌లో 38.09 శాతం కుటుంబాలకు పోషకాహార లోపంతో బాధ పడుతున్నాయి. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తంప్రదేశ్‌లాంటి వెనుకబడిన రాష్ట్రాలు గుజరాత్ కంటే మెరుగ్గా ఉన్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ప్రకారం పౌష్టికాహారలోపం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో గుజరాత్ నాలుగోస్థానంలో ఉంది. హర్యానా, పంజాబ్, కేరళ కంటే గుజరాత్ వెనుకబడి ఉందని తెలిపింది. ఐదేళ్లక్రితం కంటే ఇప్పుడు పిల్లలు ఎక్కువ



పోషకాహారలోపంతో బాధపడుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వేతాజా గణాంకాలు చెబుతున్నాయి. 2019-20లో సేకరించిన డేటా ఆధారంగా తాజానివేదికను తయారు చేశారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తికి ముందు 22రాష్ట్రాల్లో మాత్రమే ఈ సర్వేజరిపారు. మిగత రాష్ట్రాల్లో లాక్‌డౌన్ ముగిసిన తరువాత సర్వేచేశారు. కాబట్టి ఆ రాష్ట్రాల్లో ఫలితాలు మరింత ఘోరంగా ఉండొచ్చని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే దాహోద్ లాంటి మారుమూల ప్రాంతాల్లో పోషకాహార సమస్య అంతకుముందు నుంచే ప్రారంభమైందని విశ్లేషకులు అంటున్నారు. 2015-16 సర్వేతో పోలిస్తే ఈ జిల్లాలో పిల్లల్లో పోషకాహార సమస్య బాగా పెరిగింది. ఐదేళ్ల కన్నా చిన్నపిల్లల్లో పోషకా హార లోపం44శాతం నుంచి 55శాతానికి పెరిగింది. బరువు తక్కువ పిల్లల శాతం7.8 నుంచి13.4కుపెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఆకలి రాజ్యాలు పెరుగుతున్నాయి. సుమారు 828మిలియన్ల ప్రజలుంటే జనాభాలో 10 శాతంమంది తిండికోసం అలమటిస్తున్నారు. ప్రతి రాత్రి ఖాళీకడుపుతో నిద్రకు ఉపక్రమిస్తున్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆకలి బాధితుల సంఖ్య 46మిలియన్లు ఎగబాకినట్లు యునైటెడ్ నేషన్స్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ లెక్కలుచెబుతున్నాయి. ఇందులో ఆందోళనకరమైన విషయం ఏమిటంటే ఆకలితో బాధపడుతున్న వారిలో మూడింట రెండవ వంతు మంది మహిళలు సుమారు 80 శాతంమంది వాతావరణ మార్పులకు గురయ్యేప్రాంతాల్లో నివసిస్తున్నారు. ఆకలి అనేది పేదరికంతో ముడిపడి ఉన్న సమస్య. చాలా మంది ప్రజలు ఆకలితో మగ్గిపోవడానికి పలు కారణాలున్నాయి. ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పులు, సంఘర్షణలు, పేదరికం, పోషకాహారం లేకపోవడం ఇలాంటివన్నీ ఆకోవలోకివస్తాయి. ఎక్కువ కాలం ఆకలితో జీవించడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా చిన్నారుల్లో శారీరక, మేధోపరమైనలోపాలు ఉత్పన్నమవుతాయి. రోజువారీ ఆహారంలో తీసుకోవాల్సిన ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ తక్కువ క్యాలరీల్లో తీసుకోవడాన్ని పోషకాహార లోపంగా పరిగణిస్తారు. 2018 వరకు ఆకలి సూచిలో తగ్గుదల కనిపించింది. అయితే 2019-2021మధ్యకాలంలో పోషకాహార లోపంతో బాధపడే వారి సంఖ్య150 మిలియన్లు పెరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఆహార వస్తువుల ధరలుకూడా పెరిగాయి. అయితే వీటి పెరుగుదల ఒక్కోదేశంలో ఒక్కోరకంగాఉంది. ఆహార సంక్షోభంపై 2023లో ప్రచురించిన గ్లోబల్ రిపోర్ట్‌లో 258 మిలియన్ల ప్రజలు ఆకలితో బాధపడుతున్నట్లు వెల్లడైంది. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఉమ్మడిపౌరస్మృతి అమలుకు ఉత్తరాఖండ్ చొరవ!



**డెహ్రాడూన్, ఫిబ్రవరి 4:** అయోధ్యలో రామమందిర నిర్మాణం పూర్తికావడంతో ఇక ఉమ్మడి పౌర స్మృతిపై బిజెపి దృష్టిసారించింది. బిజెపి పాలితరాష్ట్రాలు ఇపుడు ఆదిశగా ముందుకు పోతున్నాయి. యుసిసి విదివిధానాల రూప కల్పనకు ఏర్పాటయిన ఐదుగురు సభ్యుల కమిటీ ఉత్తరాఖండ్‌ప్రభుత్వానికి ముసాయిదాను అంద చేసింది. ఈ నివేదికలో పలు కీలక అంశాలు న్నాయి. బహుభార్యాత్వం, బాల్యవివాహాలపై నిషేధం, అన్ని మతాలకు చెందిన అమ్మాయిలకు ఒకేవిధమైన వివాహ వయసు, విడాకులకు సంబంధించి ఒకే తరహా నిబంధనలు ఇందులో ఉన్నాయి.

సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ రంజనా ప్రకాశ్ దేశాయ్ నేతృత్వంలోని ఐదుగురుసభ్యుల కమిటీ సమర్పించిననివేదికను ఈనెల ఆరవ తేదీ అసెంబ్లీముందుంచుతామని ముఖ్యమంత్రి పుష్కరసింగ్‌ధామి తెలిపారు. యుసిసి ముసాయిదా బిల్లు ఆమోదం కోసం సోమవారంనుంచి నాలుగురోజులపాటు అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు కొనసాగిస్తోంది. ఆమోదం పొంది అమలులోకి వస్తే యుసిసి తీసుకువచ్చిన తొలిరాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలుస్తుంది. ఈ ముసాయిదాను ఉత్తరాఖండ్‌ప్రభుత్వం అధికా రికంగా విడుదలచేయలేదు. ఇందుకు సంబంధిం చిన కొన్ని అంశాలు బయటకు వచ్చాయి. మహి ళలు, పురుషులకు సమాన వారసత్వ హక్కులు వివాహాల రిజిస్ట్రేషన్ తప్పనిసరి. ఒకవేళ రిజిస్ట్రేషన్ చేసుకోని జంటలకు ప్రభుత్వంనుంచి ఎలాంటి సౌకర్యాలు ఉండవు. పెళ్లిళ్ల నమోదుకు గ్రామస్థాయిలోనే ఏర్పాట్లు జరుగుతున్నాయి. వివాహవయసు పెంచడంవల్ల పట్టభద్రులు కాగలుగుతారని దత్తత హక్కులు ప్రతి ఒక్కరికీ ఉంటాయని ముస్లిం మహిళలకూ ఇవి వర్తి స్తాయని దత్తతప్రక్రియను కూడా సరళీకరిస్తారని తెలుస్తోంది. వీటితోపాటే హలాల్, ఇద్దత్‌పద్ధతు లపై నిషేధం ఉంటుంది. సహజీవనం చేస్తున్న వారు ఆమేరకు డిక్లరేషన్ ఇవ్వాలి. ముసాయి దాప్రతిలో జనాభా నియంత్రణ అంశాన్ని మాత్రం చేర్చలేదు. అన్ని వర్గాలు ఇకపై కోర్టుల నుంచే విడాకులు పొందాలి.

తల్లితండ్రులమధ్య వివాదం నడుస్తుంటే వారి పిల్లలను అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలకు అప్పగిస్తారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే భార్యకు అందే పరిహారంలో మృతుడి తల్లితండ్రులకూ వాటా ఉంటుంది. ఒకవేళ భార్య మరోవివాహంచేసుకున్నా మొదటిభర్త మరణం వల్ల అందేపరిహారం ఆతడి తల్లితండ్రులకు వాటా ఇవ్వాలి.

ఒకవేళ భార్యచనిపోతే ఆమె తల్లితండ్రులను చూసుకునేవారు లేకపోతే భర్తే ఆబాధ్యతను తీసుకోవాలి. అయితే జనాభాలో 3శాతంగా ఉన్న ఎస్టీలను యూసిసి పరిధినుంచి మనిహా యిస్తారు. ఈ ముసాయిదాలో మార్పులు చేర్పులు జరిగే అవకాశం ఉంది.



## లడక్‌కు రాష్ట్రహోదాకోసం భారీగా నిరసన

**లేహ్, ఫిబ్రవరి 4:** కేంద్రపాలితప్రాంతం లడక్ స్తంభించింది. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలు ప్రకారం రాష్ట్రహోదా, రాజ్యాంగ రక్షణ కోరుతూ వేలాదిమంది భారీప్రదర్శనకు దిగారు. లేహ్ అపెక్స్ కౌన్సిల్, కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ సంయుక్తంగా ఈ నిరసన చేపట్టాయి. లడక్‌కు రాష్ట్రహోదాతో పాటు రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలును అమలు చేయడం, లేహ్, కార్గిల్ జిల్లాలకు ప్రత్యేక పార్లమెంటు స్థానాలను డిమాండ్‌చేస్తూ గడ్డకట్టే ఉష్ణోగ్రతలను సైతం లెక్కచేయకుండా వేలాదిమంది పురుషులు మహిళలు వీధుల్లోకి వచ్చారు. లేహ్ అపెక్స్ కౌన్సిల్, కార్గిల్ డెమొక్రటిక్ అలయన్స్ ప్రతినిధులతో రెండో విడత చర్చలు జరపాలని కేంద్రంన ప్రకటించినప్పటికీ ఆందోళనకు దిగడం గమనార్హం. లడక్ ప్రజల డిమాండ్లను పరిష్కరిం చేందుకు ఇప్పటికే హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ నాయకత్వంలో ఉన్నతస్థాయి కమిటీని కేంద్రం ఏర్పాటుచేసింది. కేంద్రపాలిత ప్రాంతంలో అంతులేని బ్యూరోక్రాటిక్‌పాలనలో జీవించలేరని, పూర్తి రాష్ట్రహోదాలో ఎన్నుకున్న ప్రతినిధులు మాత్రమే తమ డిమాండ్‌ను నెరవేర్చగలరని స్పష్టంచేసారు.

గత డిసెంబరులో కేంద్రం మొదటి సమావేశాన్ని లడక్‌లో నిర్వహించింది. లేహ్‌కార్గిల్‌లోని రెండు కౌన్సిళ్ల డిమాండ్‌ను అందించాలని కోరింది. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేకహోదా కల్పించే రాజ్యాంగంలోని 370వ అధికరణాన్ని 2019 ఆగస్టు5న రద్దుచేసిన కేంద్ర ప్రభుత్వం రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించింది. లడక్, జమ్ముకాశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజిం చడం రెండేళ్లలోనే అక్కడప్రజలు వ్యతిరేకిం చారు. కేంద్రప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ లేహ్, కార్గిల్ అలయన్స్ సంయుక్తపోరాటానికి దిగాయి. 370వ అధికరణంవల్ల సంక్రమించిన తమభూమి, ఉద్యోగాలు, ప్రత్యేక గుర్తింపు పరిరక్షణకు రాష్ట్రహోదా రాజ్యాంగ హామీలను డిమాండ్‌చేస్తూ అనేకనిరసనలు కొనసాగాయి.



## చిలీ అడవుల్లో ఆగని జ్వాలలు

### 46 మంది మృతి.. వేలాది మందికి గాయాలు

**వినాడెల్ మార్, ఫిబ్రవరి 4:** అధిక ఉష్ణోగ్రతల నేప థ్యంలో చిలీలో చెలరేగిన మంటలు ఆగడం లేదు. ఇప్పటివరకు కనీసం 46 మంది మృతి చెందినట్లు అధ్యక్షుడు బోరిక్ గాబ్రియెల్ శనివారం వెల్లడించారు. వేలాదిమంది గాయపడి నట్లు తెలిపారు. వీరిలో కొందరి పరిస్థితి విష మంగా ఉన్నట్లు చెప్పారు. దాదాపు 1,100 ఇళ్లు మంటల్లో కాలిబూడిదైనట్లు తెలిపారు. వాల్ప రైజో ప్రాంతంలో మంటలు పెద్ద ఎత్తున చెలరే గుతున్న నేపథ్యంలో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని ప్రజలను అప్రమత్తం చేశారు.

సహాయక చర్యలు చేపడుతున్న వారికి సహకరించాలని బోరిక్ విజ్ఞప్తిచేశారు. మంటలు చాలా వేగంగా విస్తరిస్తున్నాయని.. వాటిని అదుపు చేసేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలించడం లేదని తెలిపారు. అధిక ఉష్ణో గ్రతలు, బలమైన గాలులు, స్వల్పతేమ.. పరిస్థి తులను మరింత దయనీయంగా మారుస్తున్నా యని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ మధ్య, దక్షిణ ప్రాంతాల్లో దాదాపు 92 కార్చిచ్చులు చెలరేగినట్లు మంత్రి కరోలినా వెల్లడించారు. మంటలు తీవ్రత అధికంగా ఉన్న వాల్పరైజో ప్రాంతం నుంచి ఇప్పటికే వేలాది మందిని పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు.

## హేమంత్‌సోరెన్‌పై సొంత ఎమ్మెల్యే ధిక్కార స్వరం



**రాంచి, ఫిబ్రవరి 4:** జార్ఖండ్‌లో ఐదోతేదీ సోమవారం విశ్వాసపరీక్ష జరగ నున్న నేపథ్యంలోసొంతపార్టీ ఎమ్మెల్యేల్లో ధిక్కారస్వరం వినిపిస్తోంది. ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 47 మంది ఎమ్మెల్యేల మద్దతు తమకు ఉందని హేమంత్ సోరెన్‌కు చెందిన జార్ఖండ్ ముక్తిమోర్చా సంకీర్ణ కూటమి అంటోంది. సోరెన్‌ను ఈడీ అరెస్టుచేసిన క్రమంలో తదుపరి సీఎంగా ప్రమాణ స్వీకారంచేసిన చంపై సోరెన్ వెంట 47 మంది ఎమ్మెల్యేలు నిలు స్తారని చెపుతోంది.అయితే విశ్వాసపరీక్షకు సరిగ్గా ఒకరోజు ముందు మాజీ సిఎం హేమంత్‌సోరెన్‌పై జెఎంఎంకు చెందిన ఎమ్మెల్యే లోబిన్ హెంబ్రోమ్ కీలక వ్యాఖ్యలుచేసారు. తనసలహాను పట్టించుకోకపోవడం వల్లేనే హేమంత సోరెన్ జైలుపాలయ్యారని వ్యాఖ్యలుచేసారు. సాహిబ్‌గంజ్ జిల్లాలోని బోరియో స్థానం ఎమ్మెల్యే అయిన హెంబ్రోమ్ మాట్లాడుతూ 2019 అసెంబ్లీ ఎన్నికలవేళ ఛోటా నాగ్‌పూర్ టెనెన్సీ చట్టం,సంతాల్ పరగణాల టెనెన్సీ చట్టం అమలుచేస్తామని జెఎంఎం మేనిఫెస్టోలో హామీ ఇచ్చింది. గిరిజనుల భూమి హక్కులను కాపాడతామని మాటిచ్చారు. అయితే అధికా రంలోకి వచ్చాక వాటిఅమలును హేమంత్‌సోరెన్ మరిచిపోయారు. పంచా యతీ షెడ్యూలుప్రాంతాలకు పొడిగింపు చట్టం 1996అనే కేంద్ర చట్టం కూడా అమలుకు నోచుకోలేదు. ఇలాప్రతి హామీని హేమంత్ విస్మ రించారని హెంబ్రోమ్ అన్నారు.

హేమంత్‌షోరెన్ వైఖరివల్లే తప్పనిపరిస్థితుల్లో తాము జార్ఖండ్ బచావో మోర్చాను ఏర్పాటుచేసామన్నారు. గిరిజనుల భూముల వ్యవహారంలో చాలా అక్రమాలు జరిగాయి. కొందరు ఐఎఎస్ అధికారుల ప్రమేయం కూడా ఉంది. ఛోటానాగ్‌పూర్ టెనెన్సీచట్టంను అమలుచేయకపోవడంతోనే ఇదంతా జరిగింది. ఇప్పుడు ఒక్కరొక్కరుగా జైలుకు వెళుతున్నారు. చివరికి మన మాజీ ముఖ్యమంత్రిని కూడా జైలుకు తీసుకెళ్లారని జెఎంఎం ఎమ్మెల్యే లోబిన్ హెంబ్రోమ్ కీలక వ్యాఖ్యలుచేసారు. త్వరలోనే జెఎంఎంనుంచి హెంబ్రోమ్ వైదొలిగే అవకాశం ఉందని అందుకే ఇంతధైర్యంగా హేమంత్ సోరెన్‌పై విమర్శలుచేస్తున్నారని జాతీయ మీడియాలో కథనాలు వస్తు న్నాయి. కాగా చంపై సోరెన్‌కు మద్దతుగా సంతకంచేసిన ఎమ్మెల్యేల జాబితాలో హెంబ్రోమ్‌కూడా ఉన్నారని జెఎంఎం ప్రధాన కార్యదర్శి సుప్రియోభట్టాచార్య వెల్లడించారు.

## కేజ్రీవాల్‌కు ఢిల్లీక్రైమ్‌బ్రాంచ్ నోటీసులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** ఆప్ ఎమ్మెల్యేలను కొనుగోలుచేసేందుకు బిజెపిప్రయత్నిస్తోందన్న ఆరోపణలకేసు దర్యాప్తులోభాగంగా సీఎం కేజ్రీవాల్‌కు ఢిల్లీ క్రైమ్‌బ్రాంచ్‌పోలీసులు శనివారం నోటీసు అందచేసారు. ఆరోపణలకు సంబంధించి మూడురోజుల్లోగా సమాధానం ఇవ్వాలని అందులోపేర్కొన్నారు. అంతకుముందు ముఖ్య మంత్రి నివాసం వద్ద సుమారు ఐదు గంటల హైడ్రామా చోటుచేసుకుంది. మే ఆయనకు నోటీసు అందచేశాం. ఆయన మూడురోజుల్లోగా లిఖితపూర్వకంగా బదులివ్వాలని ఒక పోలీస్ అధికారి తెలిపారు. బిజెపి నేతలు సంప్రదిం పులు జరిపిన ఆప్ శాసనసభ్యుల పేర్లను వెల్ల డించాల్సిందిగా కూడా క్రైమ్‌బ్రాంచ్ సిబ్బంది కేజ్రీవాల్‌ను కోరారు. అదే సమయంలో నోటీ సును ముఖ్యమంత్రి నివాసంలోని అధికారులకు అందచేసినట్లు పోలీసు వర్గాలుచెపుతున్నాయి. అంతకుముందు ముఖ్యమంత్రి నివాసంలోని అధికారులకు అందచేసినట్లు పోలీసువర్గాలు చెపు తున్నాయి. ముఖ్యమంత్రి నివాసానికి క్రైమ్ బ్రాంచ్ అధికారులు వెళ్లగా అక్కడ హైడ్రామా చోటుచేసుకుంది. ఏచట్టం ప్రకారం సిఎంకు వ్యక్తి గతంగా నోటీసు అందచేయాలని భావిస్తున్నారని ఆప్ నేతలు పోలీసులను నిలదీసారు. సమన్లకు కేజ్రీవాల్ స్పందించడంలేదని మద్యంకేసులో ఇడి అధికారులు కోర్టుకు నివేదిక ఇచ్చారు. నగదు అక్రమ చెలామణి వ్యవహారంలో ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు సమన్లుజారీచేసినా ఆయన విచారణకు హాజరుకావడంలేదని పేర్కొంటూ న్యాయస్థానంలో ఇడి ఫిర్యాదుచేసింది. ఈ మేరకు అదనపు చీఫ్ మెట్రోపాలిటన్‌మేజిస్ట్రేట్ దివ్య మల్హోత్ర ఎదుట ఫిర్యాదు దాఖలుచేయగా తదుపరి విచారణ ఈనెల ఏడుకు వాయిదా పడింది.

# తమపార్టీలో చేరాలని బిజెపి ఒత్తిడి

## మరోసారి కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** భారతీయ జనతాపార్టీ తమ పార్టీలోకి చేరాలని నాపై ఒత్తిడిచేస్తోందని, అయితే తాను ఖరాఖండిగా వచ్చేదేలేదని తేల్చి చెప్పానని ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కొత్త వాదనను తెరపైకి తెచ్చారు. తమ పార్టీ ఎమ్మెల్యే లను కొనుగోలుచేసేయాలని ఎప్పటినుంచో బిజెపియత్నిస్తోందని ఆయన ఆరోపించారు. ఆదివారం ఢిల్లీపోలీసులు క్రైమ్‌బ్రాంచ్ సిబ్బంది కేజ్రీవాల్‌కు ఢిల్లీలో నోటీసులు అందచేసారు. అలాగే ఆప్ మంత్రి అతిషికి కూడా ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నోటీసులు జారీచేసారు. ఈ ఆరోపణలపై తమకు వివరాలివ్వాలని లేని పక్షంలో శిక్షార్హమైన నేరంగా పరిగణిస్తామని పోలీసులు నోటీసుల్లోపేర్కొన్నారు. కేజ్రీవాల్ తనపై బిజెపి చేస్తున్న దాడులకు సంబంధించి ఈ ఒకేఒక్క ప్రసంగంతోనే సరిపెట్టారు. ఢిల్లీలోని రోహిణిలో ఒకపాఠశాలభవనం ప్రారంభోత్సవం సందర్భంగా కేజ్రీవాల్ బిజెపి వైఖరిపై మండిపడ్డారు. వారేది చేయాలనిభావిస్తే అదిచేసేస్తారని, అదేమీ జరగదని తానెవ్వరికీ తలొగ్గేప్రసక్తేలేదని కేజ్రీవాల్ ప్రకటించారు. వారు బిజెపిలోకి రావాలని మీకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని పదేపదే ఒత్తిడి తెచ్చారని, అది ఎప్పటికీ వీలుకాదని వారికి స్పష్టంచేసా నన్నారు. వారు క్షమించడానికి మేమేమీ నేరాలు, ఘోరాలు, పెద్దపెద్ద తప్పులు చేయలేదని అన్నారు. పాఠశాలలు, ఆసుపత్రులు, క్లిని క్కులు, రోడ్ల అభివృద్ధికోసం మేం కృషిచేస్తు న్నామని కేజ్రీవాల్ చెప్పారు. కేజ్రీవాల్, అతిషి చేస్తున్న ఆరోపణలపై మూడురోజుల్లోపు తమకు వివరణ ఇవ్వాలని క్రైమ్‌బ్రాంచ్‌పోలీసులు నోటీ సుల్లో కోరారు. గతనెల 27వ తేదీ కేజ్రీవాల్, అతిషి ఇద్దరూ కూడా బిజెపి తమ ఎమ్మెల్యేలను కొనుగోలుకు కుట్రలుచేస్తోందని, తమ ఎమ్మె ల్యేలు ఒక్కొక్కరికీ 25 కోట్లు చొప్పున ఇచ్చేం దుకు ఆశలు చూపిస్తున్నారని, అంతేకాకుండా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇచ్చే గ్యారంటీలు కూడా ఇస్తున్నారని ఆరోపించిన సంగతి తెలి సిందే. అయితే బిజెపి ఈఆరోపణలను ఖండిం చింది. నిరాధారమని, తప్పుడు ఆరోప ణలని కొట్టిపారేసింది. ముఖ్యమంత్రి చేస్తున్న ఆరోపణ లకు ఆధారాలివ్వాలనిడిమాండ్‌చేసింది. ఇందుకు సంబంధించి కేజ్రీవాల్,మంత్రికి క్రైమ్ బ్రాంచ్ అధికారులు ప్రశ్నావళిని కూడా పంపించారు.




## కాశ్మీర్‌లో పెద్ద ఎత్తున కురుస్తున్న మంచు

### వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం

**శ్రీనగర్, ఫిబ్రవరి 4:** కాశ్మీర్‌లోయలో కురుస్తున్న భారీ హిమపాతం వల్ల ఆదివారం కాశ్మీర్‌నుంచి దేశంలోని ఇతర ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. విమానసర్వీసులు తాత్కా లికంగా రద్దుచేసారు. ఇప్పటికే నాలుగు విమానాలను రద్దుచేసిన ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా మిగిలిన షెడ్యూల్డ్ విమానాలను స్టాండ్‌బైలో ఉంచారు. గత రాత్రి మంచు కురవడం వల్ల మెల్లగా ప్రారంభం కాగా ఉదయం కాసేపు ఆగింది. రన్‌వేను క్లియర్‌చేసి విమానాలనుప్రారంభించాలనుకునేసమయానికి మళ్లీ మంచుకురవడం మొదలైందని అధికారులు తెలిపారు. ప్రస్తుతం కాశ్మీర్‌లోని ఎత్తయిన ప్రాంతాల్లో తెల్లవారుఝామునుంచి మంచు కురుస్తోంది. శ్రీనగర్‌జమ్ము జాతీయ రహదారిపై వరుసగా మూడోరోజు అనేకచోట్ల మంచుపేరుకు పోవడంతోపాటు కొండచరియలు విరిగిపడు తుండటంతో రోడ్ల క్లియరెన్స్ పనులు జరుగు తున్నాయి. రోడ్లపైనుంచి మంచును తొలగించేం దుకు ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

## ఆర్మీయూనిఫామ్‌ల అక్రమ అమ్మకాలపై దాడులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** సైన్యానికి యుద్ధంలో ఉపయోగపడేలా ప్రత్యేకంగా డిజిటల్ టెక్నాలజీ సాయంతో సిద్ధంచేసిన యూనిఫామ్‌లను పోలిన దుస్తుల విక్రయాలపై దాడులు ప్రారంభించారు. పూణె, అహ్మద్‌నగర్‌లలోని భింగర్ క్యాంప్‌పోలీస్‌స్టేషన్ పరిధిలో తనిఖీలుచేపట్టారు. దక్షిణ కమాండ్ సైనిక ఇంటెలిజెన్స్ విభాగం సాయంతో పోలీసులు వీటిని నిర్వహించారు. 40 నకిలీ యూనిఫామ్‌లను స్వాధీనంచేసుకుని ఒకరిని అదుపులోకి తీసుకు న్నారు. నిందితుడు నాసిక్‌జిల్లా వాసి. ఎలాంటి లైసెన్సులు లేకుండా వీటిని కొనుగోలుచేసినట్లు తెలిపాడు. దీనితో కేసునమోదుచేసి దర్యాప్తుచేపట్టారు. 2022 జనవరి 15న భారత సైన్యంకోసం సరికొత్త యూనిఫామ్‌ను ఆవిష్క రించారు. దీనిని డిజటల్‌టెక్నాలజీ సాయంతో తయారుచేసారు. ప్రస్తుతం ఉన్న యూనిఫామ్‌ను దీనితోభర్తీచేస్తున్నారు. ఈ వస్త్రం తేలిగ్గా బలంగా గాలి ఆడేట్లు నిర్వహణకు తేలిగ్గా ఉండేట్లు తయారుచేసారు. ఈ యూని ఫామ్ డిజైన్‌పై సైన్యానికి పదేళ్లపాటు మేధోసంపత్తి హక్కులున్నాయి. ఇప్పటికే 50 వేల జతలు క్యాంటీన్‌స్టోర్ డిపార్టుమెంట్‌కొనుగోలుచేసింది. వీటిని సరైన విధానంలో కుట్టేలా ఆర్మీ పౌర దర్జీలకు శిక్షణ శిబిరాలుకూడా నిర్వహిస్తున్నారు. బహిరంగ మార్కెట్‌లో సైనిక దుస్తులు ఎలాంటి అనుమతులు లేకుండా విక్రయించేవారిని నిరోధించేందుకే తాజాగా దాడులుచేసినట్లు అధికారులు తెలిపారు.

## మాస్కో భారత దౌత్య కార్యాలయంలో పాకిస్థాన్ గూఢచారి మేరఠ్‌లో అరెస్టు

**లక్నో, ఫిబ్రవరి 4:** భారత్-రష్యా వ్యూహాత్మక సంబంధాలపై పాకిస్థాన్ నిఘా పెట్టింది. ఏకంగా మాస్కోలోని భారత దౌత్య కార్యాల యంలో ఐఎస్ఐ తన గూఢచారిని నియమిం చింది. తాజాగా అతడిని యుపి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ మేరఠ్‌లో అదుపులోకి తీసుకుంది. నిందితుడిని సతేందర్ సివాల్‌గా గుర్తించింది. అతడు విదేశాంగ శాఖలో మల్టీ టాస్కింగ్ స్టాఫ్‌గా పనిచేస్తున్నాడు. భారత విదేశాంగ శాఖలో ఒక ఐఎస్ఐ ఏజెంట్ చొర బడ్డాడని రహస్య సమాచారం అందడంతో ఎటిఎస్ అప్రమత్తమైంది. అతడు భారత సైన్యానికి సంబంధించిన సున్నితమైన సమా చారాన్ని పాక్ నిఘా సంస్థకు అందజేస్తున్నా డని.. ప్రతిగా డబ్బు తీసుకొంటున్నట్లు పసిగట్టింది. ఈ సమాచారం భారత్‌కు భారీ ముప్పుగా పరిణమించే ప్రమాదం ఉందని అధికారులుపేర్కొన్నారు. నిందితుడు సతేందర్‌ది హాపూర్ జిల్లా షమహిద్దు యూన్‌పుర్‌గా గుర్తించారు. అతడు మాస్కోలోని కార్యాల యంలో 2021 నుంచి ఇండియా బేస్డ్ సెక్యూరిటీ అసిస్టెంట్‌గా (ఐబిఎస్ఎ)గా బాధ్య తలు నిర్వహిస్తున్నాడు. పాక్ గూఢచర్య నెట్ వర్క్‌లో అతడు కీలకవ్యక్తని అధికారులు చెబుతు న్నారు. తన హోదాను అడ్డం పెట్టుకుని అతడు ముఖ్యపత్రాలనుసంపాదించాడు. వీటిల్లో రక్షణ, విదేశాంగ శాఖ నిర్ణయాలు, సైన్యం రోజువారీ కదలికలు వంటి వివరాలున్నాయి. ఈ క్రమంలో అతడు కొందరు భారత అధికారులకు లంచాలు కూడా ఆశ చూపాడు. ఈ సమాచారాన్ని పాక్ లోని ఐఎస్ఐ ప్రతినిధులకు చేర్చాడు. అతడి కదలికలపై నిఘా పెట్టిన తర్వాతే ఎటిఎస్ అధికారులు మేరఠ్‌లో విచారణకు పిలిపించారు. అడిగిన ప్రశ్నలకు అతడు సరైన సమాధానాలు ఇవ్వలేదు. చివరికి తాను పాక్‌కు గూఢచర్యం చేస్తున్నట్లు అంగీకరించారు.

## రష్యాఆక్రమిత నగరంపై ఉక్రెయిన్ దాడులు

### బేకరీ ధ్వంసం, 28 మంది మృతి

**క్యీవ్, ఫిబ్రవరి 4:** రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ నగరంలోని లిసిచాన్స్క్‌లో ఉక్రెయిన్ దాడుల్లో ఒక బేకరి ధ్వంసం అయిందని, కనీసం 28 మందివరకూ చనిపోయినట్లు రష్యా అధికారులు వెల్లడించారు. మరో పదిమందిని ధ్వంసం అయిన బేకరి శిథిలాలనుంచి వెలికి తీసినట్లు తెలిపారు. అయితే ఉక్రెయిన్‌పరంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. రష్యా, ఉక్రెయిన్‌లు రెండూ కూడా సుదూర ప్రాంత క్షిపణులతోనే దాడులు చేసుకుంటున్నాయి. 1500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలనను సైతం ఛేదించే విధంగా దాడులు జరుగుతున్నాయి.

## బాలియాలో సామూహిక వివాహాల కుంభకోణం



**బాలియా( ఉత్తరప్రదేశ్), ఫిబ్రవరి 4:** సామూహిక వివాహాల పేరిటభారీఎత్తున అవినీతి కుంభకోణాన్ని పోలీసులు వెలికి తీసారు. 15 మందితో పాటు ఇద్దరుప్రభుత్వ అధికారులు సిబ్బందినికూడా యుపి పోలీసులు అరెస్టుచేసారు. ఒకే ఒక్క ఆధారంతో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి వీరందరినీ పట్టుకున్నారు. ఒక విడియో బయటకు రావడం ఆ విడియోలో వధూవరులు దండలు మార్చుకోడానికి బదులు కేవలం వధువు మాత్రమే దండలు తమకు తామే వేసుకోవడం సోషల్‌మీడియాలో వైరల్ అయింది. అలాగే పెళ్లికుమారులుగా దుస్తులుధరించినవారు వారి ముఖాలను రంగు దుస్తులతో కప్పేసుకుని వచ్చినట్లు తెలుస్తోంది. గతనెల 25వ తేదీ యుపిలోని బాలియా జిల్లాలో ఈ సామూహిక వివాహాలుజరిగాయి. ఈకార్యక్రమంలో సుమారు 568 మంది జంటలు పెళ్లిచేసుకున్నారని, అయితే వీరిలో అనేకమందికి వధూవరులుగా నటించినందుకు కొంత సొమ్ములిచ్చినట్లు వెలుగులోకి వచ్చింది. ఐదు వందలరూపాయలనుంచి రెండువేల రూపాయలవరకూ వధూవరులుగా వచ్చినవారికి చెల్లించారని స్థానికుడు విమల్‌కుమార్‌పాథక్ చెప్పారు. 19 ఏళ్ల యువకుడు ఎన్డీటీవీతో మాట్లాడుతూ పెళ్లికుమారుడుగా నటించేందుకు సొమ్ములిస్తామని వచ్చారని, తాను ఆపెళ్లిళ్లు చూద్దామని అక్కడకు వెళ్లానన్నాడు. వాళ్లు నన్ను అక్కడ కూర్చోమని చెప్పారని, మేంనీకు డబ్బులిస్తామని చెప్పారని, నాలాగే అనేకమందిని తీసుకొచ్చారన్నాడు. ఈ సామూహిక వివాహాల కార్యక్రమానికి బిజెపి ఎమ్మెల్యే కేత్కిసింగ్ ముఖ్య అతిథిగా వచ్చారన్నారు. రెండురోజుల ముందు తనకు చెప్పారని తనకు ఏదో జరుగుతుందన్న అనుమానం వచ్చిందని, అందుకే తాను పూర్తి విచారణచేయాలని కోరినట్లు ఎమ్మెల్యే చెప్పారు.

ప్రభుత్వ వెబ్‌సైట్‌ప్రకారంచూస్తే ప్రభుత్వం ఈ పథకం కింద 51వేల రూపాయలు ఇస్తోందని, ఈమొత్తంలో 35 వేల రూపాయలు బాలికకు, పదివేల రూపాయలు పెళ్లి సామగ్రి కొనుగోలుకు ఇస్తారని, ఆరువేల రూపాయలు ఈకార్యక్రమానికి ఖర్చులుగా చెల్లిస్తారని చెప్పారు. నిందితుల ఖాతాల్లోకి సొమ్ములు బదిలీకాకముందే ఈ కుంభకోణం వెలుగుచూసిందని, వెంటనే ముగ్గురుసభ్యుల కమిటీకి నివేదించి విచారణచేయాలని, అందరు లబ్దిదారులను పరిశీలనచేయాలని ఆదేశించామన్నారు. పూర్తి విచారణ నివేదిక అందేంతవరకూ లబ్దిదారులకు ఎలాంటి లబ్ది అందదని సొమ్ములు కూడా నిలిపివేసినట్లు అధికారులు చెప్పారు.

## మీలో మహిళా విలేకరులు లేరెందుకు?

### మీడియాకు అఖిలేష్ యాదవ్ వింతప్రశ్న



**లక్నో, ఫిబ్రవరి 4:** మహిళా సర్పంచ్ స్థానంలో ఆమె బంధువు ఒకరు హాజరుకావడంపై మీడియా అడిగినప్రశ్నలకు సమాజ్‌వాదిపార్టీ అధినేత అఖిలేష్‌యాదవ్ అసహనం ప్రకటిం చారు. తాజాగా ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకి జిల్లా బల్హర పంచాయతీలో ఉత్తమ విద్యార్థులకు లాప్‌టాప్‌ల పంపిణీచేపట్టారు. దీనిని స్థానిక సర్పంచ్ షబానా ఖాతూన్ నిర్వహించాల్సి ఉంది. కానీ కార్యక్రమం మొదలుకాగానే ఆమె అదృశ్యం అయింది. ఆమెభర్తసోదరుడు ఆయాజ్ ఖాన్ కార్యక్రమానికి వచ్చాడు. అక్కడ ఏర్పాటు చేసిన బోర్డులపై కూడా ఆమెపేరులేదు. ఆయాజ్ పేరుంది. పక్కనే ఛైర్మన్ అని రాసిఉంది. నిజా నికి ఆమె ఏనాడూ పంచాయతీ సమావేశాలకు కార్యక్రమాలకు హాజరుకాలేదు. ఆమెభర్త సోద రుడే మొత్తం చూసుకునేవాడు తాజాగా లాప్‌ట్యాప్‌ల పంపిణీ కార్యక్రమంలో పాలొనగనేందుకు అఖిలేష్‌యాదవ్ వచ్చారు. మహిళా సర్పంచి గైర్హాజరుపై ఆయన్ను మీడియా ప్రతి నిధులు అడిగినప్రశ్నలకు ఛలోక్తులు విసిరారు. ఇదేమైనా కొత్తా చాలామంది సర్పంచులభర్తలు ఇక్కఉన్నారు. ఇది నిజంగా ఒక సమస్యే. నేనొక ప్రశ్న అడుగుతా. మీ రిపోర్టర్లలో అందరూ పురు షులే ఎందుకున్నారని ఎదురుప్రశ్నించారు. దీనితో ఆయన మద్దతుదారులు కేరింతలు కొట్టారు. మీఛానల్‌లో మహిళా రిపోర్టరు లేకపోతే ఎవరిని పంపిస్తారు? అంటూ మరోవిలేకరిని ప్రశ్నించారు. తాను వారిప్రశ్నకుసమాధానం మాత్రమే ఇస్తున్నట్లు అఖిలేష్ చెప్పి అక్కడినుంచి

## కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ కుమార్తెపై కేసు




**లక్నో, ఫిబ్రవరి 4:** ఒక వర్గం మనోభావాలు దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేశారని కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ కుమార్తె సురన్యాపై కేసు నమోదైంది. అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణప్రతి ష్ఠను ఉద్దేశించి ఆమె గత నెల 20న సోషల్ మీడియాలో కొన్ని వ్యాఖ్యలు చేశారు. అయోధ్య కార్యక్రమానికి నిరసనగా తాను మూడు రోజుల పాటు ఉపవాసం ఉంటున్నట్లు ప్రకటించారు. ఈ పోస్టుపై వివాదం చెలరేగింది. సుప్రీంకోర్టు న్యాయవాది, బిజెపి నేత అజేయ్ అగర్వాల్ శనివారం ఢిల్లీ సైబర్ పోలీసుస్టేషన్‌లో ఆమెపై ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదైంది. ఈ నేపథ్యంలో సురన్యా ఇల్లు ఖాళీ చేయాలని జాంగ్ పుర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోరింది. శాంతి, సామరస్యాలకు భంగం కలి గించే చర్యలు చేపడుతున్నందున తమ కాలనీ నుంచి వెళ్లిపోవాలని కోరుతూ బుధవారం లేఖ రాసింది. దీనికి ఆమె ఫేస్‌బుక్‌లో సమాధాన మిస్తూ.. తాను నివసిస్తున్న ఇంటికి సదరు రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌తో సంబంధం లేదని పేర్కొన్నారు.

# నిజాం షుగర్స్ పునరుద్ధరణకు నివేదిక అందించాలి

## కేబినెట్ సబ్ కమిటీతో సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:** రాష్ట్రంలో మూతపడ్డ నిజాం చక్కెర కర్మాగారాల పునరుద్ధరణకు వీలైనంత తొందరగా సమగ్ర నివేదికను అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేబినెట్ సబ్ కమిటీకి సూచించారు. ఆదివారం సచివాలయంలో ఈ కమిటీ సమావేశం జరిగింది. చక్కెర కార్మాగారాల పునరుద్ధరణ కమిటీ చైర్మన్‌గా ఉన్న పరిశ్రమల శాఖ మంత్రి శ్రీదర్‌బాబుతో పాటు మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, అద్లూరి లక్ష్మణ్, మైనంపల్లి రోహిత్, మాజీ మంత్రి చంద్రశేఖర్ పాటు సంబంధిత అధికారులు హాజరయ్యారు. బోధన్, ముత్యంపేటలో మూతపడ్డ నిజాం షుగర్ ప్యాక్టరీలకు సంబంధించిన పాత బకాయిలు, ఆర్థిక ఇబ్బందులను చర్చించారు. ఆయా ప్రాంతాల్లోని చెరుకు రైతుల అవసరాలు, ఇప్పుడున్న సాధక బాధకాలను సమగ్రంగా చర్చించారు. మూతపడ్డ వాటిని తెరిపించేందుకు ఏమేం చేయాలి, ఏయే మార్గాలను అనుసరించాలో అన్వేషించి తగు సలహాలు సూచనలను అందించాలని సిఎం రేవంత్‌రెడ్డి కమిటీకి సూచించారు. నిర్ణీత గడువు పెట్టుకుని కమిటీ నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా మరోసారి సమావేశమవుదామని సిఎం పేర్కొన్నారు. ఒకప్పుడు ఆసియాలో అతి పెద్ద నిజాం షుగర్స్ పరిశ్రమలో మూడు యూనిట్లు మూత పడ్డాయి. దీన్ని నిజామాబాద్ జిల్లా బోధన్‌లో 1983 మీర్ ఉస్మాన్ అలీఖాన్ నిర్మించారు. 2002లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం 51 శాతం వాటాలను డెక్కన్ పేపర్స్ లిమిటెడ్‌కు విక్రయించింది. దీంతో ఎన్‌ఎస్‌డిఎల్(నిజాం దక్కన్ షుగర్స్ లిమిటెడ్)గా మార్చారు. 2014లో బిఆర్‌ఎస్(అప్పటి టిఆర్‌ఎస్) ఆ ఫ్యాక్టరీని పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వం-ప్రైవేట్ భాగస్వామ్యంలో కొనసాగుతున్న పరిశ్రమను సహకార సంఘంగా కొనసాగించాలని 2015లో గత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఫ్యాక్టరీ ఆర్థికంగా లాభదాయకంగా లేనందున ప్రభుత్వం దానిని నడపలేదని మాజీ సిఎం కెసిఆర్ గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో వెల్లడించారు. దీంతో 2017లో ప్రైవేట్ మేనేజ్‌మెంట్ లిక్విడేషన్ కోసం నేషనల్ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. ఇది మూడు యూనిట్లను మూసివేయడానికి దారి తీసింది.

# భిన్నవైకల్య బాధితులకు ప్రభుత్వం చేయూత

## మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** తెలంగాణలో భిన్న వైకల్యం ఉన్న వారికి చేయూత అందించే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని రాష్ట్ర. బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం కింగ్‌కోఠిలో నారాయణ సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో వికలాంగులకు కృత్రిమ కాలు కిట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి పొన్నం మాట్లాడుతూ ఈ సేవా సంస్థ ద్వారా కృత్రిమ కాలు ఆపరేషన్‌తో పాటు గుండె ఆపరేషన్లు, నిరుపేద వికలాంగులకు సామూహిక వివాహాలు, పేదలకు డిజిటల్ ఉచిత విద్య తదితర కార్యక్రమాలను దేశవ్యాప్తంగా చేస్తున్న నారాయణ్ సేవా సంస్థ నిర్వాహకులను అభినందించారు. ఈ సంస్థ నిర్వాహకుల సహకారం తీసుకుని ఇలాంటి అవయవాలు లేని భిన్న వైకల్యం ఉన్న వారికి వీల్ చైర్లు కూడా అందించాలని సూచించారు. మానవతా హృదయం ఉన్న ప్రతీ ఒక్కరూ నారాయణ్ సేవా సంస్థాన్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంస్థ ద్వారా ఇప్పటి వరకు దాదాపు 4 లక్షల మందికి సేవ చేశారనీ, వెనకబడిన నియోజకవర్గమైన హుస్నాబాద్‌లో సైతం ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని నిర్వాహకులకు విజ్ఞప్తి చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి నందిని ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు వరుసలో ఉంటారనీ, ఆమెకు అభినందనలు తెలిపారు.

# బిఆర్‌ఎస్, కాంగ్రెస్ రెండూ తోడు దొంగలే

## తెలంగాణలో బిఆర్‌ఎస్ శకం ముగిసింది

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** బిఆర్‌ఎస్, కాంగ్రెస్ రెండు తోడు దొంగ పార్టీలేనని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డా.లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణలో బిఆర్‌ఎస్ శకం ముగిసిందన్నారు. రాజకీయ భవిష్యత్తు లేదన్నారు. కాంగ్రెస్ కూడా ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 50 రోజుల పాలనలోనే ప్రజలు విసిగి పోయారన్నారు. బడ్జెట్‌కు ముందు ఆనవాయితీగా ఉభయ సభలను ఉద్దేశించి చేసిన రాష్ట్రపతి ప్రసంగం ఒక నూతన ఒరవడిని తీసుకుని వచ్చిందన్నారు. రాజకీయ అంశాలతో సంబంధం లేకుండా నరేంద్రమోడి ప్రభుత్వం ప్రగతిని రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రసంగిస్తే విపక్షాలు విమర్శలు గుప్పించడం అర్థరహితం అన్నారు. తొమ్మిదిన్నర సంవత్సరాల మోడి ప్రభుత్వం దేశంలో ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలివేసిందన్నారు. చంద్రుడి దక్షిణ ధృంపై దిగిన తొలి దేశంగా భారత్ చరిత్ర సృష్టించడం గర్వకారణం అన్నారు. దేశ వ్యాప్తంగా 60 నగరాలలో జి 20 సమావేశాలు నిర్వహించడంతో పాటు భారతదేశం పారా ఆసియా క్రీడల్లో రికార్డు స్థాయిలో 111 పతకాలను సాధించడం స్పూర్తిదాయం అన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేలా నార్శక్తి వందన్ అధినియమ్ బిల్లును ఆమోదించడం గర్వకారణం అన్నారు. ముస్లిం మహిళల కోసం ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా కఠిన చట్టాన్ని తీసుకుని వచ్చినట్లు తెలిపారు. భగవాన్ బిర్సా ముండా జన్మదినాన్ని జన్ జాతీయ గౌరవ దివస్‌గా జరుపుకుంటున్నామని, తెలంగాణలో సమ్మక్క-సారలమ్మ గిరిజన వర్సిటీ ఏర్పాటు చేసుకున్నామన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత, సృజనాత్మకత బడ్జెట్ అన్నారు. అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సుకు విశ్వసనీయతను కల్పించేలా ఉందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి దన్యవాదాలు తెలియజేస్తున్నా నన్నారు.

# 6న గాంధీభవన్‌లో పిఇసి సమావేశం

## 306 మంది పార్టీ ఔత్సాహికుల దరఖాస్తుల పరిశీలన

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో బరిలో నిలిపే అభ్యర్థులను అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎంపిక చేయడానికి వీలుగా జాబితా రూపకల్పన చేయడానికి ఈనెల 6న కాంగ్రెస్ ఎన్నికల కమిటి టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సమావేశం కానున్నది. తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలలో అభ్యర్థులను ఎంపిక చేయడానికి ఇప్పటికే అఖిలభారత కాంగ్రెస్ కమిటీ హరీష్ చౌదరి నాయకత్వంలో ఒక కమిటిని వేసింది. లోక్‌సభలో పోటీ చేసే ఔత్సాహిక అభ్యర్థుల నుంచి జనవరి 31 నుంచి గాంధీభవన్‌లో దరఖాస్తులు స్వీకరించారు. శనివారం నాడు దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసింది. కాంగ్రెస్ నుంచి 306మంది ఔత్సాహికులు 17 లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థిత్వంకోరుతూ దరఖాస్తులు దాఖలు చేశారు. నియోజక వర్గాల వారిగా ఆయా ఔత్సాహికులను వర్గీకరించి ప్రజాబలం అర్థబలం ఆధారంగా చేసుకొని వ్యక్తిగతంగా ప్రాధాన్యత ఇవ్వాల్సిన ముఖ్యమైన అంశాలను పొందుపరుస్తూ తాత్కాలికంగా అక్షరమాల క్రమంలో జాబితాను రూపొందించి హరీష్‌చౌదరికి అందజేస్తారు. దీనికి ముందు ఆయా నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకుల నుంచి కూడా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల అభిప్రాయలను కూడా సేకరించనున్నారు. గెలుపు ప్రాతిపదికన అభ్యర్థుల నిర్ణయం ఉంటుంది ఏఐసిసి, పిఈసి సభ్యులు ఈ సమావేశంలో పాల్గొంటారు. చౌదరి కమిటికి నివేదిస్తారు.

# హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండిగా ఆమ్రపాలి

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** హెచ్‌ఎండిఎ జాయింట్ కమిషనర్‌గా ఉన్న ఆమ్రపాలి కాటాకు హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్(హెచ్‌జీసీఎల్) మేనేజింగ్ డైరెక్టర్‌గా ప్రభుత్వం పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఔటర్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టు డైరెక్టర్ బాధ్యతలను కూడా ఆమెకే అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆదివారం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ ఆదేశాలు విడుదల చేశారు. ఇప్పటికే ఆమ్రపాలి హెచ్‌ఎండీఏ ఐటీ, ఎస్టేట్ విభాగాలతోపాటు మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ఎండీగా కొనసాగుతున్నారు.

# కారులో అనుమానాస్పదంగా ఒకరి మృతి



రమేష్ (ఫైల్)

**హైదరాబాద్ (నార్సింగి), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** అనుమానాస్ప దస్థితిలో ఓ వ్యక్తి తన కారులోనే మృతి చెందాడు. ఈ ఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మణికొండ మున్సిపాలిటీకి చెందిన బుద్దోలు రమేష్ ఆటో డ్రైవర్. ఇటీవలే మారుతీ వ్యాన్‌ను తీసుకొన్నాడు. శనివారం ఉదయం తన స్నేహితులైన వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డిలతో కలిసి యాదగిరిగుట్ట తదితర ప్రాంతాలకు వెళ్లి రాత్రి ఎనమిది గంటలకు మణికొండకు చేరుకున్నారు. వ్యాన్‌లో ఇంధనం అయిపోవడంతో రోడ్డుపైనే ఆగింది. నేను ఇంటికి వెళ్తాను.. మీరు వెళ్లండి వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డిలకు చెప్పడంతో వారు వెళ్లారు. కాగా, ఆదివారం ఉదయం మున్సిపల్ కార్మికులు రోడ్లు ఊడ్చేందుకు వచ్చి ఆగి ఉన్న కారులో వెనుక సీట్లో ఓ వ్యక్తి ముక్కు, నోట్లో నుంచి నురగలు వచ్చి పడిఉండడాన్ని గమనించి 100కు ఫోన్‌చేసి సమాచారం అందించారు. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలిం చారు. మున్సిపల్ కార్మికులు మృతుడిని గుర్తించి పోలీసులకు పూర్తి సమాచారాన్ని తెలిపారు. మృతుడి కుటుంబసభ్యులతో పోలీసులు మాట్లాడగా స్నేహితులపైనే అనుమానం ఉందని ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## ప్రభుత్వానికి తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్(టీఈఏ) ప్రభుత్వాన్ని కోరింది. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరింది. ఇప్పటి వరకు తెలంగాణ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఉన్న చిలగాని సంపత్ కుమార్‌స్వామి తన వ్యక్తిగత కారాణాల వల్ల రాష్ట్ర అధ్యక్ష పదవికి రాజీనామా చేసినందువల్ల రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలను నిర్వహించినట్టు అసోసియేషన్ నేతలు తెలిపారు.

# జెఇఇ మెయిన్ చివరివిడత సెషన్ ఏప్రిల్ 4 నుంచి 15 వరకు

## సిబిఎస్‌ఇ పరీక్షల నేపథ్యంలో తేదీల్లో మార్పు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఈఈ) మెయిన్ తుది విడత పరీక్షల తేదిల్లో మార్పు చేస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) నిర్ణయం తీసుకుంది. మొదట నిర్ణయించినట్టుగా జేఈఈ తుది విడత పరీక్షలను ఏప్రిల్ 1 నుంచి 15 వరకు కాకుండా.. ఏప్రిల్ 4 నుంచి 15 వరకు నిర్వహించనున్నట్టు పేర్కొంది. సీబీఎస్ఈ పరీక్షల నేపథ్యంలో తేదిలను మార్చాల్సి వచ్చినట్టు ఎన్‌టీఏ స్పష్టం చేసింది. ఈ నెల 1తో జేఈఈ మొదటి విడత సెషన్ పరీక్షలు ముగిసిన విషయం తెలిసిందే. మొదటి సెషన్ పరీక్షలు ముగియడంతో ఈ నెల 2 నుంచే తుది విడతకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మార్చి 2 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. తుది విడత పరీక్షలను నిర్వహించిన అనంతరం రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులను కేటాయిస్తారు. తొలివిడత పరీక్షలకు దేశ వ్యాప్తంగా 12,21,615 మంది దరఖాస్తు చేసుకోగా.. పరీక్షలకు 11,70,036 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 95.80 శాతం మంది హాజరయ్యారు.

# ప్రారంభమైన బిజెపి పార్లమెంటు నియోజకవర్గాల సమావేశాలు

## 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో సమీక్షలు

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** భారతీతయ జనతా పార్టీ పార్లమెంటు నియోజకవర్గాల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 17 నియోజకవర్గాలలో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో పాటు అగ్రనేతలు పాల్గొంటారని తెలిపారు. ఆదివారం కరీంనగర్ నియోజకవర్గంతో పాటు మెదక్ పార్లమెంటు నియోజకవర్గ సమావేశాలు వేరువేరుగా నిర్వహించారు. అదేవిధంగా ఆదిలాబాద్, నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గాలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారిలు సమావేశం నిర్వహించారు. సోమవారం జహీరాబాద్ నియోజకవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

# కన్నకూతురునే కడతేర్చిన కసాయి



చిన్నారి శశికళ (ఫైల్)

**బిజినేపల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్నతండ్రే కాలయముడిగా మారి అభం శుభం తెలియని పాలుగారే 14 నెలల కన్నకూతురిని కడతేర్చాడు. పోలీసులు ఆదివారం తెలిపిన వివరాల మేరకు మండలంలోని రాంరెడ్డిపల్లి తండాకు చెందిన కేతావత్ తిరుపతినాయక్‌కు గంగారం పరిధిలోని కిమ్యాతండాకు చెందిన శివలీలతో రెండేళ్లక్రితం వివాహం జరిగింది. బతుకుదెరువు కోసం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో ఉంటూ ఆటో నడుపుకుంటూ భార్య బిడ్డ శశికళ (14 నెలలు)తో కలిసి జీవనం సాగిస్తున్నాడు. కొంతకాలంగా భార్యపై అనుమానం పెంచుకున్న నిందితుడు తిరుపతినాయక్ ఆమెతో నిత్యం గొడవ పెట్టుకునేవాడు. భర్త వేధింపులు భరించలేక భార్య శివలీల మియాపూర్‌లోనే కూలీ చేసుకొని బతుకుతున్న తల్లిదండ్రుల వద్దకు పాపతో సహా వెళ్లిపోయింది. భార్య కాపురానికి రాకపోవడంతో శనివారం సాయంత్ర భార్య దగ్గకు వెళ్లి గొడవపడి 14 నెలల కూతురు చిన్నారిని వెంటబెట్టుకొని తనసొంత గ్రామమైన రాంరెడ్డిపల్లికి తీసుకొచ్చాడు. పూటుగా మద్యం సేవించి మద్యం మత్తులో తల్లిపై కక్షతో శనివారం అర్థరాత్రి తర్వాత చిన్నారి నోరుమూసి, గొంతు పిసికి ఊపిరి ఆడకుండా చేసి చంపేశాడు. ఆదివారం ఉదయం మద్యం మత్తు దిగిన తర్వాత ఆటోలో పసిపాప మృతదేహంతో సహా పోలీస్ స్టేషన్‌కు వచ్చి నిందితుడు లొంగిపోయాడు. ఈ ఘటనపై భార్య శివలీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపాల్‌నాయక్ తెలిపారు.

# నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా గావ్‌చలో అభియాన్

## గ్రామాలకు, అర్బన్ ఆవాసాలకు తరలి వెళ్లనున్న నేతలు

### బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా దేశంలో ఉన్నటు వంటి 2,70,000 గ్రామపంచాయతీలకు, ఏడు లక్షల గ్రామాలకు, అర్బన్ ఆవాసాలకు తరలి వెళ్లాలని పార్టీ నిర్ణయించినట్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు యెండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఆదివారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగానలోని 12,769 గ్రామాపంచాయతీలు, అర్బన్ గ్రామాలు, 5564 గ్రామాలకు కలిసి 35 వేల పోలింగ్ బూతలన్నింటికి పార్టీ శ్రేణులు తరలి వెళ్లనున్నట్లు తెలిపారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుల నుంచి అగ్రశ్రేణి నాయకత్వంతో పాటు, సమర్థ ఉన్నటువంటి కార్యకర్తలందరూ కూడా గ్రామాలకు తరలివెళ్లడం జరుగుతుందన్నారు. కార్పోరేషన్‌లో అయితే డివిజన్ వదిలి ఇంకో డివిజన్, గ్రామాల్లో అయితే గ్రామం వదిలి మరో గ్రామానికి ప్రవాసీ కార్యకర్తలు వెళ్తారన్నారు. 24 గంటల పాటు గ్రామంలో ఉండి కార్యకర్తలతో ముచ్చటించి, బూత్‌ను సమీక్షించి బలోపేతం చేస్తారన్నారు. కొన్ని చోట్ల ఉన్న ఖాళీలను భర్తీచేసిన మిగిలిపోయిన బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తారన్నారు. అన్ని సామాజిక వర్గాల పెద్దలను, సమాజాన్ని ప్రభావితం చేసే నాయకులను కలుస్తారన్నారు. ఆధ్యాత్మిక కేంద్రాల్లో దర్శనం చేసుకుంటారన్నారు.
అదేవిధంగా నరేంద్రమోడీ ప్రభుత్వంలో తెలంగాణాకు జరిగిన అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ లబ్దిదారులను కలిసి, ఆగ్రామానికి కేంద్ర ద్వారా జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామపంచాయతీలలో నగరాల్లో, పట్టణాల్లో ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం సోమవారం నుంచి ఈనెల 8వ తేది వరకు తెలంగాణలో, దేశ వ్యాప్తంగా 15వ తేది వరకు జరనుందన్నారు. 2014 పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి దేశ వ్యాప్తంగా 17కోట్ల ఓట్లుసాధించిందన్నారు. 2019 ఎన్నికల్లో 22 కోట్ల ఓట్లు సాధించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి మొత్తం ఓట్లలో 51శాతం సాధించాలనేది లక్ష్యం అన్నారు. ప్రతి బూత్‌లో కూడా ఈ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. ప్రతి బూత్‌కి వెళ్లే కార్యకర్తలు మొదటి విడత 24గంటు ఉంటారన్నారు. ఇదే నెలల మరోసారి 12 గంటలు, మార్చిలో ఆరు గ్రామాల్లో ఉంటారన్నారు.

# రోడ్డుప్రమాదంలో భార్య మృతి, భర్తకు తీవ్రగాయాలు

**హైదరాబాద్ (చార్మినార్), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో భార్య సంఘటన స్థలంలోనే మృతి చెందగా భర్త తీవ్ర గాయాల పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన బహదూర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ హబీబుల్లా కథనం ప్రకారం....శాస్త్రిపురంలోని కింగ్‌కాలనీకి చెందిన అహ్మద్ మొహియుద్దీన్ (55) బుస్రా ఫాతిమా (45) భార్యభర్తలు. కాగా ఆదివారం సాయంత్రం భార్యభర్తలిద్దరూ కలిసి ద్విచక్ర వాహనంపై తాడ్‌బన్ వైపు వెళుతున్నారు. అదే సమయంలో వనపర్తి డిపోకు చెందిన ఆర్టీసి బస్సు అహ్మద్ మొహియుద్దీన్ (55) బుస్రా ఫాతిమా (45) ప్రయాణం చేస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఈ సంఘటన స్థలంలోనే బుస్రా ఫాతిమ మృతి చెందింది. తీవ్ర గాయాల పాలైన భర్త అహ్మద్ మొహియుద్దీన్ ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ కేసును బహదూర్‌పుర పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కండక్టర్లపై దాడికి దిగిన మహిళ అరెస్టు

## ఆర్టీసి సిబ్బందిపై దాడులకు పాల్పడితే హిస్టరీ షీట్స్ తెరుస్తాం : సజ్జనార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** ఇటీవల హైదరాబాద్‌లోని హయత్‌నగర్ డిపోకు చెందిన ఇద్దరు కండక్టర్లపై దాడికి దిగిన వ్యవహారంలో నిందితురాలైన అంబర్‌పేటకు చెందిన సయ్యద్ సమీనాను రాచకొండ కమిషనరేట్ ఎల్బీనగర్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. ఈ కేసులో నిందితురాలికి రంగారెడ్డి జిల్లా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఈ కేసు విచారణను త్వరితగతిన చేపట్టి నిందితురాలిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. టీఎస్‌ఆర్టీసీ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించినా, దాడులకు పాల్పడినా యాజమాన్యం ఏమాత్రం సహించదనీ, బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలుంటాయని స్పష్టం చేశారు. పోలీస్ శాఖ సహకారంతో నేరస్తులపై హిస్టరీ షీట్స్ తెరిచేలా సంస్థ చర్యలు తీసుకుంటుందన్నారు. 45 వేల మంది టీఎస్‌ఆర్టీసీ సిబ్బంది ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడంతో పాటు మనో వేదనకు గురి చేసే ఇలాంటి ఘటనలకు పాల్పడవద్దని ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు. క్షణికావేశంలో సహనం కోల్పోయి దాడులు చేసి జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈ సందర్భంగా సజ్జన్నార్ పేర్కొన్నారు.

# మెదక్ గడ్డపై బిఆర్‌ఎస్ జెండా ఎగరాలి

## అబద్ధపు మాటలతో అధికారంలోకి కాంగ్రెస్


### వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి : మాజీమంత్రి హరీశ్‌రావు



**పటాన్‌చెరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** మెదక్ పార్లమెంట్ గడ్డపై బీఆర్‌ఎస్ జెండా ఎగరాలని మాజీ మంత్రి తన్నీరు హరిశ్‌రావు బీఆర్‌ఎస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జూట మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ధ్వజమెత్తారు. ఆదివారం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి హరిశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పటాన్‌చెరులో గెలిచామనే తీపి, మన ప్రభుత్వం రాలేదని చేదు ఉందని, ఇది తీపి, చేదుల ఉగాది పచ్చడి అని అన్నారు. ప్రజలకు మనపై ఎంతో నమ్మకం ఉందని, కేవలం 1.8 శాతం ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయామన్నారు. మనకు 39 సీట్లు వచ్చాయని, రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పాలన తీరు అర్థమైందని తెలిపారు. కేసీఆర్ అంబేద్కర్ విగ్రహం నిర్మించారు. ప్రగతి భవన్, కొత్త సచివాలయం నిర్మించారు. విపక్షాలు దుష్ప్రచారం చేశాయని, కాంగ్రెస్ ఇప్పుడు వాటినే వాడుకుంటుందని చెప్పారు. ప్రగతి భవన్‌లో 150 రూములు ఉన్నాయని, ఉత్తమ్ కుమార్ అప్పట్లో ఆరోపించారు. ఇప్పుడు ఎన్ని ఉన్నాయని అసెంబ్లీ సాక్షిగా అడిగితే తల కిందకి వేసుకున్నాడని అన్నారు.
కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామిలనే అమలు చేయాలని కోరుతున్నామని, మేమేం తొందర పడటం లేదని, మీరు చెప్పిన తేదిల్లో అమలు కాలేదు కాబట్టే ప్రశ్నిస్తున్నామన్నారు. రైతు బంధు ఇస్తున్నామని నేను చెబితే ఎన్నికల కమిషన్ దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పెంచిన రైతు బంధును ఇవ్వకుండా మాట తప్పిందన్నారు.
వడ్లకు బోనస్ ఇవ్వలేదని, వృద్దులకు 4వేల పింఛన్ ఇవ్వలేదని, జనవరిలో 2వేల ఫించన్ కూడ ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో 15 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని, అరున్నర లక్షల మంది ఆటో డ్రైవర్లను రొడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు.
పదేళ్లు కేంద్రం ఒత్తిడి చేసిన మేం మన ప్రాజెక్టులను క్రిష్ణా రివర్ బోర్డుకు అప్పగించలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే బోర్డుకు అప్పగించిందన్నారు. ఇప్పుడు నీటి కోరత రాబోతుందన్నారు. ఇండియా విపక్ష కూటమి ముక్కలవుతుందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని కూటమి పార్టీలే చెబుతున్నాయని అన్నారు.
బిజెపి రాముడి పేరుతో ఓట్లు అడుగుతుందని, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పటాన్‌చెరులో 150 గుళ్లు కట్టించాడని గుర్తు చేశారు. కేసీఆర్ యాదాద్రి గుడి కట్టించారని తెలిపారు. మన పటాన్‌చెరు, మెదక్ అభివృద్ధి చెందాలంటే కష్టపడి పనిచేయాలని, ఈ అంశాలను ప్రజల్లోకి చర్చకు పెట్టాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, కుర్ర సత్యనారాయణ, సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్, వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## రాష్ట్రస్థాయి సమావేశం డిమాండ్




ప్రసంగిస్తున్న రాష్ట్ర ఆరోగ్య మిత్రల రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య మిత్రల రాష్ట్రస్థాయి సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గిరి యాదయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో గిరి యాదయ్య మాట్లాడుతూ కొత్తగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్యమిత్రలు చేస్తున్న సేవలను గుర్తించి కనీస వేతనంగా రూ.35వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యమిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ కేడర్‌ను కేటాయించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, విధినిర్వహణలో మరణించిన ఉద్యోగికి రూ.50వేల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని సమావేశం డిమాండ్ చేసింది. రాష్ట్రంలో ఆరోగ్య మిత్రులు సుమారు 800 మంది కొన్ని సంవత్సరాలుగా తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని అన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్య శాఖలో కొనసాగుతున్న పైరవీ బదలీలు!

### జనవరి 11న అంతర్‌జిల్లా బదలీ!

### కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా నుంచి మంచిర్యాల జిల్లాకు..

### విధానపరమైన నిర్ణయం తీసుకుని

### బదలీలు చేపట్టాలంటున్న టిఎస్‌యుటిఎఫ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్య శాఖలో పైరవీ బదలీలు కొనసాగుతున్నాయి. ఈ నెల 2న చేసిన ఒక అంతర్‌జిల్లా బదలీ విషయం బయటికి రాగా.. గత నెల 11న జరిగిన అంతర్‌జిల్లా బదలీ ఒకటి ఇప్పుడు వెలుగులోకి వచ్చింది. ఫిబ్రవరి 2న .. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగెం గ్రామంలోని జడ్‌పీహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న పీఈటీని .. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని నాగోల్‌లో ఉన్న జడ్‌పీహెచ్‌ఎస్‌కి ఓడీ బేసిస్‌లో బదలీ చేశారు.

ఓడీ బేసిస్ బదలీ ఏడాదిపాటు కొనసాగనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు. వాస్తవంగా పీఈటీ పోస్టు జిల్లా క్యాడర్ పోస్టు. జిల్లా క్యాడర్ పోస్టు కాబట్టి జిల్లాలోనే బదలీ చేయాల్సి ఉంటుంది. కానీ ఓడీ బేసిస్‌లో ఇతర జిల్లాకు పంపించారు. అంటే ఒక జిల్లా నుంచి మరొక జిల్లాకు పంపించాలంటే అది మల్టీజోన్ పోస్టు అయి ఉండాలి. కానీ నిబంధనలను కాదని ఓడీ పేరుతో అంతర్‌జిల్లా బదలీని చేశారు.

ఇప్పుడు జనవరి 11న చేసిన అంతర్‌జిల్లా బదలీని డిప్యూటేషన్ విధానంలో చేపట్టారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి మండలంలోని ఎంపీయూపీఎస్ కార్జేవెల్లి స్కూల్‌లో తెలుగు లాంగ్వేజ్ పండిట్‌గా పనిచేస్తున్న టీచర్‌ను .. జడ్‌పీహెచ్‌ఎస్ గరల్స్ మంచిర్యాల, మంచిర్యాల జిల్లాకి ఒక ఏడాదిపాటు డిప్యూటేషన్ విధానంలో బదలీ చేశారు. సదరు ఉపాధ్యాయురాలు గత ఏడాది జులై 1న తనకు ఏడాదిపాటు డిప్యూటేషన్ వేయాలని కోరుతూ ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుపై విద్య శాఖ కార్యదర్శి డిసెంబర్ 16న మెమో నంబర్ 6644ను జారీ చేశారు. మెమోకు అనుగుణంగా పాఠశాల విద్య కమిషనర్ డిసెంబర్ 23న ఆర్‌సీ నంబర్ 1037ను జారీ చేశారు. దీని ఆధారంగా కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ ఈ ఏడాది జనవరి 11న నోట్ ఆర్డర్స్ జారీ చేశారు. వాటి ఆధారంగా కొమురం భీమ్ ఆసిఫాబాద్ ఎఫ్‌ఏసీ డీఈవో సదరు ఉపాధ్యాయురాలిని మంచిర్యాల జడ్‌పీహెచ్‌ఎస్ గరల్స్ స్కూల్‌కి ఏడాదిపాటు డిప్యూటేషన్ బేసిస్‌లో బదలీ చేస్తూ ఆర్‌సీ నంబర్ బి1-1591-2023ని జనవరి 11న జారీ చేశారు.

**రాష్ట్ర ప్రభుత్వం విశ్వసనీయతను నిలుపుకోవాలి: టిఎస్ యుటిఎఫ్**

ఉపాధ్యాయుల బదలీల్లో పారదర్శకతను పాటించి విశ్వసనీయతను కాపాడుకోవాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. పలుకుబడి కలిగిన ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ పేరిట జిల్లాలు దాటించి బదలీలు చేయడం సమంజసం కాదని.. అనారోగ్యం, భార్యభర్తలు తదితర సహేతుక కారణాలతో బదలీలు చేయాలనుకుంటే ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని అవసరమైన అర్హులైన ఉపాధ్యాయులందరికీ అవకాశం ఇవ్వటం సమంజసమని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి అన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలోనూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా నిబంధనలకు నీళ్ళొదిలి అస్మదీయులకు కావల్సిన స్థానాలను కట్టబెట్టి పాలకులు బదనామ్ అయ్యారని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు బదలీల కోసం అడ్డదారులు తొక్కే పరిస్థితిని కల్పించారని అన్నారు. నూతనంగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వంలో అటువంటి పరిస్థితి రాకూడదని కోరుంటున్నామన్నారు. డిప్యూటేషన్ పేరిట ఇచ్చిన దొడ్డిదారి బదలీలను రద్దు చేసి ఉపాధ్యాయులందరికీ న్యాయం జరిగేలా సాధారణ బదలీలు, అంతర్జిల్లా బదలీలను పారదర్శకంగా నిర్వహించాలని కోరారు.

# ఒలింపిక్స్ సంఘం సిఇఓ సస్పెన్షన్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4 :** భారత ఒలింపిక్స్ అసోసియేషన్ సిఇఓపైసస్పెన్షన్ విధిస్తూ ఈసీ సభ్యుల మండలి నిర్ణయం ప్రకటించింది. ఐఓఎ సభ్యులంతా కలిసి అధ్యక్షురాలు పీటీ ఉషకు లేఖరాసారు. సిఇఓ జీతభత్యాలకు సంబంధించి ఈనిర్ణయం తీసుకోవాల్సి వచినచందన్నారు. సిఇఓగా బాధ్యతలు చేపట్టిన రఘురామ్‌కునెలకు 20 లక్షలు వేతనంతోపాటు ఇతరభత్యాలు కలిపి ఏడాదికి సుమారు మూడు కోట్లవరకూ చెల్లించడం సరైనది కాదని లేఖలో సభ్యులుతెలిపారు. సిఇఓ నియామకం సరైన పద్దతిలో జరగలేదని, ఎగ్జిక్యూటివ్ కమిటీ అనుమతి లేకుండా నిర్ణయించడంపై సభ్యులు అభ్యంతరం వ్యక్తంచేసారు. ఇలాచేయడం అన్యాయమేకాకుండా ఆదర్శ పాలనా సూత్రాలకు విరుద్ధమని ప్రకటించారు. సిఇఓ లేదా థర్డ్‌పార్టీలకు ఐఓఎ నిధులు వెచ్చించకూడదని మరీ అవసరమైతే ఈసీనుంచి ఆర్థిక కమిటీనుంచి అనుమతి తీసుకోవాలని వివరించారు. రఘురామ్ అయ్యర్‌కు జారీచేసిన అపాయింట్‌మెంట్‌లెటర్ చెల్లదంటూ ఆతడిని సర్వీస్‌నుంచి వెంటనే తప్పించారు. సమర్థత కలిగిన వ్యక్తిని సిఇఓ పోస్టుకోసం ఎంపికచేసానతమని ఈసీసభునయలు తెలిపారు. ఐఓఎలో సుమారు పాతికేళ్లపాటు సేవలందించిన మృణాళిని, జార్జ్ మాథ్యూ లు ఈపోస్టుకోసం ప్రయత్నిస్తున్నారు. కొత్తగా నియమించే సిఇఓకు నెలకు 1.5 లక్షలను జీతంగాచెల్లించేందుకు ఐఓఎ సిద్ధం అయింది.




# బల్దియా సర్వసభ్య సమావేశం ఏర్పాటుపై నేడు హైకోర్టులో విచారణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ (జిహెచ్‌ఎంసి) సర్వసభ్య సమావేశం నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థిస్తూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణ జరగనుంది. మల్కాజిగిరి బిజెపి కార్పోరేటర్ శ్రవణ్ ఊరపల్లి దాఖలు చేసిన ఈ పిటిషన్‌కు రిజిస్ట్రీ నంబరింగ్ ఇచ్చింది. న్యాయమూర్తి జస్టిస్ టి వినోద్‌కుమార్ ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించనుంది. కౌన్సిల్ ఏర్పాటై మూడు సంవత్సరాలు కావస్తోందని, చట్ట ప్రకారం మూడు నెలలకు ఒక సారి కౌన్సిల్ సమావేశాలు నిర్వహించాల్సి ఉండగా 6 నెలలకు ఒకసారి కూడా నిర్వహించడం లేదని పిటిషన్‌లో కోర్టుకు తెలిపారు. ఇప్పటి వరకు 7 సార్లు మాత్రమే పాలక మండలి సమావేశాలు జరిగాయని, అవి కూడా నామమాత్రంగా జరిగాయని, ప్రజా సమస్యలు చర్చకు రాకుండా అధికార పక్షం అడ్డుకుందని నివేదించారు. అభివృద్ధి కార్యక్రమాలు జరగటం లేదని, సమావేశాల్లో అర్థవంతమైన చర్చలకు ఆస్కారం లేదని విన్నవించారు. నిబంధనల మేరకు సమావేశాలు నిర్వహించాలని మేయర్, కమీషనర్‌కు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ పట్టించుకోవడం లేదని శ్రవణ్ నివేదించారు. సమావేశాలు క్రమబద్ధంగా జరిగేలా ఆదేశాలు జారీ చేయాలని అభ్యర్థించారు.

# ఎన్టీపిసిలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సక్సెస్

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** తెలంగాణలని రామగుండం థర్మల్ పవర్ ప్రాజెక్టులోని 1600 మెగావాట్లకు సంబంధించి రెండో యూనిట్ నుండి విద్యుత్ ఉత్పత్తి విజయవంతంగా ప్రారంభమైంది. ఈ మేరకు శనివారం రాత్రిన నుండి 800 మెగావాట్ల పూర్తి స్థాయి సామర్థ్యానికి విద్యుత్ ఉత్పత్తి చేరుకుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన చట్టం 2014 ప్రకారం తెలంగాణ కోసం కేటాయించిన 4 వేల మెగావాట్లలో ఫేజ్ 1 కింద రామగుండం జాతీయ థర్మల్ పవర్ కార్పొరేషన్‌లో నిర్మించిన అల్ట్రా సూపర్ క్రిటికల్ 1600 మెగావాట్ల సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టులో ప్రథమంగా 800 మెగావాట్లకు సంబంధించిన ఒకటో యూనిట్ గత ఏడాది ఉత్పత్తి దశలోకి వచ్చింది. తాజాగా రెండో యూనిట్ నిర్మాణం పూర్తి కావడంతో మూడు రోజుల క్రితమే గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. తదుపరి రెండో యూనిట్‌లో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తికి కసరత్తు చేశారు. దీంతో ఈ రెండో యూనిట్‌లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అందుబాటులోకి వచ్చింది.

# పాలస్తీనాకు సిపిఐ సంపూర్ణ మద్దతు

### అమెరికా ప్రోత్సాహంతోనే మారణహోమం

### మోడీ ప్రభుత్వం సామ్రాజ్యవాద విధానాలను అవలంబిస్తోంది

### పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా




ప్రసంగిస్తున్న సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** పాలస్తీనాకు సిపిఐ జాతీయ కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని ఆ ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. ఇజ్రాయిల్ చేసిన జాతి అహంకార దాడుల వల్లవేలాది మంది పాలస్తీనా ప్రజలు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం రాత్రి బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో పాలస్తీన సంఘీభావ సభ జరిగింది. ముఖ్య వక్తగా హాజరైన డి.రాజా మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం యురోపియన్ సెక్యులర్ దేశాలు ఇస్తున్న ప్రోత్సాహంతోనే ఈ మారణ హోమం జరుగుతోందని అన్నారు. పాలస్తిన ప్రజానికం తమ భూమి తమకే దక్కాలని చేస్తున్న పోరాటం అని,ఇ దీన్ని ప్రపంచ దేశాలన్నీ గర్వించాలన్నారు. ఇజ్రా యిల్ చేస్తున్న యుద్దానికి వ్యతిరేకంగా మన దేశం పాలస్తినకు మద్దతు తెలుపుతూనే ఉందని అన్నారు. భారతదేశం స్వాతంత్ర్యవాద విధానాలను అవలంభిస్తుందని విమర్శించారు. ఇజ్రాయిల్ పాలస్తిన మధ్య యుద్ధం ప్రారంభమైన తర్వాత మోదీ ప్రభుత్వం ఇజ్రాయిల్‌కు సంబంధించిన తీర్మాణం ప్రవేశపెట్టినప్పుడు భారతదేశం గైర్హాజరు కావడం మోదీ చేసిన తప్పు అని అన్నారు. ఇదే విషయాన్ని ఇటీవల దక్షిణాఫ్రికాకు భారతదేశ ప్రజల తరపున తాను హామీ ఇస్తున్నానని, పాలస్తిన ప్రజలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. పాలస్తిన రాయబారి హెచ్‌ఈ.అబుల్‌హైజా మాట్లాడుతూ అక్టోబరు 17న ఇజ్రాయిల్ పాలస్తినపై చేసిన దాడిలో వేలాది మంది ప్రాణాలను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 100రోజులు జరిగిన దాడుల్లో 21వవేల మంది పిల్లలు 66వేల మంది పెద్దలు మృతి చెందారని, 27వేల మందిని జైలులో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. 122మంది పాత్రికేయులు కూడా మరణించారని, అనేక స్కూల్స్, విశ్వవిద్యాలయాలు ధ్వంసం అయ్యాయని, 8వేల మంది శిథిలాల్లో చిక్కుకుపోయారని, అనేక దేశాలు పాలస్తినను అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని అన్నారు. ఈ సందర్భంగా సంఘీభావ నిధిగా రూ.50వేలు విరాళంగా పాలస్తినా రాయబారికి అందించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గసభ్యులు డాక్టర్ కె.నారాయణ, పల్లవుసేన్ గుప్త, రామకృష్ణ పండా, జాతీయ కార్యవర్గ సభ్యులు అనిరాజా, చాడా వెంకటరెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, రాష్ట్రదర్శివర్గసభ్యులు పల్లా వెంకటరెడ్డి, పశ్యపద్మ, ఈటి.నర్సింహా, టక్కెలపల్లి శ్రీనివాసరావు, బాలమల్లేష్, వివిఎస్.గోస్, బాలనర్సింహా, ముషీరాబాద్ సిపిఐ కార్యదర్శి బి.వెంకటస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెరుచుకోనున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ

### సిఎం రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కొన్ని సంవత్సరాలుగా మూతపడ్డ ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీకి మంచిరోజులు రానున్నాయి. మూతబడిన జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడంపై సచివాలయంలో సంబంధిత అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్, మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహా, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లు.

ఈ సందర్భంగా మూతబడిన షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించడంపైన ఆర్థిక వనరులు సమకూర్చడం, కర్మాగారానికి సంబంధించిన భూములను విక్రయించకుండా, దానికి సంబంధించిన బకాయిలను చెల్లించిపూర్తి స్థాయిలో ప్రభుత్వమే ఫ్యాక్టరీ నిర్వహించడం వంటి తదితర అంశాలపై సుమారు రెండు గంటల పాటు అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. దీనిపైన ఒక స్పష్టమైన నివేదికను అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరిని, ఐఎఎస్ అధికారులను ఆదేశించారు.

కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీ మేరకు మూతబడిన మెట్‌పల్లి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అతి త్వరలోనే చెరుకు రైతులకు తీపి కబురు అందిస్తామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

# తేల్చుకుందాం.. రా!

>> సచివాలయంలో మీడియాతో మాట్లాడిన రేవంత్... ఇంట్లో నుంచి మాజీ సిఎం కెసిఆర్ బయటకు వచ్చే మొహం చూపించలేక డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులపై శాసనసభ, శాసనమండలి ఉమ్మడి సమావేశాలు పెట్టడానికైనా సిద్దంగా ఉన్నామని ప్రతిపక్షాలకు సవాల్ విసిరారు. నల్లగొండకు వెళ్లి నిరసన తెలపడం కాదు, ముందు అసెంబ్లీలో చర్చ పెడదాం రా... 48 గంటలు కాకపోతే 2 రోజులు కంటిన్యూ చేయడానికైనా సిద్దంగా ఉన్నామన్నారు. బట్టలు పట్టుకుని సమావేశాలకు రమ్మని కెసిఆర్‌కు పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున తాను, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతామన్నారు. బిఆర్‌ఎస్ నేతలు కెసిఆర్, హరీశ్‌రావు సమస్యలపై ఎంత సేపయినా అసెంబ్లీలో మాట్లాడవచ్చన్నారు. వారిద్దరూ మాట్లాడినంత సేపు ఒక నిమిషం కూడా మైక్ కట్ చేయమని అన్నారు. కెసిఆర్ కొడుకు కెటిఆర్, కెసిఆర్ బిడ్డ కవిత కూడా ప్రాజెక్టులపై చర్చకు రావచ్చన్నారు. అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ తప్పకుండా రావాలన్నారు. కాలునొప్పి, కంటి నొప్పి అని కెసిఆర్ డ్రామాలు చేయొద్దని అన్నారు. ప్రాజెక్టులపై రెండు రోజులు చర్చిద్దామన్నారు. కెసిఆర్‌కు అధికారం పోయాక ఎక్కడ నొప్పి పుడుతుందో రాష్ట్ర ప్రజలకు తెలుసునని సిఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. కెసిఆర్ తెలంగాణకు మరణ శాసనం రాశాడని, దాన్ని తిరగ రాసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భగీరథ ప్రయత్నం చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న వాదనలకు కేంద్ర ప్రభుత్వం అర్థం చేసుకోవడం లేదని ఇప్పటి నుంచి ప్రతి సమావేశానికి వెళ్లి తమ వాదనలు వినిపిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ లంకె బిందెలాగా ఉండేది, కానీ కల్వకుంట్ల కుటుంబం దోచుకొని మట్టి బిందెను పెట్టారని ఎద్దేవా చేశారు. అందుకే కెసిఆర్ కుటుంబాన్ని గజదొంగలంటారని సిఎం రేవంత్‌రెడ్డి సెటైర్లు వేశారు. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, కెటిఆర్‌లు చేసిన పాపాలను కప్పిపుచ్చి కాంగ్రెస్‌పై నెట్టేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ది పొందేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. అబద్దాలను ప్రచారం చేసి జనాలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణకు రావాల్సిన వాటా, హక్కుల కోసం మేం కొట్లాడుతుంటే అధికారం కోల్పోయి దిక్కుతోచక ఏదో ఒక వంకతో మామా అల్లుళ్లు కాంగ్రెస్‌ను బదనాం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సిఎం కెసిఆర్, ఏపి సిఎం వైఎస్ జగన్‌పై రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణకు అన్యాయం చేస్తూ గతంలో పోతిరెడ్డి పాటు నుంచి వైఎస్సార్ నీటిని తరలించుకు పోయారన్నారు. ఆ తర్వాత జగన్... కెసిఆర్ ఇంటికి వచ్చి పంచభక్ష పరమాన్నాలు తిని కృష్ణా నీటిపై 6 గంటలు చర్చించారన్నారు. రాయలసీమ లిఫ్ ఇరిగేషన్ ద్వారా రోజుకు 8 టిఎంసీల నీటిని దరలించుకుపోవడానికి కెసిఆర్ దగ్గర అనుమతి తీసుకున్నారని, ఆ జీవో 2020లో ఆమోదం పొందిన విషయాన్ని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాపై స్పష్టత వచ్చే వరకు తమ ప్రాజెక్టులు అప్పగించేది లేదని కేంద్ర ప్రభుత్వానికి, కృష్ణా బోర్డుకు తేల్చి చెప్పామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. కృష్ణా పుట్టిన సొంత ప్రాంతం నుంచి ఆ నది పారే వరకు ఉన్న ప్రాజెక్టులన్నీ ఆ బోర్డు పరిధిలోకి తేవాలని కేంద్ర మంత్రికి చెప్పామన్నారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు పొద్దునే కెసిఆర్ డ్రామాలు మొదలు పెట్టారని మండిపడ్డారు. ఈ సందర్భంగా కెసిఆర్ పరుష పదజాలంతో దూషించారు. ఏపీకి కెసిఆర్ లొంగిపోయాడని, కాబట్టే ఏపీ సిఎం జగన్ ప్రాజెక్టులను ఆక్రమించుకున్నారని, వాళ్ల పోలీసులను మోహరించారని రేవంత్ ధ్వజమెత్తారు. తెలంగాణలో ఉన్న నాగార్జునసాగర్ సాగర్‌పైకి ఏపీ సిఎం జగన్... పోలీసుల తుపాకులతో సాగర్ ప్రాంతమంతా చుట్టుముడితే కెసిఆర్ ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. కెసిఆర్ ధనదాహం వల్లే కృష్ణా నది జలాలు తరలిపోయాయని ధ్వజమెత్తారు. రోజుకు 14 టిఎంసీల నీళ్లను తెలంగాణకు రాకుండా దోచుకెళ్లారని మండిపడ్డారు. దారిదోపిడీ, జల దోపిడీ జరగడానికి కారణం కెసిఆర్ అనే చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.... జగన్ ప్రాజెక్టుల జోలికి రాగలరా? దమ్ముంటే రావాలన్నట్లుగా రేవంత్ సవాల్ చేశారు.

# 10 మంది ఐఎఎస్‌ల బదలీ

### పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీగా నవీన్ నికోలాస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 4:** తెలంగాణలో 10 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌గా ఉన్న బి.బాల మాయా దేవిని బీసీ సంక్షేమ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీగా ఉన్న అనితా రామచంద్రన్‌ను పంచాయతీరాజ్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. సమాచార శాఖ స్పెషల్ కమిషనర్‌గా ఉన్న కె.అశోక్‌రెడ్డిని హార్టికల్చర్ డైరెక్టర్‌గా బదిలీ చేశారు. ఈమేరకు సమాచార శాఖ స్పెషల్ కమిషనర్‌గా ఎం. హనుమంతరావు నియామకం అయ్యారు. వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా ఉన్న బి.గోపికి ఫిషరీస్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. అక్కడ ఉన్న లచ్చిరాం భూక్య రిలీవ్ అయ్యారు. క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ ఎ.నిర్మలా కాంతి వెస్లీ డబ్ల్యుసిడీ అండ్ ఎస్సీ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. అక్కడ ఉన్న వాకాటి కరుణ రిలీవ్ అయ్యారు. కాంతి వెస్లీకి మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీగా వ్యవహరించనున్నారు. సాంఘీక సంక్షేమ గురుకులాల విద్యాసంస్థల సొసైటీ సెక్రటరీగా ఉన్న డాక్టర్ ఇ.నవీన్ నికోలాస్‌ను రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీగా బదిలీ చేశారు. పోస్టింగ్ కోసం వేచియున్న సీతాలక్ష్మీ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. పోస్టింగ్ కోసం వేచియున్న జి.ఫణీంద్రరెడ్డి చీఫ్ రేషనింగ్ ఆఫీసర్గఆ నియమితులయ్యారు. జూపార్కు డైరెక్టర్‌గా ఉన్న వివిఎస్‌ఎన్‌వి ప్రసాద్ సివిల్ సప్లయీస్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు.

# నకిలీ విత్తనాలతో మోసపోయిన మొక్కజొన్న రైతులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణలో నకిలీ విత్తనాలు రాజ్యమేలుతున్నాయి. విత్తన రంగంలో తమ కంపెనీకి ఎంతో గొప్ప పేర ఉందని ప్రచారం చేసుకునే ఒక కంపెనీ నకిలీ విత్తనాలను సరఫరా చేసి రైతులను నిలువునా ముంచింది.

రాష్ట్రంలోని ఖమ్మం తదితర జిల్లాల్లో ఆడ, మగ మొక్కజొన్న పేరుతో నకిలీ విత్తనాలు అంటగట్టి రైతులను తీవ్రంగా నష్టపరచింది. గ్రామాల్లో ఆర్గనైజర్లను ఏర్పాటు చేసిన ఈ కంపెనీ ఈ విత్తనాలను విక్రయించింది. ఎకరానికి 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని రైతులను నమ్మబలికారు.

ఒక్క క్వింటాకు బెండుతో సహా కంపెనీ 2,500 రూపాయలు చొప్పున గిట్టుబాటు ధర ఇస్తుందని హామీ కూడా ఇచ్చారు. దీంతో ఎకరానికి 5 నుండి 10 క్వింటాళ్ల కూడా దిగుబడి రావడం లేదని రైతాంగం ఆందోళన చెందుతోంది. ఒక్క వైరా ప్రాంతంలోనే 500 ఎకరాల్లో నకిలీ విత్తనాల వల్ల ఆర్థికంగా అప్పుల ఊబిలో కూరుకుపోయినట్లు పలువురు రైతులు వాపోతున్నారు.

# కెసిఆర్ బండారాలను ముందే బయటపెట్టాం

### రేవంత్‌రెడ్డి.. అప్పడే ఎందుకు స్పందించలేదు?

### 10 ఎంపి స్థానాలు బిజెపి కైవసం

### మీడియా సమావేశంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బండి సంజయ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:** క ృష్ణా జలాల విషయంలో తెలంగాణకు ఆనాటి సీఎం కేసీఆర్ చేసిన మోసాలను ఆధారాలతో సహా బయటపెట్టింది బీజేపీ పార్టీ అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అన్నారు. మహబూబ్‌నగర్‌లో బీజేపీ పార ్లమెంట్ ప్రవాసీ యోజనా కార్యక్రమంలో ఆయన పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రాజెక్టుల విషయంలో రెండు పార్టీ ముచ్చట నువ్వు కొట్టినట్లు చెయ్ నానే ఏడ్చినట్లు చేస్తా అన్నటు ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ముందుగా ఆరు గ్యారంటీలను ఎన్నికల షెడ్యూల్ వెలువడే లోపే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు ఏవిధంగా మోసం చేసింది..పాలమూరకుఉ ఎంత అన్యాయం జరుగుతుందనే విషయాన్ని ఆనాడే బీజేపీ ఆధారాలతో సహా బయటపెట్టిందని, అపెక్స్ సమావేశంలోనూ కేసీఆర్ బండారాన్ని బయటపెట్టామని ఆనాడు రేవంత్ రెడ్డి ఎందుకు మద్దతు తెలుపలేదని ప్రశ్నించారు. వాస్తవానికి బీఆర్ఎస్ కొంప ముంచింది కేసీఆర్ అహంకారామని ప్రజలు ఆ పార్టీని ఛీ కొట్టినా ఇంకా సిగ్గు రాలేదని దుయ్యబట్టారు. ఇంకా అధికారంలో ఉన్నామనే భ్రమలోనే మాట్లాడుతున్నారని, ప్రజలు వాస్తవాన్ని గ్రహించాలని కోరాఉ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు.. రాహుల్ ప్రధాని అయ్యేది లేదని..మరి అలాంప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలవుతాయని ప్రశ్నించారు. సాధ్యం కాదని తెలిసినా కూడా ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. నమ్మించి మోసం యేఏయడంలో కాంగ్రెస్ దిట్ట అని ఆరోపించారు. అమరవీఉల ఆశయాలు ఆంకాంక్షాలు సిద్ధించాలంటూ రాష్ట్రం నుంచి అత్యధిక మంది బీజేపీ ఎంపీలను గెలిపించాలని పిలుపునిచ్చారు. దేశాన్ని రక్షించేంది...రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేసేది కేవలం మోడీ అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి, బాలా త్రిపుర సుందరి, బంగారు శ ృతి,

# వచ్చే వేసవిలో విపరీతమైన వేడి

### వాతావరణ శాఖ వెల్లడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** వచ్చే వేసవి కాలంలో విపరీతమైన వేడి ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నెల చివరి వారంలో ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయని స్పష్టం చేసింది. మార్చి 20వ తేదీ తర్వాత అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. భూమిపైన ఇప్పటి వరకూ అత్యంత వేడి సంవత్సరంగా నిలిచిన 2023 మాదిరిగానే ఈ ఏడాది వేసవిలోనూ అత్యంత వేడిగా ఉండనుందని ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రొవిజినల్ స్టేట్ ఆఫ్ ది గ్లోబల్ క్లైమేట్ నివేదికలోనూ ఈ విషయం తేటతెల్లమైందని తెలిపింది. గత వేసవి కాలంలో ఎల్ నినో ప్రభావం మాదిరిగానే ఈ ఏడాది కూడా అవే పరిస్థితులు అలముకున్నాయి. దీని ప్రభావంతో మార్పులు చోటు చేసుకుని ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ వివరించింది. వాతావరణ మార్పుల వల్లే సాధారణ స్థాయి ఉష్ణోగ్రతల్లో మార్పులు ఏర్పడుతున్నాయని తెలియచేసింది. గ్రీన్ హౌస్ వాయువుల వల్ల ఈ వేసవి కాలంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు పేర్కొంది. వీటి ఫలితంగా సముద్రంలోని నీటి మట్టాలు పెరుగుతాయని స్పష్టం చేసింది.

**పెరగనున్న 3 నుండి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు**

రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో తెలంగాణలో 3 నుండి 4 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని ప్రణాళికా సంఘం వెల్లడించింది. మరోపక్క ఆదివారం కింది స్థాయిలోని గాలులు తూర్పు, ఆగ్నేయ దిశల నుండి తెలంగాణ వైపునకు వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ కె నాగరత్న తెలిపారు. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో నమోదైన ఉష్ణోగ్రతలు ఇలా ఉన్నాయి. ఆదిలాబాద్‌లో కనిష్టంగా 14,7 డిగ్రీలు, గరిష్టంగా 32.3 డిగ్రీలు, భద్రాచలంలో 21.5 డిగ్రీల నుండి 33.6 డిగ్రీలు, హకీంపేట్‌లో 18 డిగ్రీల నుండి 30 డిగ్రీలు, దుండింగల్‌లో 19.2 డిగ్రీల నుండి 30.6 డిగ్రీలు, హన్మకొండలో 18.5 డిగ్రీల నుండి 32 డిగ్రీలు, హైదరాబాద్‌లో 20.1 డిగ్రీల నుండి 30.8 డిగ్రీలు, ఖమ్మంలో 22.4 డిగ్రీల నుండి 33.4 డిగ్రీలు, మహబూబ్‌నగర్‌లో 21.5 డిగ్రీల నుండి 32.9 డిగ్రీలు, నల్లగొండలో 20.8 డిగ్రీల నుండి 31.4 డిగ్రీలు, నిజామాబాద్‌లో 19.4 డిగ్రీల నుండి 32.3 డిగ్రీలు, రామగుండంలో కనిష్టంగా 17 డిగ్రీలు కాగా గరిష్టంగా 32.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.







'పద్మవిభూషన్' పురస్కారానికి ఎంపికైన మెగాస్టార్ చిరంజీవిని అభినందించి సత్కరిస్తున్న తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క. చిత్రంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, హాజరైన ప్రముఖులు తదితరులు

# సందీప్ కిషన్ 'మాయవన్' షెడ్యూల్

హీరో సందీప్ కిషన్, క్రియేటివ్ డైరెక్టర్ సివి కుమార్ కాంబినేషన్‌లో వచ్చిన సెన్సే షనల్ హిట్ ప్రాజెక్ట్ జెడ్, మాయవన్ తర్వాత సెకండ్ పార్ట్ కోసం రెండోసారి చేతులు కలిపారు.. మాయవన్ అనే టైటిల్‌తో రూపొందుతోంది.. ఈ సీక్వెల్‌ను ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలోరూపొందే ఈచిత్రాన్ని అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై.లి సమర్పిస్తోంది.. రాం బ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. కిశోర్ గరికిపాటి ఎగ్జి



క్యూటివ్ నిర్మాత.. ఈచిత్రంలో బాలీవుడ్ నటుడు, సాహో ఫేం నీల్ నితిన్ ముఖేషన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. తాజాగా ఈచిత్రంలో తన ఫస్ట్ ప్యాక్ షెడ్యూల్‌ను పూర్తిచేశారు. సందీప్ కీలక పాత్రలో , నీల్ ఇద్దరూ ఈసినిమాలో యాక్షన్ ప్యాక్డ్ పాత్రల్లో కన్పించటానికి కొత్తగా మేకోవర్ అయ్యారురర. మాయవన్‌లో సందీప్ కిషన్ సరసన ఆకాంక్ష రంజన్ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. పలు ఓటిటి సిరీస్‌ల్లో నటించిన ఆకాంక్ష మాయవన్‌తో వెండితెరపై ఎంట్రీ ఇవ్వబోతున్నారు.. ఈచిత్రం సూపర్ విలన్‌తో ఒక సామాన్యుడి ఘర్షణ కథగా ఉండనుంది.. ఈచిత్రానికి కారీనతక్ కె.తిల్లై డివోపిగా వ్యవహరిస్తున్నారు.

# సుడిగాలి సుధీర్ 'గోట్' లిరికల్ వీడియో

ప్రముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న చిత్రం గోట్.. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రానికి పాగల్ ఫేమ్ నరేష్ కుప్పిలి దర్శకుడు.. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.. ఈచిత్రానికి చంద్రశేఖర్‌రెడ్డి నిర్మాత.. తాజాగా హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది.. ఈచిత్రం నుంచి అయ్యో పాపం సారూ.. అనే బ్యూటిఫుల్ లిరికల్ వీడియోను తాజాగా విడుదల చేశారు.. సురేష్ బనిసెట్టి సాహిత్యం



అందించారు.. ఈపాటకు లియోన్ జేమ్స్ సంగీతం అందించారు.. హీరోసుధీర్, హీరోయిన్ దివ్యభారతిపై చిత్రీకరించిన ఈ పాట వినసొంపైన బాణీలతో , క్యాచీ పదాలతో ఆకట్టుకునేలా ఉంది.. నిర్మాత మాట్లాడుతూ, ప్రస్తుతం హైదరాబాద్‌లోషూటింగ్ జరుగుతోందని తెలిపారు.. హీరో, హీరోయిన్లపై కొన్ని కీలక సన్నివేశాలతోపాటు యాక్షన్ ఎపిసోడన్స కూడ చిత్రీకరిస్తున్నట్టు తెలిపారు. ఖర్చువిషయంలోన ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని తెలిపారు. సాంకేతికంగా కూడ చిత్రం ఉన్నతస్థాయిలో ఉంటుందన్నారు. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈచిత్రం మైల్‌స్టోన్‌గా ఉంటుందన్నారు.

# 'రజాకార్' లిరికల్ సాంగ్

బాబీ సింహా, వేదిక, అనుష్యత్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశపాండే నటించిన సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణ రెడ్డి నిర్మిస్తున్నచిత్రం రజాకార్.. త్వరలోనే విడుదలకు రెడీ అవుతోంది.. ఈసినిమా నుంచి ప్రాణం



గడ్డిపోస అనుకో. అనే లిరికల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ విడుదల చేశారు.. బీమ్ సిసిరోలియో సంగీతం అందించారు. సింగర్ శంకర్ మహాదేవన్ ఆలపించారు. నేషనల్ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ సాహితనయం అందించారు.. చిత్ర దర్శకుడు మాట్లాడుతూ, మా సినిమాలోని ఎమోషన్‌ని అర్ధంచేసుకుని పాటను సుద్దాలగారు అద్భుతంగా రాశారన్నారు.. బీమ్స్ మంచి సంగీతం అందించారని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ, రాజాకార్లను ఉద్దేశించి మాత్రమే ఈసినిమా తీశామన్నారు. ఈచిత్రంలో మెయిన్ థీమ్‌ను వివరించే ప్రాణం గడ్డిపోస అనుకో.. అనే లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశామన్నారు. త్వరలో చిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామన్నారు.




# టిఎఫ్‌డిఏ ఎన్నికల ప్యానెల్ సమావేశం

తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ 2024 ఎన్నికల సందర్భంగా వి.సముద్ర ప్యానెల్ తమ మేనిఫెస్టోతో ముఖ్య సమావేశానిన ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో తమ ప్యానెల్ ఎన్నికైతే, టిఎఫ్‌డిఏ ద్వారా భవిష్యత్‌కు ఏం చేయాలి.. అనే ప్రణాళికతో ముందుకు వచ్చారు. ఈ సమావేశంలో దర్శకుడు వి.సముద్ర, మద్దినేని రమేష్, మధుసూదన్‌రెడ్డి, కస్తూరి శ్రీనివాస్ మాట్లాడారు.. సముద్ర మాట్లాడుతూ, నేను దర్శకుడిఆ 18 సినిమాలు చేశానని తెలిపారు. అందులో12 హిట్



అయ్యాయని పేర్కొన్నారు. దాదాపు 170 మంది అసోసియేట్ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు నా వదనద నుంచి ఇండస్ట్రీకి పరిచయం అయ్యారని తెలిపారు. టిఎఫ్‌డిఏ 2024 ఎన్నికల్లో ప్రెసిడెంట్‌గా పోటీ చేస్తున్నానని తెలిపారు. పదవీ కాంక్షతో కాకుండా అందరికీ సేవ చేయలి అనే ఆలోచనతో పోటీ చేస్తున్నానని అన్నారు. పుట్టినపుడుతల్లి పెరిగినపుడు తండ్రి ఎదిగినపుడు సమాజం గర్వపడాలి అనే ఆలోచనలో ఉండండని తెలిపారు. ఈ టిఎఫ్‌డిఏ ఎన్నికల్లో నన్ను గెలిపిస్తే ప్రెసిడెంట్‌గా నేను చేపట్టిన బాధ్యతల్ని మా మేనిఫోస్టోలో ఉన్న హామీలను కచ్చితంగా నిర్వహిస్తానని మాటిస్తున్నానని తెలిపారు. కార్యక్రమంలో మద్దినేని రమేష్, మదుసూదన్‌రెడ్డి, కస్తూరి శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.

# 'ట్రూ లవర్' రిలీజ్ వేడుక

మణికందన్, శ్రీ గౌరి ప్రియ, కన్న రవి లీడ్ రోల్స్‌లో నటిస్తున్నచిత్రం ట్రూ లవర్.. ఈసినిమాను మిలియన్ డాలర్ స్టూడియోస్, ఎంఆర్‌పి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై నజేరత్ పసీలియన్, మగేష్ రాజ్ పసీలియన్, యువరాజ్ గణేషన్ నిర్మించారు. ఓ విభిన్నమైన ప్రేమకథగా దర్శకుడు ప్రభురామ్ వ్యాస్ రూపొందించారు. ఈ సినిమాకు తెలుగులో మాస్ మూవీ మేకర్స్, మారుతి



టీం ప్రొడక్షన్‌పై స్టార్ డైరెక్టర్ మారుతి, ప్రొడ్యూసర్ ఎస్‌కెఎన్ ప్రజెంటర్స్‌గా ఉన్నారు. ఈసినిమా ఈనెల 10న విడుదల కానుంది.. తాజాగా ట్రైలర్‌ను హైదరాబాద్‌లో విడుదల చేశారు. కార్యక్రమంలో రైటర్ రాకేందు మౌళి, నిర్మాత వంశీ నందపాటి, హీరోయిన్ శ్రీగౌరి ప్రియ, ప్రొడ్యూర్ ఎస్‌కెఎన్, హీరో మణికందన్, డైరెక్టర్ మారుతి తదితరులు మాట్లాడారు.

# దుల్కర్ సల్మాన్ 'లక్కీ భాస్కర్' ఫస్ట్‌లుక్

ప్రముఖ నటుడు,మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి వారసుడిగా కెరీర్‌ను ప్రారంభించిన దుల్కర్ సల్మాన్ , అనతికాలంలోనే తన ప్రత్యేకతను చాటుకున్నారు. వివిధ భాషల ప్రేక్షకుల మనసు గెలుచుకుని పాన్‌ఇండియా నటుడిగా ఎదిగారు. గత 12 ఏళ్లుగా తన నటనతో ఎంతో పేరు సాధించారు.. ఇప్పటికే చిరస్థాయిగా నిలిచిపోయే పలుచిత్రాలను అందించారు. దుల్కర్ సల్మాన్ తన తదుపరి చిత్రం లక్కీ భాస్కర్.. కోసం అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించే అద్భుతమైన చిత్రాలను అందించే ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో చేతులు కలిపారు.. వినోద భరితంగా, హృదయాన్ని కదిలించే కథలతోతనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న రచయిత, దర్శకుడు వెంకీ అట్లూరిఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.నటుడిగా దుల్కర్ 12 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా లక్కీభాస్కర్ నుంచి తాజాగా మేకర్స్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. మగధ బ్యాంక్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న లుక్‌లో ఆయన కన్పించారు. 80ల కాలంలో నాటి ముంబై నేపథ్యంలో ఈసిని మా తెరకెక్కుతోందని మేకర్స్ తెలిపారు.. సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి ఈసినిమా అంతా ఒక సాధారణ మనిషి అసాధారణమైన ప్రయాణం గురించి అని నిర్మాతలు చెబు తున్నారు. . విభిన్న కథతో ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించటానికి దుల్కర్ సల్మాన్, వెంకీ అట్లూరి కృషిచేసున్నారు..తాజాగా ఈసినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.. మేకర్స్ ఏ విషయంలో రాజీ పడకుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. సార్ వంటిఘన విజయం తర్వాత వెంకీ అట్లూరి,



సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కలయికలో తెరకెక్కుతున్న సినిమా కావటంతో ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అద్భుతమైన చిత్రాన్ని అందించాలని నిర్మాతలు భావిస్తున్నారు. లక్కీ భాస్కర్ ఎలాంటి సందేహం లేకుండా ప్రేక్షకులను మెప్పించే గొప్ప చిత్రం అవుతుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు. జాతీయ అవార్డు గ్రహీత జీవి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తునాననరు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రాన్ని సమర్పిస్తోంది. యువ అందాల తార మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలుచేస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో ప్రకటించనున్నారు.

# న్యూటాలెంట్‌ను ప్రోత్సహించటానికి...

బ్లాక్ బస్టర్ దర్శకుడు త్రినాధరావు నక్కిన చిత్ర పరిశ్రమలోన్యూ టాలెంట్‌ను, న్యూ కమ్మర్సను ప్రోత్స హించటానికి నక్కిన నరేటివ్స్ పేరుతో కొత్త బ్యానర్‌ను స్థాపించారు.. మంచి కథతో ఈ బ్యానర్‌లో రాబోయే తొలి చిత్రం షూటింగ్ దాదాపు పూర్తికావచ్చింది.. న్యూ ఏజ్ కంటెంట్ , కొతనత కథలను ప్రోత్స హించటానికి స్థాపించిన బ్యానర్ అని అన్నారు.. మంచి యంగ్ టాలెంట్ ఉన్న వారితో ఓ సినిమాను చేశామని, షూటింగ్ పూర్తి కావచ్చిందన్నారు.. త్వరలోనే టైటిల్, ఫస్ట్‌లుక్ లాంచ్ చేస్తామని దర్శకుడు త్రినాధరావు నక్కిన తెలిపారు.

# 'మస్తు షేడ్స్ ఉన్నాయి రా..' పాటకు అనూహ్య స్పందన

తన కామెడీ సీన్స్‌తో ప్రేక్షకుల్ని ఎంతగానో అలరిస్తున్నారు అభినవ్ గోమఠం.. తనకంటూ కామెడీ పరంగా ఒక యూనిక్ బేస్‌ను ఈ నగరానికిఏమైంది.. సినిమా ద్వారా క్రియేట్‌చేసుకున్నారు. ఆ తర్వాత మీకు మాత్రం చెప్తాను.. సినిమాలోకూడా తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్నారు..



ఓటిటిలో రిలీజైన సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్‌లోకూడ తన సత్తా చాటుకున్నారు. ప్రస్తుతం మస్తు షేర్స్ ఉన్నాయ్ రా.. అనే రొమాంటిక్ కామెడీ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఈచిత్రంలోని మొదటి పాటను విడుదల చేశారు.. హలో అమ్మాయి... అనే పాటలో మెలొడీతోపాటు సాహిత్యం అద్భుతంగా ఉంది.. ఈ పాటకు కిట్టు, విస్సా ప్రగడ లిరిక్స్‌రాశారు. టీ సంజీవ్ అద్భుతమైన మ్యూజిక్ అందించారు.. సిద్ శ్రీరామ్ గానంతో ఈపాటకే అందం వచ్చిందని చెప్పొచ్చు.. ఈచిత్రం మొతనతం హీరో తన ప్రేయసి చుట్టూ తిరుగుతూ తన ప్రేమను తాలూకా భావాన్ని వ్యక్తపరుస్తూ ఉంటాడు. హీరోయిన్ పాత్రలో వైశాలి రాజ్ నటించింది. .ఈ సాంగ్‌లో అభినవ గోమఠం , వైశాలి ఇద్దరూ ఫీల్ గుడన రొమాన్స్‌ను పండించారు. కాసుల క్రియేటివ్ వర్క్స్ బ్యానర్‌పై వచ్చిన ఈచిత్రానిన తిరుపతిరావు డైరెక్షన్ చేయగా, భవాని కాసుల , ఆరీం రెడ్డి అండ్ ప్రశాంతి.వి. ప్రొడ్యూస్ చేశారు.. పొలిమేర 2 ద్వారా వంశీ నందిపాటికి ప్రొడ్యూసర్ డిస్ట్రిబ్యూటర్‌గా పేరొచ్చింది.. ఈ వంశీ నందిపాటి ఈ 'మస్తు షేడ్స్ ఉన్నాయి రా..' చిత్రాన్నికూడా ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 23న రిలీజ్ చేయబోతున్నారు.

# గూడెం దాటి హిమాలయాల వైపు..




**ఆడపిల్లకు చదువేంటి? కులం నుంచి బహిష్కరిస్తామన్నారు. ఆమె భయపడలేదు. నెలసరి రోజుల్లో ప్రత్యేక గుడిసెల్లో బందీ కావాలన్నారు. ఆమె చూపు మాత్రం ఆ గూడెం దాటి హిమాలయాల వైపు మళ్లింది. కట్టుబాట్లనీ, అనాచారాలనీ ఎదిరించి ధైర్యంగా వేసిన అడుగులు మడావి కన్నీబాయిని తెలంగాణ అడ్వెంచర్ టూరిజం బ్రాండ్ అంబాసిడర్‌ని చేశాయి. త్వరలో ప్రధాని మోదీ నుంచి అవార్డు అందుకోనున్న సందర్భంగా ఆమె గుర్చి తెలుసుకుందాం..**

కొలాం తెగ నుంచి ధైర్యంగా బయటకొచ్చి చదువుకొనే అమ్మాయిలు చాలా తక్కువ కారణం.. వాళ్ల కఠినమైన కట్టుబాట్లే. నెలసరి మొదలయితే.. ఊరికి దూరంగా పూరి గుడిసెల్లో ఉంచుతారు. అలా ఒంటరిగా ఉండాల్సి వచ్చినప్పుడు పాముకాట్లకి, క్రూరమృగాల దాడులకు బలయ్యే వాళ్లూ ఎక్కువే. అలాంటి తెగ నుంచి వచ్చిన కన్నీబాయి సాహసాలు, పర్వతారోహణ బృందాలకు నాయకత్వం వహిస్తోందంటే ఆశ్చర్యమేగా? కన్నీబాయిది. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని భీమన్‌గొంది. ఊరి పెద్దలు వద్దంటున్నా తండ్రి సహకారంతో చదువుకుంది. అప్పుడు నాకు పదమూడేళ్లుంటాయి. అమ్మానాన్న ఏదో విషయంలో బాధపడుతున్నారనిపించి విషయమేంటని అమ్మనడిగా. మేం సాగు చేస్తున్న వ్యవసాయ భూమిని ఎవరో కబ్జా చేశారని చెప్పింది. గ్రామ పెద్దలూ అతనికే వత్తాసు పలికారు. ఇలా కాదని ఓ దరఖాస్తు రాసుకొని ఐటిడిఎ పివో కార్యాలయం ఉన్న ఉట్నూరుకెళ్లా. ఆ వయసులో నా ధైర్యం చూసి ముచ్చటపడిన అక్కడి పివో సౌరబ్ గౌర్ ఆర్డీవో, తహసీల్దార్, రెవెన్యూ సిబ్బందిని మా గ్రామానికి పంపి.. మా భూమిని మాకుతిరిగి ఇప్పించారు. అప్పుడే నాకు చదువు విలువ తెలిసింది' కన్నీబాయిని బంధువులు, ఊరిపెద్దలు ఆడబిడ్డ ఇలా ఉండటం సరికాదన్నా తనకిష్టమైనక్రీడలవైపు మళ్లింది.

**పత్రికల్లో చూసి...** ఇంటర్ చదువుతున్నప్పుడే కన్నీ తండ్రిని కోల్పోయింది. 2014లో ఆదిలాబాద్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ యువజనకేంద్రం వాళ్లు పారాచూట్ వంటి సాహసక్రీడల్లో ఉచితంగా శిక్షణ ఇస్తామంటూ పత్రికా ప్రకటన ఇచ్చారు. అది చూసి కన్నీ ఆ శిక్షణ తీసుకోవడమే కాదు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించింది. ఆ విజయం ఇచ్చిన ఉత్సాహంతో తెలంగాణ అడ్వెంచర్ క్లబ్‌ఆధ్వర్యంలో వాటర్ రాపెల్లింగ్, పర్వతారోహణ ల్లోనూ శిక్షణ తీసుకుంది. అలా 2019లో హిమాలయాలని అధిరోహించింది. 2022లో పంగర్చుల పర్వతారోహణ బృందానికి నాయకత్వమూ వహించింది. ఈ ఘనత సాధించిన తొలి ఆదివాసీ మహిళగా ఆమె రికార్డు సృష్టించింది.



విశాఖపట్నంలో నిర్వహించిన ప్రపంచ స్థాయివాటర్ రాపెల్లింగ్ పోటీల్లోనూ మొదటి బహుమతి దక్కించుకుంది. గతేడాది ఆదిలాబాద్‌లోని గాయత్రి జలపాతంలో నిర్వహించిన ప్రపంచస్థాయి వాటర్ రాపెల్లింగ్ పోటీల్లోనూ కెప్టెన్‌గా వ్యవహరించింది. వీటికి గుర్తింపుగా తెలంగాణ అడ్వెంచర్ టూరిజం ఆమెను బ్రాండ్ అంబాసిడర్‌ని చేసింది. నా యాత్రలకు అవసరమైన డబ్బుని ప్రభుత్వం, ఐటిడిఎ, పోలీస్‌శాఖలు అందించేవి. ఎవరెస్ట్ ఎక్కాలన్నది నా కల. నాలానే మా ఆదివాసీ అమ్మాయిలూ ముందుకు రావాలని.. వారికీ ఈ క్రీడల్లో శిక్షణ ఇస్తున్నా అంటోంది కన్నీ. సాహసక్రీడల్లో ఆమె అందించిన శిక్షణతో గిరిజన యువత స్థానికంగా అడ్వెంచర్ క్లబ్‌లు ఏర్పాటు చేసి ఉపాధి పొందుతున్నారు. ఆమె చేసిన సాహసాలకు గుర్తింపుగా అంతర్జాతీయ పర్వతారోహణ దినోత్సవం సందర్భంగా మౌంటెన్ లవర్స్ పురస్కారాన్ని అందుకుంది. ఢిల్లీలోని అడ్వెంచర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చేతులమీదుగా త్వరలో 'బెస్ట్ అడ్వెంచర్'అవార్డునూ అందుకోనుంది. ❑

# కురులకు గ్రేప్‌సీడ్ ఆయిల్



**కొబ్బరి, బాదం, ఆలివ్ అంటూ కురుల పోషణకి చాలా రకాల నూనెలనే వాడుతుంటాం కదా? ఈసారి గ్రేప్ సీడ్ ఆయిల్‌నీ ప్రయత్నించి చూడండి. శీతకాలంలో జుట్టు రాలడం, చుండ్రు, చిట్లిపోవడం వంటి ఎన్నో సమస్యలకు ఇది చెక్ పెట్టేయగలదు.**

❖ చాలా తేలిగ్గా ఉండే ఈ నూనె చర్మంలోకి త్వరగా ఇంకిపోతుంది. విటమిన్ ఇ, లినోలిక్ యాసిడ్‌లు కురులు ఆరోగ్యంగా పెరిగేలా చేస్తాయి. పాలిఫినాల్స్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఈ నూనెలో మెండుగా ఉంటాయి. ఇవి కురులు చిట్లడం తెగడానికి అడ్డుకట్ట వేస్తాయి. అధిక మొత్తంలో ఉండే న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు కురులకు కావాల్సిన పోషణను అందించి వేగంగానే కాదు. దృఢంగా ఎదిగేలా చూస్తాయి.

❖ చలికి మాడు త్వరగా పొడిబారుతుంది. ఫలితమేచుండ్రు. దానికి సూక్ష్మజీవులూ జోడైతే అలర్జీలు వగైరా కూడా పలకరిస్తాయి. పావుకప్పు బాదం నూనెలో స్పూను గ్రేప్ సీడ్ ఆయిల్, రెండు చుక్కల రోజ్‌మెరీ నూనెని కలిపి జుట్టుకి రాయండి. తర్వాత మర్దనా చేస్తే మాడుకు తేమ అంది.. మృతకణాలూ తొలగిపోతాయి.

❖ కప్పు డిస్టిల్డ్ వాటర్‌కి రెండు టేబుల్ స్పూన్ల గ్రేప్‌సీడ్ ఆయిల్, నాలుగు చుక్కల ఎసెన్షియల్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని స్ప్రే బాటిల్‌లో పోసుకొని జుట్టుకి స్ప్రే చేసుకుంటే సరి. జుట్టు మెత్తగా మారుతుంది. ❑

# మొటిమలకు మంచి మందు



• టీ ట్రీ నూనె మొటిమలకు మంచి మందు. ఇది చర్మంలో త్వరగా ఇంకి పోతుంది. దీంతో ముఖాన్ని రాత్రి సమయాల్లో మృధువుగా మర్దనా చేసుకుంటే మొటిమలు రాకుండా పరిరక్షిస్తుంది. • తలలో చుండ్రు కూడా మొటి మలకు ప్రభావాన్ని చూపుతాయి. మరికొందరికి సబ్బు, షాంపూవంటివి మారినప్పుడు కూడా మొటిమలు వస్తాయి. కొందరిలో హార్మోన్ల ప్రభావమూ కారణమవుతుంది. వైద్యులను సంప్రదించి ఈ సమస్యనుంచి బయటపడాలి. • మొటిమలు తగ్గుముఖం పడుతున్నప్పుడు చాలామంది గొటితో గిల్లుతుంటారు. దీన్ని వల్ల ఆ ప్రాంతంలో మచ్చలేర్పడి శాశ్వతంగా ఉండి పోతాయి. వీటిపై రోజుకి రెండుసార్లు పుచ్చకాయ రసం లేదా తేనె రాస్తే చాలు. మటుమాయం అవుతాయి. ముఖమూ కాంతులీనుతుంది. ❑

# అప్పుడు వ్యాయామం వద్దు !

**కలతలేని నిద్ర కావాలని ఎవరికి మాత్రం ఉండదు? కానీ ఏవో సమస్యలు.. మరెన్నో ఒత్తిళ్లు ఆఫీస్‌పని, ఇంటిపని.. ఇలా కారణం ఏదైనా ఆడవాళ్లు నాణ్యమైన నిద్రకు దూరమవుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. మరి ఈ సమస్య నుంచి బయటపడాలంటే..**

• క్రమం తప్పకుండా వ్యాయామం అలవాటు చేసుకుంటే.. మనకు చక్కని నిద్రపడుతుంది.



కానీ ఈ వ్యాయామం సాయంత్రం సమయాల్లో మాత్రం చేయకూడదు. ఎందుకంటే వ్యాయామం చేయడం వల్ల మెలటోనిన్ ఉత్పత్తి అయ్యి.. రాత్రి నిద్రకు భంగం కలిగిస్తుంది. అలాగే నిద్రించే రెండు గంటల ముందు టీ, కాఫీలకు దూరంగా ఉండాలి.

• రాత్రి భోజనంలో ప్రొటీన్ ఆహార తీసుకోకుండా ఉంటేనే మేలు. ఎందుకంటే అది జీర్ణం అవడానికి చాలా సమయం పడుతుంది. బదులుగా తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకుంటే మంచి నిద్రకు దోహదం చేస్తుంది. నిద్రపోయే ముందు గోరువెచ్చని నీటిలో కాస్త యూకలిప్టస్ ఆయిల్ వేసుకుని స్నానం చేస్తే చక్కగా నిద్రపడుతుంది. లేదంటే ఓ ఏడెనిమిది గుమ్మడి గింజలు తిని చూడండి. ఇవి హాయినిద్రను అందిస్తాయి.

•. ఫోన్ చూస్తూ నిద్రలోకి జారుకోవడం కాకుండా.. నిదురించడానికి గంట ముందే కంప్యూటర్లు, టివిలు, స్మార్ట్‌ఫోన్‌లకు దూరంగా ఉండండి. లేదంటే వాటి నుంచి వెలువడే నీలికాంతి నిద్రను దూరం చేస్తాయి. సమతులాహారం తీసుకోవటంతోపాటు పొటాషియం, మెగ్నీషియం ఎక్కువగా ఉండే ఆహారపదార్థాలను తీసుకోవాలి. అలాగే నిద్రపోయే ముందు శరీరాన్ని,

# ఉదయాన్నే ఇవొద్దు !

**వేగంగా చేసేసుకోవచ్చు అని అల్పాహారంగా కొన్ని త్వరగా చేసుకునేవి ఎంచుకుంటూ ఉంటాం కదూ! కానీ అవి శరీరానికి మేలు చేయకపోగా చేటు చేయొచ్చని తెలుసా ?**

• ఓట్స్, చిరుధాన్యాలు.. డైట్‌ను అనుసరించే అమ్మాయిల ఎక్కువ ఎంపిక ఇదే. అల్పాహారంలో వీటిని తీసుకోవడం మంచిది కూడా. అయితే ఇవీ రెడీమేడ్‌గా దొరుకుతున్నాయి. వాటిలో చక్కెరలున్నా.. విడిగా మీరు కలుపుకొన్ని శరీరానికి ఒనగూరే మంచేమీ ఉండదు. చక్కెరలు లేనివి



ఎంచుకోండి. తీయదనం కావాలనుకుంటే పండ్ల ముక్కలనో, తేనెనో చేర్చుకుంటే ప్రయోజనం.

• ఉదయాన్నే పెరుగు తీసుకుంటే శరీరానికి మేలు చేసే ప్రొబయాటిక్స్ అందుతాయి. రోగనిరోధకతా పెరుగుతుంది. అలాగని రుచి కోసం ఫ్లేవర్డ్ యోగర్ట్‌లు ఎంచుకోవట్లేదు కదా? వీటిలోనూ చక్కెర, ఆర్టిఫిషియల్ ఫ్లేవర్లను జోడిస్తారు. అల్పాహారంలో వీటిని చేర్చుకుంటే గ్లూకోజ్ స్థాయులు పెరుగుతాయి. బదులుగా పెరుగులో పండ్ల ముక్కలు వేసుకొని ప్రయత్నించండి.

•. చకాచకా చేసుకోవాలి అనుకున్నప్పుడు బ్రెడ్ ఆపద్బాంధవిలా కనిపిస్తుంది కదూ! కేక్స్,మఫిన్స్‌ని చూస్తే మన అమ్మాయిల మనసేమో ఊరుకోదు. కానీ వీటి తయారీకి వాడే మైదాతో మనకు చేటు. ఇంకా వీటిలో ఫైబర్, న్యూట్రియంట్లు ఉండకపోగా జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలిగిస్తాయి. బదులుగా తృణధాన్యాలతో చేసినవి ఎంచుకుంటే సరి. కోడిగుడ్డు, కూరగాయలముక్కలు వంటివిచేర్చుకుంటే అదనపు ప్రయోజనం.

• ప్రొటీన్ అందుతుందని ప్యాకేజ్‌డ్ మాంసాహారాన్నీ తీసుకోవద్దు. వీటిలో నిల్వకారకాలు, సోడియం అధిక మోతాదులో ఉంటాయి. అంతగా అవసరమైతే తాజా మాంసాన్ని అదీ తక్కువ నూనెతో చేసినవి తీసుకుంటే మేలు. ❑

# రక్తహీనత తగ్గించే తేగలు..



**తాటిటెంకల్ని నాటితే వచ్చే మొలకలే తేగలు. చలికాలంలో ఇవి ఎక్కువగా కనిపిస్తుంటాయి. వీటిని ఉడకబెట్టినా, కాల్చి తిన్నా.. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయి. అవేంటో తెలుసుకుందామా!**

❖ తేగల్లో బి1, బి2, బి3, సి విటమిన్లతోపాటు పొటాషియం, ఫాస్పరస్, క్యాల్షియం, మెగ్నీషియం, ఐరన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి పోషకాల లోపాన్ని తగ్గిస్తాయి. ముఖ్యంగా ఇందులోని విటమిన్ సి తెల్ల రక్తకణాల సంఖ్యను పెంచి, వ్యాధినిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. అంతేకాదు, తేగలకు బ్లడ్ క్యాన్సర్‌ని తొలి దశలోనే నిర్మూలించే శక్తి కూడా ఎక్కువేనట.

❖ బరువు తగ్గానుకునే వారికి తేగలు మంచి ఎంపిక. వీటిల్లో పిండిపదార్థాలతో పాటూ పీచూ ఎక్కువగా ఉండి బరువుని తగ్గిస్తాయి. రక్తంలో కొలెస్ట్రాల్ పేరుకునే అవకాశం ఉండదు కాబట్టి గుండె జబ్బులు వచ్చే ఆస్కారమూ తక్కువే.

❖ తాటి తేగల్ని మధుమేహులు తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి. ఇందులోని క్యాల్షియం ఎముకలకు బలాన్నిస్తుంది బలహీనతతో బాధపడే స్త్రీలు రోజుకో తేగను తింటే ఈ సమస్యను సులువుగా అధిగమించొచ్చు. ❑

# కొత్త మార్పులను ఆహ్వానిద్దాం..

జీవితంలో సంతోషాలు.. కొత్త మార్పులను ఆశిస్తూ నూతన సంవత్సరాన్ని ప్రారంభిస్తాం. **పిల్లల విషయంలోనూ కొత్త మార్పులను ఆహ్వానిద్దామా? ఎలాగంటే..**

❖ ఏ లోటూ రాకుండా పెంచాలి.. ప్రతి అమ్మా తన పిల్లల విషయంలో ఇలానే ఆశిస్తుంది. అందుకే అడగకముందే అన్నీ అమర్చి పెడతాం. అలాకాకుండా ఈ సారి వాళ్ల పనులు వాళ్లే చేసుకునేలా చూడండి. స్నానానికి ముందు టవల్, వేసుకోవాల్సిన దుస్తులు తీసుకోవడం.. సమయానికి సిద్ధం అవడం లాంటి రోజువారీ అంశాలు అలవాటు చేయండి. స్వతంత్రంగా ఆలోచించడం అలవాటు అవుతుంది. ఒకట్రెండు రోజులు ఆలస్యమైనా పర్లేదు. తర్వాత వాళ్లే అలవాటు పడతారు.

❖ పిల్లలకు ఎక్కువ సమయం కేటాయిస్తేనే మంచి అమ్మానాన్నలు.. లేదంటే కానట్లే అని బాధపడుతుందటారు చాలామంది. అలా ఆలోచించనక్కర్లేదు అంటారు నిపుణులు. ఎంతసేపు కాదు ఎంత నాణ్యమైన సమయాన్ని ఇచ్చామన్నది ముఖ్యమట. ఆ సమయంలో వాళ్లతో మాట్లాడటం, ఆటలు, కథలు చెప్పడం. ఇలా వారితో కలిసి చేసే పనులకే ప్రాధాన్యమిస్తే మంచిది. ఈ రకంగా ప్లాన్ చేసుకోండి. అయితే తప్పక ఆ షెడ్యూల్ పాటించాలి. అంతేకాదు ఆ వేళలో 'నో డిజిటల్' నియమాన్నీ తప్పక పాటించాలి.

❖ రోజూ దగ్గరుండి కూర్చోబెట్టి చదివించినా మార్కులు తగ్గడం.. పనిగట్టుకొని ఇలా చేయొద్దని చెప్పినా మాట వినకపోవడం లాంటివి చూసినపుడు కోపం, విసుగు వచ్చేస్తాయి. లోపం మనలోనే ఉందా అన్న సందేహమూ కలుగుతుంది. పిల్లల పెంపకంలో ఇవన్నీ సహజమే. అలాంటప్పుడు ఇలా అవుతోందే అని బుర్ర బద్దలు కొట్టుకుంటేనే సమస్య. బదులుగా ఏం చేస్తే ఈ తీరు మార్చొచ్చు అని ఆలోచించమంటున్నారు నిపుణులు.

❖ ఈ తరం పిల్లల ఆలోచనలు చాలా వేగంగా మారిపోతున్నాయి. మనం చెప్పినట్లే సాగాలి అంటే వాళ్లు మరింత మొండికేస్తారు. వాళ్ల ఆలోచనలనీ వినండి. కావాలంటే సూచనలు ఇవ్వండి దాంతోపాటు ఫలితం ఏదైనా బాధ్యత



తీసుకోవాలన్న స్పృహ కలిగిస్తే వాళ్లూ జాగ్రత్తగా ఉంటారు. ఈ తీరు వాళ్లలో ఆత్మ విశ్వాసం పెంచడమే కాదు.. ఏది చేసినా ఒకటికి రెండుసార్లు సరిచూసుకుంటారు. ❑

# రాజస్థాన్ మిఠాయి రుచులు

**సాయంత్రం పూట అలా ఏ పానీపూరీనో, చాట్‌నో తినడానికి వెళ్తే మనకి ఎక్కువగా పలకరించేవి రాజస్థాన్ తోపుడు బళ్లే. నిజానికి రాజస్థాన్ స్వచ్ఛమైన నేతితో చేసిన మిఠాయిలకు ప్రసిద్ధి అని తెలుసా? ఘేవర్, మావా, ఇమ్మర్తి, దిల్ కుసార్ లాంటివి రాసజస్థాన్ ప్రత్యేకం.**


**ఘేవర్ :** సన్నని చిల్లులతో జల్లెడలా కనిపిస్తుంది. చూడగానే దీన్ని ఎలా చేస్తారా అనిపించేలా ఉంటుంది. తీజ్, రక్షాబంధన్ల ప్రత్యేకంగా ఈ ఘేవర్‌ని తయారుచేస్తారు. పైన పాలతో చేసిన రబ్డీ వేస్తే రుచి మహాద్భుతంగా ఉంటుంది. అందుకే ఒకప్పుడు రాస్థాన్‌కే పరిమితం అయిన ఈ వంటకం ఇప్పుడు దాదాపు అన్ని నగరాల్లోనూ దొరుకుతుంది.



**లప్సీ :** పాలు, గోధుమలు, నెయ్యి, బెల్లంతో చేసే ఈ వంటకాన్ని పురాతన కాలం నుంచీ దేవతలకి నైవేద్యంగా సమర్పిస్తున్నారు. ఇందులో చాలా రకాలు ఉంటాయి. ఆటాలప్సీ, గులాబీలప్సీ, బాదంలప్సీ ఇలా అనేకరకాలుగా వండుతారు. పండగలప్పుడు ప్రముఖంగా కనిపించే వంటకం ఇది. దీపావళినాడు పెసరపప్పుతో చేసిన మూంగ్‌దాల్ లప్సీని వండటం స్థానిక ఆచారం. దంచిన మొక్కజొన్నలతో చేసిన జాజరియా లప్సీని ఒకసారి తింటే మరిచిపోలేరట.

**పంజీరి :** కృష్ణుడికి నైవేద్యంగా వండే ఆయుర్వేద వంటకం ఇది. ఐదు ఔషదాలతో వండే వంటకం కాబట్టి దీనిని పంజీరి అంటారు. ప్రధానంగా శొంఠి, మిరియాలతో చేస్తారు. కృష్ణాష్టమి నాడు దేవకీ, యశోదల కోసం ప్రత్యేకంగా వండుతారట.

**మెతీచూర్ లడ్డు :** లడ్డూల రుచి చూడాలంటే రాజస్థాన్‌లోనే చూడాలి. అవును మనం తినే మోతీచూర్‌లడ్డూ, బేసన్ లడ్డూలు అక్కడి నుంచి వచ్చినవే. అవేనా మార్వారి లడ్డూ, మిల్లెట్ లడ్డూ సహా ఏం తినాలన్నా రాజస్థాన్ వెళ్లాల్సిందే. ఇవేకాదు గుజియా, సూత్రాఫేణి, చుర్మా, గుడ్‌గట్టా, మావాకచోరి, మోహన్‌తార, బూందిలాంటి మనకు తెలియని తీపి మిఠాయిల రుచుల కథలు అక్కడ చాలానే ఉన్నాయి. ❑



# 'దూత'



**భారతదేశ చరిత్రలో మన ఇతిహాసాలలో దూతకు ప్రముఖమైన స్థానం ఉంది.** దూత అంటే సమాచారం తీసుకువచ్చేవాడు. సాధ్యమైనంత వరకు వైరుద్యాలు రూపుమాపి శాంతిని నెలకొల్పేవాడు. దూత, రాయబారి రెండూ ఒక్కటి. ఇప్పటికే వివిధ దేశాలలో మన రాయబారులు ఉన్నారు. అలాగే మన దేశంలో ఉన్నారు. ఇక ఇతిహాసాల విషయానికి వస్తే రామాయణం, మహాభారతంలో దూత ఒక విశిష్టమైన పాత్ర పోషించాడు అని చెప్పక తప్పదు. రామ, రావణ యుద్దంలో హనుమంతుడు దూతగా వచ్చి రావణునికి హిత బోధ చేస్తే, రావణుడు గర్వంతో తూలనాడాడు. హనుమ మాటలు ఏవీ అతని చెవికెక్కక్కలేదు. ఆ దూతను సంహరించండి. అని తన అనుచరులను అజ్ఞాపిస్తే దూతగా వచ్చిన వారిని సంహరించరాదు అని చెప్పిన వాళ్లల్లో విభీషనుడు ఒకరు ఇక దూతను ఏమి చేయక తోకకు నిప్పుపెట్టి వదులుతారు. దూతగా వచ్చిన వారికి ఏ హాని చేయరాదు. వారి మాటలు సావధానంగా వినాలి. ఆలోచించాలి. మహాభారత యుద్ధం జరగరాదు అని శ్రీ కృష్ణుడు పరి, పరి విధాలుగా చెప్పినా కౌరవులు వినిలేదు. శ్రీకృష్ణుని మాటలు హేళన చేశారు. దుర్యోధనుడు మీసం మెలేస్తూ పాండవులకు సూది మోపినంత స్థలం కూడా ఇవ్వనని ఖరాఖండిగా చెప్పాడు. ఒక దశలో బీష్ముడు ఎంత చెప్పినా దుర్యోధనుడు వినలేదు. శ్రీకృష్ణుడు చిరునవ్వు నవ్వి 'రారాజూ! నీవన్నట్లే అగుగాక, యుద్ధమే జరుగుగాక అని చెప్పాడు. దూత మాటలు వినకపోగా అటు రావణుడు, ఇటు దుర్యోధనుడు విముఖత చూపడంతో యుద్ధం జరిగింది. ఫలితం దుష్టులు అంతం అవ్వడం అందుకే దూత మాటలు వింటే చక్కటి ప్రయోజనం కలుగుతుంది. లేదంటే యుద్ధలే శరణ్యం.

- కనుమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

# పిటి ఉషకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు!

**న్యూఢిల్లీ:** భారత దిగ్గజ స్ప్రింటర్, ఇండియన్ ఒలింపిక్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు, ఎంపి పిటి ఉషకు క్రీడాజర్నలిస్టు ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఢిల్లీ నరకీడా జర్నలిస్ట్ అసోసియేషన్‌లు సంయుక్తంగా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డునుప్రదానంచేసింది. ఆదివారం ఢిల్లీలోని నేషనల్ స్పోర్ట్స్‌క్లబ్ ఆఫ్



ఇండియా వేదికగా జరిగిన కార్యక్రమంలో ఆమెకు ఈ పురస్కారం అందచేసారు. బిసిసిఐ ఉపాధ్యక్షుడు రాజీవ్‌శుక్లా భారత మాజీ షూటర్ జస్పాల్ రాణాలు హాజరయ్యారు. ఈ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును పిటి ఉషకంటేముందు విజయ్ అమృత్‌రాజ్(టెన్నిస్)ప్రకాష్ పదుకొణె (బ్యాడ్మింటన్), సునీల్ గవాస్కర్(క్రికెట్), దివంగత మాజీ స్ప్రింటర్ మిల్కాసింగ్‌లు అందుకున్నారు.పిటి ఉష మాట్లాడుతూ నాకెరీర్ లోసాధించిన విజయాలను నేటికీ గుర్తుంచుకుంటున్నందుకు కృతజ్ఞతలని అన్నారు. తాను భారత్ తరపున ఆడుతున్న కాలంలో ఇప్పట 'కక్రీడాకారులకు ఉన్న విదేశీ శిక్షణ, పోషకాహారం, స్పోర్ట్స్ సైకాలజిస్ట్ వంటి సౌకర్యాలు మాకు లేవని, ప్రస్తుతంనేను ఐఒఎలో పనిచేస్తున్నట్లు తెలిపారు. తన దృష్టంతా ఇపుడు పారిస్ ఒలింపిక్స్‌పైనే ఉందని 2036 నాటికి భారత దేశాన్ని క్రీడాశక్తిగా మార్చాలనే ప్రధానమంత్రి నరేంద్రమోడీ లక్ష్యంగా పెట్టుకున్నారని, పారిస్ ఒలింపిక్స్ తర్వాత దీనిపై దృష్టిపెడతామని పిటి ఉష అన్నారు.



## రెండోటెస్టులో 255 పరుగులకు

# భారత్ ఆలౌట్

### ఇంగ్లండ్ ముందు 399 పరుగుల లక్ష్యం

**విశాఖపట్టణం:** ఇంగ్లండ్‌తోజరుగుతున్న రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 255 పరుగులకు ఆలౌట్ అయింది. శుభ్‌మన్‌గిల్ సెంచరీతో రాణించినా ఇతర బ్యాటర్లు సహకరించకపోవడంతో టీమిండియా భారీ స్కోరు చేయలేకపోయింది. భారత బ్యాటింగ్ పడుతూ లేస్తూ సాగింది. మెరుగైన స్థితిలో ఉన్న ప్రతిసారీ వికెట్లు కోల్పోయి కష్టాలు తెచ్చుకుంది.
మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యంతోకలిపి ఇంగ్లండ్ ముందు 399 పరుగుల లక్ష్యం విధించింది. ఓవర్‌నైట్ 28 స్కోరుతోమూడో రోజు ఆటప్రారంభించిన భారత్‌స్వల్పస్కోరుకే పరిమితం అయింది. శుభ్‌మన్‌గిల్ 104 పరుగులచేసి రాణించాడు. అక్షర్‌పటేల్ 45 పరుగులతో పర్వాలేదనిపించాడు. ఇతర బ్యాటర్లు ఒక్కరుకూడా 30 పరుగులు స్కోరుచేయలేకపోయారు. దీనితో భారత్ స్వల్పస్కోరుకే పరిమితం అయింది. వికెట్లు పడుతున్నా శుభ్‌మన్‌గిల్‌మాత్రం రాణించాడు. దాదాపు ఏడాది తర్వాత టెస్టుల్లో మూడంకెల స్కోరు సాధించాడు. ఆదివారం సెంచరీతోకలిపి గిల్ అంతర్జాతీయ క్రికెట్‌లో చేసిన శతకాల సంఖ్య పదికి పెరిగింది.
తొలిటెస్టులో ఇబ్బంది పడ్డట్లే రెండో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లోనూ తడబడ్డారు. టామ్ హర్ట్లీ, రెహాన్ అహ్మద్‌ను ఎదుర్కొనేందుకు భారత బ్యాటర్లు ఇబ్బందులు పడ్డారు. కెప్టెన్ రోహిత్‌శర్మ మాత్రం సీనియర్‌పేసర్ జేమ్స్ అండర్సన్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. శ్రేయస్ అయ్యర్ 29 పరుగులుచేసి కాసేపు నిలబడటంతో భారత్ 111/2తో మెరుగుపడింది.ఆతర్వాత వెంటవెంటనే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింది టీమిండియా. ఆ తర్వాత ఒకదశలో 211/4తో నిలిచిన భారత్ ఇంగ్లండ్‌ముందు 400పరుగులకుపైగా లక్ష్యంనిలిపేలా కనిపించింది కానీ గిల్, అక్షర్‌పటేల్ స్వల్పవ్యవధిలో ఔట్ అయ్యారు. లోకల్‌బాయ్ శ్రీకర్‌భరత్ ఆరుపరుగులతోనే విఫలం అయ్యాడు. చివరిలో రవిచంద్రన్ అశ్విన్ 29 పరుగులుచేయడంతో టీమిండియా స్కోరు 250 పరుగులు దాటింది. ఇంగ్లండ్ బౌలర్లలో టామ్‌హర్ట్లీనాలుగు, రెహాన్ అహ్మద్ మూడు జేమ్స్ ఆండర్సన్‌రెండు, షోయబ్ బషీర్ ఒకటి వికెట్‌తీసారు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ గెలవాలంటే 399 పరుగులుకావాలి. మూడోరోజు చివరిసెషన్‌లో 11 ఓవర్ల ఓటతోపాటు ఇంకా రెండురోజుల ఆటమిగిలి ఉంది. ఇదిలా ఉంటే భారత్‌లో టెస్టుల్లో ఇప్పటివరకూ ఏజట్టు కూడా 387 పరుగులకు మించి ఛేదించలేదు. నాలుగోరోజు పిచ్‌బౌలర్లకు అనుకూలించే అవకాశం ఉంది. ఇదొక్కటే భారతఅభిమానుల్లో గెలుపుపై ఆశలు రేపుతోంది. టీమిండియా బౌలర్లను ఇంగ్లండ్ బానయటర్లకు కళ్లెం వేస్తారా, సిరీస్‌ను 1-1తో సమంచేస్తారో చూడాల్సిందే.

# ప్రిన్స్ ఈజ్ బ్యాక్..




### విమర్శలకు సెంచరీతో చెక్‌పెట్టిన గిల్!

**విశాఖపట్టణం:** పరుగుల వీరుడుగా నమోదయి కొన్ని రోజులుగా విఫలం అవుతూ విమర్శలు ఎదుర్కొంటున్న టీమిండియా యువకిశోరం శుభ్‌మన్‌గిల్ రెండో టెస్టులో చెలరేగిపోయాడు. తన బ్యాటింగ్‌తో అన్నింటికీ చెక్‌పెట్టేశాడు. రెండోటెస్టు రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీతో రాణించాడు. సరైన బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నాడు. అంతర్జాతీయ కెరీర్‌లో వరుసగా పదో సెంచరీని సాధించాడు. ఎందుకు అందరూ తననుప్రిన్స్ అని అంటారో ఈసారి నిరూపించాడు. 24 ఏళ్ల గిల్ వన్డేల్లో ఆరు సెంచరీలు టెస్టుల్లో మూడు సెంచరీలుచేసాడు. టి20ల్లో ఒకసారి ఈఫీట్ అందుకున్నాడు. ఈటెస్టు తుదిజట్టులో గిల్ చోటు సాధిస్తాడా లేదా అన్న సందేహాలు కూడా వచ్చాయి. కొన్నిరోజులుగా పేలవమైన ఫామ్‌లో ఉన్న గిల్‌ను జట్టునుంచి తప్పించాలన్న డిమాండ్‌లు కూడా వచ్చాయి. టీమిండియా యాజమానయం గిల్‌పై నమ్మకం ఉంచింది. అందరి అంచనాలను అందుకుంటూ గిల్‌మూడంకెల మార్కును అందుకున్నాడు. బజ్‌బాల్ టీమ్ ఇంగ్లండ్‌పై బజ్‌బాల్ స్టైల్‌లోనే బ్యాటింగ్‌చేసి 132 బంతుల్లోనే సెంచరీ అధిగమించాడు. రెండో టెస్టులో చెలరేగాల్సిన టీమిండియాకు గిల్ తన ఆటతీరుతో ప్రతిష్టనుపెంచాడు. మంచి బాల్‌లు వదిలేస్తూనే చెత్తబంతులను బౌండరీకి తరలించాడు.గిల్ సెంచరీతోనే భారత జట్టుస్కోరు 200 పరుగులు దాటింది. సెంచరీ తర్వాతక ఆసేపటికే 104 పరుగులవదనద ఔట్ అయ్యాడు. బషీర్ బౌలింగ్‌లో ఫోక్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు.

## భరత్ క్యాచ్‌కు ఫ్యాన్స్ ఫిదా!



**విశాఖపట్టణం:** ఇంగ్లండ్ టెస్టులో బ్యాటింగ్‌పరంగా విఫలం అయినా స్టన్నింగ్ క్యాచ్‌తో టీమిండియా వికెట్‌కీపర్ కెఎస్‌భరత్ మరోసారి ఫ్యాన్స్‌ను ఆకట్టుకున్నాడు. రరెండోటెస్టులో మూడోరోజు ఆటలో భారత్ టాప్‌లో నిలిచింది. గిల్‌సెంచరీతో చెలరేఇగితో సెకండ్ టాప్‌లో అక్షర్‌పటేల్ నితలిచాడు. భరత్ 28 బంతులతో ఆరుపరుగులేచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లోను 17 పరుగులతో నిరాశపరిచాడు. అయితేమొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యంతో ఇంగ్లండ్‌కు భారత్ 399 పరుగుల భారీ లక్ష్యం నిర్దేశించింది. అశ్విన్ తన తొలి ఓవర్‌లోనే డకట్‌ను ఔట్‌చేసి ఇంగ్లండ్‌ను దెబ్బతీసాడు. డకెట్ డిఫెండ్‌కుయత్నించగా ఎడ్జ్‌తీసుకుని తన ప్యాడ్లకు తగిలి బంతి గాల్లోకి ఎగిరింది. భారత్‌వెంటనే చాకచక్యంతో మెరుపువేగంతో కదిలి డైవ్‌చేస్తూ అద్భుత క్యాచ్ అందుకున్నాడు. వెంటనేఅంపైర్ ఔట్‌గాప్రకటించాడు. ఇంగ్లండ్ బ్యాటర్ డకెట్ భరత్ పట్టిన క్యాచ్‌ను చూసి నిస్సహాయంగా మూఐదానం వీడాడు. ఇంగ్లండ్ ఆదివారం ఆటముగిసేసరికి వికెట్‌కోల్పోయి 67 పరుగులుచేసింది. క్రీజులో రెహాన్ అహ్మద్, క్రాలేలు ఉన్నారు. తొలి ఇన్నింగ్స్‌లోభారత్396 పరుగులుచేసిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ 253 పరుగులుచేసింది.

## డేవిస్‌కప్‌లో పాక్‌ను చిత్తుచేసిన భారత్!



**ఇస్లామాబాద్:** ఆరుదశాబ్దాల తర్వాత పాకిస్థాన్ పర్యటనకువెళ్లిన భారత డేవిస్‌కప్ జట్టు చరిత్ర సృష్టించింది. 3-0 తేడాతో పాకిస్తాన్‌ను చిత్తుచేసి ప్రపంచ గ్రూప్‌నంబర్‌వన్‌టైలో చోటు సాధించింది. సింగిల్స్‌పోరులో రామ్‌కుమార్ రామనాథన్, శ్రీరామ్ బాలాజీలు విజయం సాధించగా తాజాగా డబుల్స్‌లో యూకీ బాంబ్రీ, సాకేత్ మైనేనిలు 6-2, 7-6 తేడాతో పాక్‌జోడీ ముజామిల్‌ముర్తజా అకీల్‌ఖాన్ జోడీని ఓడించింది. ఈసిరీస్‌లో భారత్ ఐదు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. రెండు సింగిల్స్, ఒక డబుల్స్‌తో పాటు రెండు రివర్స్ సింగిల్స్ మ్యాచ్‌లు ఆడాలి. ముందు రోజు జరిగిన సింగిల్స్ మ్యాచ్‌ల్లో రామ్‌కుమార్ రామనాథన్ 6-7, 7-6, 6-0తో ఖురేషి ఇసాముల్ హక్‌పై నెగ్గితే మరోపోరులో శ్రీరామ్ బాలాజీ 7-5,6-3తో అఖిల్‌ఖాన్‌పై గెలిచాడు. ఫిబ్రవరి 3న భారత్ రెండు సింగిల్స్ మ్యాచ్‌ల్లో నెగ్గిందిజ. ఆదివారం డబుల్స్‌పోరులోనూ టీమిండియాదే విజయం. దీనితో ఇప్పటికే 3-0తో ఆధిక్యంలో ఉన్న భారత్ డేవిస్ కప్ వరల్డ్‌గ్రూప్ వన్‌కు ప్లే ఆఫ్‌లోచోటు దక్కించుకుంది.

# బైజూస్ ఇన్వెస్టర్లకు ఓటింగ్ హక్కులుండవ్..

**ముంబై, ఫిబ్రవరి 4:** సిఇఒ లేదా యాజమాన్య మార్పుపై ఇన్వెస్టర్లకు ఎటువంటి ఓటింగ్ హక్కులూ ఉండవని ఎడ్యుటెక్ దిగ్గజం బైజూస్ స్పష్టం చేసింది. బైజూస్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు, యాజమాన్య నియంత్రణ నుంచి వ్యవస్థాపకుల్ని తొలగించేందుకు అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని (ఇజిఎం) నిర్వహించాలంటూ కంపెనీలో పెట్టుబడులు చేసిన ఇన్వెస్టర్లు డిమాండ్ చేసిన నేపథ్యంలో బైజూస్ బ్రాండ్ నేమ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న




థింక్ అండ్ లెర్న్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ వివరణ ఇచ్చింది. వ్యవస్థాపకుడు, గ్రూప్ సిఇఒ బైజూస్ రవీంద్రన్‌ను మార్చడానికి కొంతమంది ఇన్వెస్టర్లు ఇజిఎం జరపాలంటూ ప్రకటనలివ్వడం విచారకరమని థింక్ అండ్ లెర్న్ పేర్కొంది. ఆర్థిక దుర్వినియోగం, పాలనా లోపాల కారణంగా డైరెక్టర్ల బోర్డును పునర్వ్యవస్థీకరించే తీర్మానం చేసేందుకు డాయిష్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ ప్రోసుస్ నేతృత్వంలో ఇన్వెస్టర్లు విడుదల చేసిన ఇజిఎం నోటీసులో పేర్కొన్నారు. ఈ నోటీసుకు జనరల్ అట్లాంటిక్, పీక్ విఎక్స్, సోఫినా, చాన్ జుకర్‌బర్గ్, ఓవెల్, శాండ్స్ వంటి ఇన్వెస్టర్ల మద్దతు ఉందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వీటన్నింటికీ కలిపి బైజూస్‌లో 30శాతం వాటా ఉంది. బైజూస్‌కు చెందిన యుఎస్ సబ్సిడరీ, అల్ఫా అమెరికా కోర్టులో దివాలా పిటిషన్ దాఖలుచేసింది. మరోవైపు బైజూస్‌కు వర్కింగ్ మూలధనం కొరవడడంతో ఉద్యోగులు వేతనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందని వార్తలు వెలువడుతున్నాయి. ఇదే సమయంలో కొన్ని ఫండ్స్ ప్రస్తుత యాజమాన్యాన్ని మార్చాలన్న డిమాండ్‌కారణంగా ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు బైజూస్ చేపట్టిన రైట్స్ ఇష్యూకు అవాంతరం ఏర్పడిందని విశ్లేషకులు అంటున్నారు. నిర్వహణా అవసరాలకు తాము ప్రతిపాదించిన 200 మిలియన్ డాలర్ల రైట్స్ ఇష్యూకు మెజారిటీ షేర్‌హోల్డర్ల మద్దతు లభించిందని, అయితే దురదృష్టవశాత్తూ కొద్దిమంది ఇన్వెస్టర్లు లేవనెత్తిన సమస్యలతో కంపెనీ, ఉద్యోగులు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తున్నదని బైజూస్ విడుదల చేసిన ప్రకటనలో వాపోయింది. వ్యవస్థాపకుడు ఒక బిలియన్ డాలర్లు పెట్టుబడి చేయడం మినహా గత రెండేళ్లుగా వెలుపలి ఇన్వెస్టర్ల పెట్టుబడులు కంపెనీలోకి రాలేదని, అందుచేతే త్వరితంగా నిధులు సమీకరించేందుకు రైట్స్ ఇష్యూ చేపట్టినట్లు బైజూస్ వివరించింది. ఈ ఇష్యూను పూర్తిచేస్తామన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. బైజూస్ విలువ బైజూస్ విలువ 22 బిలియన్ డాలర్లు ఉంటుందని 2022లో అంచనా వేయగా, కొద్దినెలలుగా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోవడంతో ఈవిలువకు భారీగా కోతపడినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

# పన్ను చెల్లింపుదారులకు అలర్ట్..

## ఇన్‌కమ్ ట్యాక్స్ ఫైలింగ్‌లో కీలక మార్పులు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** ఇన్‌కమ్ టాక్స్ చెల్లింపుదారులకు హెచ్చరిక. కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) విభాగం ఐటిఆర్ ఫైలింగ్‌లో పలు మార్పులు చేసినట్లు తెలిపింది. పన్ను చెల్లింపుదారులు ఆర్థిక సంవత్సరం 2022-23 టాక్స్ ఫైలింగ్ సమయంలో ఐటిఆర్-2, ఐటిఆర్-3 ఫారమ్స్ తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించింది. అందుకే చివరి గడువు జులై 31, 2024కి విధించింది. అయితే ఎవరైతే వ్యాపారం చేస్తూ వారికి వచ్చే ఆదాయంపై టాక్స్ ఆడిట్ నిర్వహిస్తుంటే వారు తప్పనిసరిగా అక్టోబర్ 31, 2024 లోపు ఐటిఆర్-3 ఫైల్‌ను తప్పనిసరిగా చేయాలని కోరింది. ఇన్‌కమ్ టాక్స్ వెబ్‌పోర్టల్ వివరాల ప్రకారం, వ్యక్తులు లేదంటే హెచ్‌యూఎఫ్ అంటే హిందూ అన్ డివైడెడ్ ఫ్యామిలీ, కార్పొరేట్ వ్యాపార పరిభాషల్లో అవిభక్త హిందూ కుటుంబం. మరీ సూటీగా చెప్పాలంటే కుటుంబ పార్టీ, వ్యాపార పరిభాషలో హెచ్‌యూఎఫ్‌కు కర్త ఉంటాడు. మొత్తం వ్యవహారాలన్నీ తన పేరితే నడిచిపోతుంటాయ్. కుటుంబసభ్యులే హక్కుదార్లు. అలా ఉండి ట్యాక్స్ కట్టేవారు ఐటిఆర్-2ని తప్పనిసరిగా ఫైల్ చేయాలి. ఐటిఆర్-1 ఫైల్ చేసేందుకు అనర్హులు, బిజినెస్, ప్రొఫెషన్ ద్వారా వచ్చే ప్రాఫిట్, లాభాలు లేని వారు ఈ ఫామ్స్ ఉపయోగించాలి. వడ్డీ, శాలరీ, బోనస్ కమీషన్, రెమ్యునరేషన్ వంటివాటి ద్వారాప్రాఫిట్స్, ఇతర లాభాలు పొందని వారు అలాగే జీవిత భాగస్వామి, మైనర్ పిల్లలు వంటి వారి నుంచి ఆదాయం అందుకుంటున్న వారు వారి ఆదాయం మొత్తాన్ని జమ చేసి ఐటిఆర్-2 ఫైల్ చేయాల్సి ఉంటుంది. రాజకీయ పార్టీలకు చెందిన విరాళాల వివరాలు, వైకల్యం ఉన్న వ్యక్తి వైద్య చికిత్సతో సహా నిర్వహణకు సంబంధించి తగ్గింపువివరాలు, ఇంకా పన్ను ఆడిట్ చేయడానికి వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుం బాలు ట్యాక్స్ ఆడిట్ అవసరమైనప్పుడు వారు ఇవిసి ద్వారా వెరిఫై చేసుకోవచ్చు.





# సాఫ్ట్‌వేర్ రంగంలోకి పతంజలి..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** దేశంలో అనేక ఆయుర్వేద ఉత్పత్తులతో పాటు ఎఫ్‌ఎంసిజి రంగంలో బలమైన మార్కెట్ కలిగి ఉన్న కంపెనీ పతంజలి. దీనిని ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్ స్థాపించారు. అయితే ఇప్పుడు పతంజలి తన

## బాబా రామ్‌దేవ్ కొత్త అవతారం!

వ్యాపారాలను సాంకేతిక రంగంలోకి విస్తరించాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పతంజలి అప్పుల ఒప్పందంలో కూరుకుపోయిన రోల్టా ఇండియా సంస్థను రూ.830 కోట్ల నగదు ఒప్పందంతో సొంతం చేసుకునేందుకు ముందుకు వచ్చింది. పుణెకు చెందిన అష్టన్ ప్రాపర్టీస్‌కు గత వారాంతంలో రోల్టా ఇండియా వేలం పాటలో కంపెనీకి రుణాలు ఇచ్చిన బ్యాంకులు నిర్వహించిన వేలంలో అధిక ధరను తొలుత బిడ్ చేసింది. అయితే పతంజలి దీనికి మించిన మొత్తాన్ని ఆఫర్ చేస్తూ ఎన్సీఎల్టీని సంప్రదించింది. రోల్టా ఇండియా అనేది 1989లో స్థాపించబడిన కమల్ సింగ్ నేతృత్వంలోని సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్ కంపెనీ. ముంబై కేంద్రంగా పనిచేస్తున్న కంపెనీ ఐటి, బిజినెస్ ఇంటెలిజెన్స్, బిగ్ డేటా అనలిటిక్స్, జియోగ్రాఫిక్ డేటా, ఇన్ఫర్మేషన్



అండ్ ఇంజినీరింగ్ విభాగాల్లో సేవలను అందిస్తోంది. అయితే కంపెనీ 2023 జనవరిలో దివాలా తీసినట్లు ప్రకటించబడింది. ఆ సమయంలో యూనియన్ బ్యాంకు కన్సార్టియం రూ.7,100 కోట్లు, సిటీ గ్రూప్ నేతృత్వంలోని అసురక్షిత విదేశీ బాండ్ హోల్డర్లకు రూ.6,699 కోట్ల రుణాన్ని చెల్లించాల్సి ఉంది. మొత్తం రూ.14వేల కోట్ల అప్పులతో చివరికి దివాళా తీసింది. బ్యాంకులు నిర్వహించిన వేలంలో రోల్టా ఇండియా దాదాపు రూ.760 కోట్ల నికర ప్రస్తుత విలువ ప్రాతిపదికన అష్టన్ ప్రాపర్టీస్ కంటే ఎక్కువ ధర పలికిందని బ్యాంకులు తెలిపాయి. ఇది మొత్తం అప్పుల్లో 6శాతం కంటే తక్కువగా ఉంది. ఈ నేపథ్యంలోనే వారం ప్రారంభంలో పతంజలి ఆయుర్వేద తన బిడ్‌ను పరిగణనలోకి తీసుకునేలా రుణదాతలను ఆదేశించాలని నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లోని ముంబై బెంచ్‌ను ఆశ్రయించింది.

## వాణిజ్యం

# ఫ్రాన్స్‌లోనూ భారత్ యుపిఐ సేవలు షురూ!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 4:** భారతదేశానికి చెందిన యుపిఐ చెల్లింపుల వ్యవస్థను వినియోగించేందుకు ఫ్రాన్స్ అనుమతించింది. ఎన్‌పిసిఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్, ఇ-కామర్స్, సామీప్య చెల్లింపులను సురక్షితంగా చేయడంతో ఫ్రెంచ్ లీడర్ లైరా భారతీయ యుపిఐ చెల్లింపు యంత్రాంగాన్ని ఆమోదించారు. దీంతో ఇక నుంచి భారతీయ పర్యాటకులు ఫ్రాన్స్‌వ్యాప్తంగా యుపిఐ వినియోగించి చెల్లింపులను పూర్తి చేసుకోవచ్చు. ఈ క్రమంలో ఆన్‌లైన్‌లో టిక్కెట్‌లను కొనుగోలు చేయడం ద్వారా ఈఫిల్ టవర్‌ను సందర్శించడానికి తమ సందర్శనను బుక్ చేసుకోవచ్చు. దీంతో యుపిఐని ఆమోదించిన తొలి యూరోపియన్ దేశంగా ఫ్రాన్స్ అవతరించింది. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రాన్స్‌లోని భారత రాయబార కార్యాలయం నిర్వహించిన కార్యక్రమంలో ప్రకటన వెలువడింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఐకానిక్ ఈఫిల్ టవర్ నుంచి యుపిఐ చెల్లింపు విధానం ప్రారంభమవుతుందని లైరా ప్రకటించారు. 10 దేశాలకు చెందిన నాన్ రెసిడెంట్ భారతీయులు తమ దేశీయ బ్యాంకు ఖాతాలు విదేశాల్లో ఉన్న వారి ఫోన్ నంబర్‌లకు లింక్ చేయబడితే డబ్బు పంపడానికి, స్వీకరించడానికి యుపిఐ చెల్లింపు వ్యవస్థను ఉపయోగించవచ్చని గత సంవత్సరం భారత ప్రభుత్వం తెలిపింది. ఈదేశాల జాబితాలో సింగపూర్, ఆస్ట్రేలియా,కెనడా, హాంకాంగ్,



ఒమన్, ఖతార్, యుఎస్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, యునైటెడ్ కింగ్‌డమ్ ఉన్నాయి. గత యేడాది ఫిబ్రవరిలో నగదు తక్షణ బదిలీలను ప్రారంభించడానికి భారత్-సింగపూర్ తమ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యుపిఐ పేనౌలను అనుసంధానించారు.

# టెక్కీలకు లేఆఫ్‌ల గుబులు!

**ముంబై, ఫిబ్రవరి 4:** ప్రస్తుతం ఐటి కంపెనీల్లో పనిచేస్తున్న చాలా మంది టెక్ ఉద్యోగులకు ఆందోళనలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఎప్పుడు తమ కంపెనీ లేఆఫ్ మెయిల్ పంపుతుందో అని కంగారుగా ఉంటున్నారు. ఇలాంటి గడ్డు పరిస్థితుల్లో ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజాలు ఉద్యోగులను లేఆఫ్ చేసి పారేస్తున్నాయి. అయితే ఇండియాలోని ఐటి రంగంలో పరిస్థితులు కొంత మెరుగ్గానే ఉన్నాయని చెప్పుకోవచ్చు. ఇప్పటికీ దేశీయ ఐటి సేవల కంపెనీలు ఇక్కడి ఇంజినీర్లు, గ్రాడ్యుయేట్లకు సంతోషాన్ని కలిగించి శుభవార్తను మాత్రం ప్రకటించడం లేదు. ప్రస్తుతం ఉన్న గణాంకాల ప్రకారం భారతీయ ఐటి రంగంలోని కంపెనీల రిక్రూట్‌మెంట్ 20 యేళ్ల కనిష్టానికి పడిపోయిందని షాకింగ్ నివేదికలు బయటకు వచ్చాయి. యేడాదిలో దేశీయంగా టెక్ కంపెనీలు 70-80వేల ఉద్యోగులను మాత్రమే నియమించుకోవడం అత్యంత తక్కువ నియామకాలను నమోదు చేసింది. అయితే కరోనా సమయమైన 2022 టెక్ ఉద్యోగులకు ఇండియాలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మంచి బూమ్ ఏర్పడిన కాలం. ఆ సమయంలో దేశంలోని టెక్ సంస్థలు రికార్డు స్థాయిలో 6 లక్షల మంది ఫ్రెషర్లను నియమించుకున్నాయి. ఆ తర్వాత 2023లో కూడా దేశీయంగా ఫ్రెషర్ల నియామకం దాదాపు 2.50 లక్షలకు చేరుకున్నాయి. అయితే యేడాది చివరి త్రైమాసికాల్లో పరిస్థితులు, ఆదాయాలు దిగజారటంలో చాలా కంపెనీలు కొత్త నియామకాలను పూర్తిగా లేదా పాక్షికంగా నిలిపివేశాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి పేరున్న సంస్థలు కూడా క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లకు దూరంగా నిలిచాయి. ఇలాంటి పరిస్థితుల్లో టైర్-2 నగరాల్లోని ప్రతిభావంతులైన టెక్ ఉద్యోగ ఆశావహులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.